# ఆంధ్ర సచిత్ర వారపత్రి

23-29, మే, '86



- ఆత్మహత్యకూడా అంటు వ్యాధేనా?
- దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన ఉభయరామేశ్వరక్షేత్రం.






# కేశసంరక్షణి కండిషనర్ కురులను చెదిరిపోనీయదు చుండ్రునివారిణి షాంపూ

‘‘సూపర్ సాఫ్ట్’ అమ్మయ్య ఇప్పటికైనా ఒక చుండ్రు నిర్మూలనే గాకుండ నా కురులను మృదువుగా మెరిశేలా జారిపోయేలా మనసుకు హత్తుకునేలా తీర్చిదిదే ఒక సలకణ షాంపూ అంటూ లభిస్తున్నది ”

## అన్ని గుణాలు ఒకేదానిలో

# సత్యాన్వేషణలో భాగమే శాస్త్రవిజ్ఞానం

ఒకానొకప్పుడు అందరూ గాంధేయవాదులుగా ఉండేవారు నెహ్రూ గాందేయ వాదిగా ఉండేవారు శ్రీమతి గాంధి గాందేయ వాదిగా ఉండేవారు వినోబా ఆశ్రమానికి ప్రతి ఏటా ఆమె విధిగా యాత్ర చేసేవారు మహాత్మాగాంధికి ఇష్టం లేనటువంటి అయిదు చుక్కల హోటళ్లు తదితర విలాసాలపై వ్యామోహం ఉన్న చంద్రశేఖర్ కూడా గాందేయ వాదిగా ఉండేవారు ఇప్పుడు కాదు ప్రస్తుతం జీవించి ఉన్న గాందేయ వాదులంతా భారతీయ జనతాపార్టీలో చురుకుగా పనిచేస్తున్నట్టు కనిపిస్తున్నది ఒకప్పుడు గాంధేయవాదులని దూరంగా ఉంచిన ఆ పార్టీలో ఇప్పుడు అలాంటి వారు ఉండటమన్నది తమాషాగానే ఉంటుంది

గాంధిగారిని నేనెప్పుడూ బయటి వారిగానే భావించాను అంటే అది మామూలుగా ఉపయోగించే అర్థంలో కాదు ప్రదాన స్రవంతి నించిదూరంగా ఉన్నారని అర్థం నానాసాహెబ్ గోరే వంటి కొంతమంది సోషలిస్టుల మాదిరిగా కాకుండా గాంధీని ఇంత త్వరగా మరిచిపోవటం అన్నది నాకేమీ ఆశ్చర్యాన్ని కలిగించలేదు ఇటీవల అలహాబాదులని గాంధేయతత్వం శాంతి అధ్యయన సంస్థ ఏర్పాటుచేసిన ఒక ఉపన్యాసంలో గోరే ఈ ప్రశ్న వేసారు భారతదేశం అంతటా ఆయన విగ్రహాలతో బాగున్నవీ లేనివీ అటూ ఇటూగా ఉన్నవీ అందులో కొన్ని మరీ వికృతంగా ఉన్నవీ నిండి ఉన్నప్పటికీ గాంధీ సిద్ధాంతాలన్నవి ఏవీ లేకుండా పోయాయి ఎందువల్ల? అవన్నీ ఇప్పుడు కొన ఊపిరితో కొట్టుకుంటున్నాయి

గోరే తమప్రశ్నకి తామే సమాదానం చెప్పటం ప్రారంభించారు వ్యక్తిగతంగా నా ఉద్దేశంలో మనం కంప్యూటర్ ఉపగ్రహం అణుశక్తి భారీ యంత్రాలు మంచివని అంగీకరించామో అప్పుడే ఆ వ్యవస్థకి తగినటువంటి సాంకేతిక విజ్ఞానం కూడా దానితో పాటే ఉండాలి కాబట్టి దానిని కూడా మనం అంగీకరించాల్సి ఉంటుంది

మార్పుకి అవసరమైన ఒక అంశంగా సాంకేతిక విజ్ఞానాన్ని అంగీకరించటానికి గాంధేయవాదులు ఒప్పుకోకపోవటం అన్నదే మనవంటి మిగిలిన వారి నుంచి వారిని దూరం చేసింది మనం ప్రగతిశీలురం అయినా కాకపోయినా మనవంటి చాలామంది దృష్టిలో వారు వాస్తవాలకి దూరంగా ఉన్న మంచివారిగా సనాతనులుగా తిరోగమన వాదులుగ ముద్రపడి పోయారు మనలో చాలామంది ఏళ్ల తరబడి అంటున్నది కూడా అదే అందువల్లనే మనలో చాలామంది నెహ్రూ వైపు మొగ్గు చూపటం జరిగింది ఎందుకంటే ఆయన ఆదునికీకరణకి సాంకేతిక విజ్ఞానాన్ని ఒప్పుకున్నారు కాబట్టి అభివృద్ధి చెందుతున్న మిగతా ప్రపంచంతో పాటు అడుగు వెయ్యటం లాంటిది కాబట్టి జయప్రకాశ్‌నారాయణ్ వంటి వారి నాయకత్వంలో ఉన్న సోషలిస్టులు మాత్రమే ఆదునిక సాంకేతిక విజ్ఞానానికి గట్టి వ్యతిరేకతని ప్రదర్శించేవారు చిన్నవి మంచివి సుందరమైన వాటి అన్వేషణలో రాజకీయాలని వదలిపెట్టి వినోబాతో కలిసారు ఆ అన్వేషణ నిష్ఫలమైంది ఆయన తిరిగి ఎన్నికల రాజకీయాలలోకి రాక తప్పలేదు అనంతరం శ్రీమతి గాంధి అదికారంలో నించి దించి వేయబడ్డారు జె ఎ వినోబాతో ఉన్న కాలం అంతా వృదా అయింది ఎందుకంటే వినోబా సర్కారువారి సాదువుగా మారిపోయారు ఆయన మంచి చెడులని తన నిదులతో ప్రభుత్వమే చూసేది గాందేయ తత్వంలోని ప్రదానమైన ఇబ్బందే ఇది అది ఖాదీ కమిషన్ అయినా చేనేత బోర్డు అయినా దాదాపు గాందేయ సంస్థలు అన్నీ సాదారణంగా ప్రభుత్వ నిదులతోనే నిర్వహింపబడుతున్నాయి తప్ప స్వయంపోషకంగా లేవు కమ్యూనిస్టు సంస్థలు కూడా ఇలానే ప్రభుత్వ హస్తం లేనిదే మనలేవు

గాందేయుల దృష్టిలోనూ మార్క్సిస్టుల దృష్టిలోనూ యంత్రం అన్నది ఒక దయ్యం లాంటిది అయితే తర్వాత వచ్చిన మార్క్సిస్టులు కొంత రాజీపడ్డారు

యంత్రాలు యూరోప్‌ని పాడుపెట్టాయి వినాశనం ఇంగ్లాండు తలుపులని తడుతున్నది ఆధునిక నాగరికతయంత్రాలు ప్రదానమైన చిహ్నం అవి ఒక మహా పాపానికి ప్రతినిదులు మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో గాంధి ఈ మాటలు రాసారు మార్క్స్ కూడా తమ చదువరులని హెచ్చరిస్తూ బూర్జువాల వాకిలి ముందు తలారి నిరీక్షిస్తున్నాడని అన్నారు ఇద్దరూ పొరపాటుపడ్డారు ఇవాళ వినాశనం ఇంగ్లాండు తలుపులని తడుతూ ఉండవచ్చు కానీ కారణాలు మాత్రం గాంధి చెప్పిన వాటికి పూర్తిగా భిన్నమైనటువంటివి మిగతా దేశాలలాగా రెండు యుద్ధాల మధ్య కాలంలో బ్రిటిష్ పారిశ్రామిక

## న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

రంగం ఆదునికీకరణని చేపట్టలేకపోయింది దాని వైఫల్యానికి ఇప్పుడది మూల్యాన్ని చెల్లిస్తున్నది

భారతీయ సోషలిస్టులు ఆదునిక సాంకేతిక విజ్ఞానంతో రాజీపడలేక పోయారు కాబట్టే అంతరించిపోయారు వారి పార్టీ తెరమరుగైపోయింది ఆదునిక నాగరికతకి ప్రదాన చిహ్నం సాంకేతిక విజ్ఞానం అని గాంధి అన్నారు అది నిజమే సత్యాన్వేషణలో ఒక బాగమే సాంకేతిక విజ్ఞానాన్ని సమకూర్చుకోవటం సత్యాన్వేషకుడైన గాంధి ఈ విషయాన్ని గుర్తించలేదంటే ఆశ్చర్యంగా ఉంటుంది ఐన్‌స్టీన్ వంటి వారు దానిని గుర్తించారు విజ్ఞానశాస్త్రం లేని సమాజం నిర్జీవమే అవుతుంది శతాబ్దాలుగా మనం సంతరించుకున్న ఈ శాస్త్ర విజ్ఞానమే మన ఈ ప్రపంచాన్ని జీవానికి సంబందించిన అన్ని ప్రాణులనీ సంరక్షిస్తుంది ప్రాణప్రతిష్ఠ చేస్తుంది శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని వ్యతిరేకించటం అన్నది ఆత్మహత్యా సదృశమే అవుతుంది చివరికి అందకారమే మిగులుతుంది

వినాశకరమైనటువంటి జనతా హయాంలో కొంతమంది బా జ పా మిత్రులు ఈ తిరుగుబాటు శాస్త్ర సాంకేతిక విజ్ఞాన వ్యతిరేక దృక్పదాన్ని సోషలిస్టుల నించి నేర్చుకున్నట్టు కనిపిస్తున్నది వినాశకరమైనదని ఎందుకు అన్నానంటే మొరార్జీ చరణ్‌సింగ్ వంటి తిరుగుబాటుదారులు అందులో ఉండటం వల్లనే అది ప్రజల-ఆదరణకి దూరమైంది జనతా హయాంలో స్మాల్ ఈజ్ బ్యూటిఫుల్‌ని గురించి మాట్లాడటం ఒక ఫాషన్‌గా ఉండేది దానిని రాసిన వ్యక్తి ఒక ఉన్నతశ్రేణికి చెందిన సాంకేతిక శాస్త్రజ్ఞుడు బొగ్గు విషయంలో ఆయన నిపుణుడు నిజానికి ఆయన బ్రిటన్‌లోని కోల్ బోర్డ్‌కి ప్రదాన శాస్త్రజ్ఞుడు ఆయన తమ వ్యక్తిగత జీవితంలో గానీ ఉద్యోగంలో కానీ శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని విస్మరించలేదు అయితే అలాంటివారి దృష్టిలో వేరు వేరు సమాజాలకి వేర్వేరు ప్రమాణాలు ఉండాలన్న బావం ఉన్నట్టుగా కనిపిస్తుంది నగరాలలో వేరు వేరు ప్రాంతాలలో ఉండే దుకాణాల వారికి వేర్వేరు ప్రమాణాలు ఉన్నట్టు మీకు కర్చుపెట్టటం ఎలాగో తెలియనంత డబ్బు ఉన్నప్పుడు మిగతా వారికంటే భిన్నంగా ఉండగలుగుతారు గాలి నుంచి శూన్యంనించి శక్తిని ఉత్పత్తి చెయ్యటంలాంటి వాటిని గురించి చెప్పగలుగుతారు కానీ రేపటికి తిండి ఎక్కడనుంచి వస్తుందో తెలియని స్థితిలో ఉన్నవారు దొరికిన దానినే రెండు చేతులతో ఉపయోగించాల్సి ఉంటుంది గాంధి జె ఎ వద్దన్న వాటిని కూడా ఉపయోగించక తప్పదు ఆదునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని విస్మరించటం అన్నది మన కాళ్లు చేతులని మనమే నరుక్కుని మొండివాళ్లంగా మిగిలిపోవటమే అవుతుంది □

# భారతి

సాహిత్యాభిమానులకు ★ చక్కటి అవకాశం!

## చందాదారుగా చేరండి!

## ఆదా చేయండి రు 11 దాకా!

ఎజంటు ద్వారా బారతి సంవత్సరం చందా రు 48

పోస్టు ద్వారా అయితే బారతి సంవత్సరం చందా రు 51

కాని మీరు రు 40 ముందుగా ఒకేసారి చెల్లిస్తే మీకు ఒక సంవత్సరం పాటు బారతి అందుతుంది!

★ అంటే రు 11 దాకా ఆదా చేసుకో వచ్చునన్న మాట!

రు 40 చందా మొత్తాన్ని ఆంధ్రపత్రిక (గాందీనగర్ విజయవాడ)కి మని ఆర్డరు ద్వారాగాని డిమాండు డ్రాఫ్టు ద్వారాగాని పంప ప్రార్థన ఎజెంటుకి గాని ఇతరులకి గాని చెల్లించ వద్దని మనవి

ఈ క్రింది కూపనుని నింపి డిమాండు డ్రాఫ్టుతో గాని మనీ ఆర్డరుతో గాని జతపరచి పంపాలని మనవి

★ మీరు ఉన్నచోట ఎజెంటు ఉంటే ఎజెంటు ద్వారా బారతి సరపరా చెయ్యబడు తుంది

★ ఎజంటు లేకపోతే బారతి మీకు పోస్టులో అందుతుంది!

★ చందా మొత్తాన్ని ఇతరులకి ఇవ్వరాదు! నేరుగా ఆంధ్రపత్రికకే చెల్లించాలి!




---

నేను బారతి మాస పత్రికకు చందాదారునిగా చేరదలుచు కున్నాను చందా ఫైకము రు 40 డి డి / ఎం ఒ ద్వారా పంపుతున్నాను

పేరు ____________________

చిరునామా ____________________

____________________

చందాదారుని సంతకం

గోద్రెజ్ సృష్టించింది సుఖవిలాసాలకు శిఖరం లగ్జరీ సోప్




పాల నురుగులాంటి
పుష్కలమైన నురుగు,
మైమరపించే మహోగ్ర సువాసన

# ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 1972)

23 29 మే 1986
శ్రీ అక్షయ నామ సం వైశాఖ శు పూర్ణిమ

సంపుటము 78 సంచిక 37

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల రు 2 50
పోస్టులో 6నెలల చందా రు 71 50
పోస్టులో 12నెలల చందా రు 143 00

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం విజయవాడ 520 003


## విషయానుక్రమణిక






### ఉగాది ప్రత్యేక సంచిక

ఉగాది ప్రత్యేక సంచిక ఆంధ్రసచిత్ర వారపత్రిక సంచికలో మా అబిమాన నటుడు రెబల్‌స్టార్ కృష్ణంరాజు గారితో ఇంటర్వ్యూ చాలా బావుంది కొత్త రవీంద్రబాబు గారి కలలు కనే కళ్ళు పూర్తి నవల సుపర్బ్

జె శ్రీరమణ ఖమ్మం

* * *

ఉగాది ప్రత్యేక సంచిక చాలా బావుంది ముఖ్యంగా క్రొత్త సరియల్ వసంతగీతం మమ్మల్ని ఉత్తేజపరిచినది

రట్టి మదుసూదన్ అంబుసోలి

ఉగాది ప్రత్యేక సంచిక చాలా బాగుంది దేవినేని ఉషగారి వసంతగీతం సరియల్ ప్రారంబములోనే నాకెంతగానో నచ్చింది

కె జె వెంకటనాగరాజు
మదనపల్లి

* * *

ఉగాది ప్రత్యేక సంచిక మమ్మల్ని రంజింప చేసింది అందులో ప్రారంభమైన సరియల్ నవల వసంతగీతం చాలా బాగుంది యర్రంశెట్టి శాయిగారి అమ్మ కథ మంచిగా వుండింది

బి రమ వి సత చిత్తూరు

* * *

ఉగాది సంచికలో మాకు అలివేలుగారి మొగుడు నీకు నీవే నాకు నేనే ఆంతర్యం అన్న కథలు నచ్చాయి ముఖ్యంగా కలలు కనే కళ్ళు పూర్తి నవల బావుంది

చొ డవరపు నాగేశ్వరరావు రమాదేవి
హైదరాబాదు

* * *

ఉగాది ప్రత్యేక సంచిక అయిన ఆంధ్రసచిత్ర వారపత్రికలో డా కొత్త రవీంద్రబాబుగారి కలలు కనే కళ్ళు పూర్తి నవల చాలా బాగుంది వార్కి నా దన్యవాదాలు

– కాళ్ళకూరి వెంకటేశ్వరరావు తాడేపల్లిగూడెం



ఉగాది ప్రత్యేక సంచిక మొదటి పేజీ నుండి చివరి పేజి వరకు మా హృదయాలను ఆకట్టుకుంది కలలు కనేకళ్ళు పూర్తి నవల హైలెట్ సినిమా బ్యాలట్ పలితాలు సంతృప్తిగా ఉన్నాయి వసంతగీతం సీరియల్ సూపర్బ్ సినీ ప్రముఖుల వ్యాసాలు మా పాఠకులను ఉత్తేజపరచేలా ఉన్నాయి యిన్ని అమూల్య శీర్షికలున్న ఈ సంచికను మాకు అందించినందులకు కృతజ్ఞతలు

ప్రసాదరావు మక్కువ

* * *

ఉగాదికి వెలువడిన ప్రత్యేక సంచికలోని కథలన్నీ ప్రతి ఒక్కరూ చదివే రీతిలో యున్నవి కార్టూను లు చాలా బాగున్నాయి ప్రారంబించిన సరియల్ వసంతగీతం ప్రారంబంలోనే బాగాయుంది

– చొడాబత్తుల సరోజ
కుప్పనపూడి

* * *

ఉగాది ప్రత్యేక సంచిక చాలా ఆకర్షణీయంగా ఉంది ఉగాది సంచికలో ప్రచురించినటువంటి కొత్త రవీంద్ర బాబుగారి కలలు కనే కళ్ళు పూర్తి నవల చాలా ఆసక్తికరంగా వుంది వసంతగీతం సరియల్ ప్రారంబం బాగుంది ముఖచిత్రం చాలా బాగుంది

–నగిరెడి వెంకట విజయలక్ష్మి
కాశీబుగ్గ

* * *

ప్రముఖ నిర్మాత శ్రీ డి వి ఎస్ రాజుగారి గురించి శ్రీ జి వి జి గారివ్యాసం బాగుంది క్షయ అక్షయ! బయం బయం! ఎం ఎస్ ఎం గారి కవిత మరియు దరహాసం తో దీవించుమా! జనస్వామి గారి కవితలు మాకు నచ్చాయి

పూర్తి నవల కలలు కనే కళ్ళు చాలా బాగుంది చాలా మంచి నవలను ఉగాది కానుకగా అందించినారు

వసంతగీతం పాటకుల మన్ననలను అందుకుంటుంది రచయిత్రి దేవినేని ఉష గారికి అబినందనలు చక్కటి సరియల్ ఇది

– న్యాయపతి రమేష్ బాబు
హైదరాబాదు

### మనవి

ఆంధ్రసచిత్ర వారపత్రిక ఉగాది ప్రత్యేక సంచిక (11–17 ఏప్రిల్ 86)లో డా కొత్త రవీంద్రబాబు గారి పూర్తి నవల కలలు కనే కళ్ళు లో బట్రాజు పొగడ్తలు (24 వ పేజి 25వ లైను) బట్రాజు మేళం' (36 వ పేజి, 42 వ లైను) అని ప్రచురించటం జరిగిందని, అది తమని కించపరిచేటట్లు ఉన్నదని నెల్లూరు నుంచి ఆంధ్రప్రదేశ్ భట్టరాజ సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ బి. ముక్కంటిరాజు గారు ఉత్తరం రాసారు. అది ఉద్దేశపూర్వకంగా కానీ, ఎవరినీ కించపరచాలని కానీ ప్రచురించటం జరగలేదని మనవి చేస్తున్నాము. దాని వల్ల కొందరికి బాధ కలిగినందుకు చింతిస్తున్నాము.

–సంపాదకుడు □

సీరియల్

# బలికోరినప్రేమ

ఎం.డి.సౌజన్య

(గత సంచిక తరువాయి)

ఆరడుగుల ఎత్తుతో గడ్డం కళ్ళజోడు తలకుటోపి వున్న యువకుడు బైనాక్యులర్‌లో హోటల్ ఏషియా మూడో అంతస్తు గది కిటికీలోంచి బయటికి చూస్తున్నాడు

వ్యూ ఫైండర్‌లో అమర్చినవి హైలీ పవర్‌ఫుల్ మ్యాగ్నిఫ్లయింగ్ గ్లాసెస్ కావటంవల్ల దాదాపు మూడు నాలుగు ఫర్లాంగుల దూరంలోని రోడ్ ట్రాఫిక్ కళ్ళముందు వీడియో చూసినట్టు కదులుతోంది

అతను ఊహించినట్టు అన్నపూర్ణ హోటల్ ఏషియాకు రావాలి!

అతని అంచనా ఎట్టి పరిస్థితిలోనూ తప్పుగావటానికి వీలులేదు

అందుకే ఎంతో ధైర్యంగా ఎదురు చూస్తున్నాడు అతను ఊహించినట్టే రమాదేవి అన్నపూర్ణతో కలిసి కారులో వస్తుండటం అతనికెంతో ఆసక్తి కలిగించింది

ఉచ్చులుపన్నిన వేటగాడు ఎరవేసి అతను ఊహించినట్టే పక్షులు ఆ ఉచ్చులో పడబోతున్నప్పుడు ఎలాంటి ఆనందం పొందుతాడు " అలా వుంది అతని పరిస్థితి

అయితే అన్నపూర్ణ ప్రక్కన రమాదేవి కనిపించటంతో వెంటనే వెళ్ళి ఫోనెత్తి రిసెప్షన్ కౌంటర్‌లో అన్నపూర్ణ అనేఆవిడతో మరో మనిషి వస్తోంది ఆమెపేరు రమాదేవి! ఇద్దరిపేర్లూ అడిగి ఇంటర్‌కమ్‌లో నాకు చెప్పి నేను ఒకే అన్న తరువాతే నా రూముకు పంపండి! ఒకవేళ అన్నపూర్ణతో పాటు వున్న ఆవిడ అక్కడే ఉండేట్లయితే ఆమె అక్కడ నుంచి వెళ్ళకుండా చూడండి! అన్నాడు

తరువాత అతను టీపాయ్ మీదవున్న ఫ్లవర్‌వేజ్‌లో మినీటేప్‌రికార్డరు పెట్టి అది కనబడకుండా ప్లాస్టిక్ ఫ్లవర్స్ సర్ది తలుపు తెరచి పేపరు చదువుకుంటూ కూర్చున్నాడు కాస్సేపట్లో అన్నపూర్ణతో వచ్చినావిడపేరు రమాదేవి అని ఆమె ఓ పెద జమీందారికి ఏకైక వారసుడైన కాంతిభూషణ్ తల్లని తెలిసింది

**జరిగిన కథ–7** ఎగ్జిబిషన్‌లో అన్నపూర్ణకు జనతాఎంటర్‌ప్రయిజెస్ ప్రొప్రయిటర్ రవికాంత్ పరిచయమయ్యాడు అతనామెకు తన కంపెనీలో ఉద్యోగం ఇస్తాడు ఆ తర్వాత ఆమెను తన వ్యాపారంలో బాగస్వామిని చెయ్యడమే కాకుండా తన జీవిత బాగస్వామిని కూడా చెయ్యడానికి సన్నాహాలు చేస్తుంటాడు రవికాంత్ అన్నపూర్ణను రిజిష్టరు మేరేజి చేసుకుంటాడు పెళ్ళిలోనే అన్నపూర్ణను పోలీసులు అరెస్టు చేస్తారు రవికాంత్ చేసిన కుట్ర మోసం అన్నపూర్ణకు అర్ధమయ్యాయి ఆమెపై కోర్టులో కేసు నడిచింది అన్నపూర్ణ నిర్దోషని రుజువయి జైలు శిక్ష తప్పింది రమాదేవితో ఆమె ఇంటికి వచ్చేసింది అన్నపూర్ణ కాంతిభూషణ్ మంటల్లో ప్రమాదవశాత్తు పడటంవల్ల కళ్ళు పోయాయి అవంతి స్థానంలో అవంతిగా అన్నపూర్ణ కాంతిభూషణ్‌తో నటించడం ప్రారంబించింది ఎవరో అజ్ఞాత వ్యక్తి ఫోను చేయగా రమాదేవి అన్నపూర్ణ హోటల్ ఏషియాకు బయలు దేరారు

ఆ మాటలతో ఆ యువకుడు సంతోషించి

ఐ సీ ! అయితే ఎర సరైన పెద్ద చేపనే పట్టింది! అనుకున్నాడు స్వగతంలా తరువాత అతను ఫోన్‌పెట్టేసి అన్నపూర్ణకోసం ఎదురు చూస్తున్నట్టు కూర్చున్నాడు

అతని సోఫా ప్రక్కనే అంబాసిడర్ సూట్‌కేస్ వుంది

అన్నపూర్ణ గదిలోకి వస్తూనే పేపరుచాటున ముఖం వుంచుకుని పేపరు చదువుతున్న యువకుణ్ణి ఉద్దేశించి నాకు ఫోన్‌చేసింది మీరేనా? అంది

ఔను! ప్లీస్ బీ సిటెడ్! అన్నాడాయువకుడు ఇంకా పేపరు అడ్డం తీయకుండానే

ఎందుకు? అంది అన్నపూర్ణ తీవ్రంగా

చెబుతాను "

ఎమిటి చెప్పేది"

నిప్పుతో చెలగాటం ప్రమాదమని!

ఎవరు మీరు? అంది కోపంగా అన్నపూర్ణ అతని ముఖం ముందు పేపరు లాగేసి

ఆ ముఖాన్ని చూడగానే ఒక్కసారి తృళ్ళిపడ్డట్టయి అన్నపూర్ణ నువ్వా!? అంది కోపంతో వూగిపోతూ

ఎం గుర్తుపట్టావా? అన్నాడాయువకుడు వ్యగ్యంగా

నిన్ను ఇంకో వందజన్మలకైనా మరచిపోగలనా? అంది మరింత రెచ్చిపోతూ

మన బార్యాబర్తల అనుబందం అటువంటిది! చెప్పాడతను మెత్తగా

ఇంకా బర్తనని చెప్పుకోడానికి సిగు లేదూ? అంది

నీకుందేమో తెలియదు" కాని నాకులేదు! అన్నాడు రెచ్చగొడుతున్నట్టు

అప్పుడు రవికాంత్ " మళ్ళీ ఇప్పుడీ పేరుతో ?

పేరు ఏదైనా గమ్య మొక్కటే " డబ్బు సంపాదించటం!

దానికోసం ఏ గడ్డయినా తినటం ఏ పాపమైనా చేయటం ఏ మోసానికైనా తలపడటం ఏ గొంతునైనా కోయటం ఎందరు అమాయకుల్నయినా బలిచేయటం "

షబాష్! అన్నపూర్ణా శబాష్" కో అంటే కోటిమంది యీ కాళ్ళదగ్గర దాసోహం అంటారు" అయినా కావాలని ఎరికోరి నీ కోసమే వచ్చాను! ఈ దేశంలో నేను చేయని మోసంలేదు " అయితే ఒకే ఒక్కసారి మాత్రమే పట్టుబడ్డాను " ఆ తప్పు మళ్ళీ చేయకూడదనుకున్నాను" ఇదిగో మనిద్దరికోసం ఎంత డబ్బు కూడబెట్టి తెచ్చానో తెలుసా !? చూడు ! అంటూ సూట్‌కేస్ తెరిచాడు

కొత్త వందరూపాయల కట్టలు సూట్‌కేస్ నిండా వున్నాయ్

ఇదిగో అన్నపూర్ణా" తీసుకో ఇదిగో డబ్బు! అంటూ చేతినిండా నోట్లకట్టలు తీసుకుని అన్నపూర్ణకు ఇవ్వబోయాడు

అన్నపూర్ణ వాటిని విసిరికొట్టి అందరూ నీలా డబ్బుకే కక్కుర్తిపడి గడ్డి కరుస్తారనుకోకు మిస్టర్ రవికాంత్" ఐహేట్‌యూ ఎరిమచ్ ఐహేట్‌యూ! అంది కోపంగా

నేను డబ్బుకు కక్కుర్తిపడి గడ్డి కరుస్తాను సరే వొప్పుకుంటాను! మరి నువ్వు కాంతిభూషణ్ అనే జమీందారింట్లో జేరింది ఎందుకో చెబుతావా? అడిగాడు తీక్షణంగా

మానవ దృక్పదంతో " ఓ కన్నతల్లి కన్నీళ్ళు చూడలేక" ఓ ప్రేమించిన యువతి తిరస్కారంతో మతిభ్రష్టుడైన ఓ యువకుణ్ణి కాపాడి అతని వంశాన్ని నిలపాలని ! చెప్పింది అన్నపూర్ణ ఉద్రేకంగా

ఏ విధంగా? అది చెప్పవేం? రెట్టించినట్లు అడిగాడు రవికాంత్

ఆ యింటికి కోడలుగా " చెప్పింది అన్నపూర్ణ

అయితే ఇంకేం కోటలో పాగా వేసినట్టే " కోడలుగా నటిస్తూ నటిస్తూ నిజంగానే కోడలే అయిపోవచ్చు" తంతే పోయి గారెల బుట్టలో పడటమంటే యిదే" చప్పట్లు చరుస్తూ అన్నాడు వ్యంగ్యంగా

అయితే ఇది చెప్పటానికేనా యిక్కడికి రమ్మనమని ఫోన్ చేసింది?

ఔను" మై డియర్ నువ్వు డబ్బు కోసం నాలాగే నటించు " కాని అది

కేవలం టెంపరరీ మాత్రమే " నువ్వు నటివి కాబట్టి నేనది తప్పననను" కాని తాళికట్టిన భర్తను ఒకణ్ణి వున్నానన్న సంగతి మాత్రం మరచిపోకు!

నువ్వు ఇంకా నాకు భర్తననే అనుకుంటున్నావా? ఏ రోజు స్వార్థంతో నీ పాపాలలో నన్ను భాగస్వామిని చేసి నన్ను జైలు పాలు చేశావో ఆ రోజే నీకూ నాకూ సంబంధం తెగిపోయింది! కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి అన్నపూర్ణకు


అని నువ్వంటే సరిపోదు" నువ్వు కాని నేను కానీ విడాకుల కోసం ఏమీ అప్లయి చేయలేదు" మనం చేసుకున్న వివాహం రిజిష్టర్ అయి వుంది " అది ఆధారంగా భర్తగా నాకు శాసించే హక్కుంది! చెప్పాడు రవికాంత్ బెదిరిస్తున్నట్టు

భార్యాభర్తల్ని బంధించేది పుస్తకంలో సంతకాలు మెడలో పుస్తెల తాళ్ళని ఇంకా నువ్వనుకుంటే నిన్ను చూసి జాలిపడతాను! ఇష్టంలేని భర్తతో కాపురం చేయమని ఏ కోర్టూ శాసించలేదు " పైగా ఈ మధ్య అలా స్త్రీకి ఇష్టం లేకపోతే భార్యను కాపురానికి పంపమని కోరే భర్త కోరిక చెల్లదని హైకోర్టు ఓ నటి విషయంగానే తీర్పు ఇచ్చింది గుర్తుందా!?

అయితే కోర్టుకు వెళ్ళయినా సరే నీ భర్త నుంచి విడాకులు పొందటానికి సిద్ధమే నంటావ్" తాళికట్టిన భర్తని కాదని ఆ భర్త బ్రతికి వుండగానే అతని కళ్ళ ముందే మరొకడి భార్యగా నటిస్తానంటావ్ " అందులో తప్పేమీ లేదంటావ్ " ఈ నాటకం సంగతి తెలిసి వాజమ్మలా నేను నోరు మూసుకుని పోవాలంటావ్! అన్నాడు రవికాంత్ కోపంగా

నీతో నా కెలాంటి సంబందం లేదు! నువ్వేంచేస్తావో ఎక్కడి కెళతావో నా కనవసరం" నేను కాంతిభూషణ్ కోసం చేయబోయే సాయాన్ని ఏ విధంగా అర్థం చేసుకున్నా అపార్థం చేసుకున్నా పెడర్థాలు తీసినా నేను రమాదేవి గారికి మాట ఇచ్చిన మేరకు కాంతిభూషణ్ భార్యగా నటిస్తాను" తెలియక నీలాంటి ఒక దుర్మార్గుడికి భార్య నైనందుకు పశ్చాత్తాపం పొందే కంటే ఓ మంచి వ్యక్తికి స్వస్థత చేకూర్చటం కోసం అతని భార్యగా నటించటం నేరమేం కాదు" అయినా ఏది తప్పో ఏది ఒప్పో ఇతరులకు చెప్పే అర్హత నీకు లేదు " ఇక నన్ను ఎప్పుడూ కలిసే ప్రయత్నం చేయవద్దు గుడ్ బై! అంది అక్కడి నుంచి నిష్క్రమిస్తూ

కోపంతో అక్కడి నుంచి వెళ్ళిపోతున్న అన్నపూర్ణ వైపు కసిగా చూస్తూ టేప్ రికార్డర్ ఆఫ్ చేశాడు రవికాంత్





# బలికోరిన ప్రేమ

ఎంత అణచుకుందామన్నా దాగని బయంతో మేడ మెట్లు దిగి రిసెప్షను కౌంటరు దగ్గరున్న సోఫాలో తన రాక కోసం ఎదురు చూస్తున్న రమాదేవితో కలసి ఇంటికి బయలుదేరింది అన్నపూర్ణ

ఎవరమ్మా అతను " నిన్ను ఏమంటాడు? ఏమిటి అలా వున్నావు? ప్రశ్నించింది రమాదేవి

అన్నపూర్ణకు ఏం చెప్పాలో తోచలేదు! ఏ విధంగా చెప్పాలి? తనకు వివాహమైన సంగతి ముందే చెప్పాలన్నా రమాదేవి అవకాశం ఇవ్వలేదు

ఇప్పుడు సరిగా ఎవడు రంగస్థలం మీదకు రాకూడదో ఆ దుష్టపాత్రధారి వికటాట్టహాసం చేస్తూ ప్రవేశిస్తున్నాడు

అతను ఎలాంటి వాడో డబ్బు కోసం అతనెలాంటి పనులు చేయగలడో ఎంత నీచానికైనా ఎలా పాల్పడగలడో ఎంత తెలివిగా ఎంత మందిని ఎలా మోసం చేయగలడో గుర్తు చేసుకుంటుంటే అన్నపూర్ణకు కలవరం పుడుతోంది సరిగా తను కాంతిభూషణ్‌కి సాయం చేద్దామనుకుంటుండగా ఇతను విలన్‌లా తనను ఎదుర్కోబోతున్నాడు

కోటీశ్వరుడైన ఓ జమీందారు కొడుకుని – జమీందారు బార్యని తనను పావుగా వాడి వాళ్ళను బ్లాక్‌మెయిల్ చేయటానికైనా వెనుకాడడు అలాంటి వాడిని గురించి ఏమని చెప్పటం?

ఏమిటమ్మా ఆలోచిస్తున్నావ్ ! నువ్వు ఏ విషయం బయపడాల్సిన పనిలేదు పోలీస్ సూపరింటెంట్‌గా పనిచేసి రిటైరైన మా అన్నయ్య వస్తున్నాడు! వాడికి చెబితే నిన్ను బెదిరించబోయిన ఆ రౌడీ వెధవ అంతు చూస్తాడు! అంది రమాదేవి ధైర్యంగా

మీ అన్నయ్య ఎక్కడున్నారు? అడిగింది అన్నపూర్ణ

నిన్నే మా కాంతిభూషణ్ యాక్సిడెంట్ విషయం తెలిసిందట! ఇప్పుడో ఇంకాస్సేపటికో ప్లేన్ దిగుతాడు " నువ్వేమీ బయపడవలసిన పనిలేదు " చెప్పమ్మా !? ఎవరతను? నిన్నేమన్నాడు? అంది రమాదేవి ఆతురతతో

అతను నన్ను బెదిరించాలని చూస్తున్నాడు! అతనికి తగిన బుద్ధి చెప్ప వచ్చాను! అంది అన్నపూర్ణ తన మాటల్లో ఎక్కడా ఎరికితనం కనబడనీయకుండా

ఇక రమాదేవి అనపూర్ణను ఏమీ అడగలేదు

నేను ఇక్కడ షాపింగ్ కొంత చేయవలసి వుంది! నేనిక్కడ దిగిపోతాను " నువ్వు వెళ్ళి అబ్బాయిని కనిపెట్టుకొని వుండమ్మా! అంది రమాదేవి ఒక సెంటర్‌లో కారు దిగిపోతూ

అన్నపూర్ణ కాంతిభూషణ్ గదిలోకి వచ్చేప్పటికి కాంతిభూషణ్ అన్నపూర్ణ కాళ్ల అలికిడి విని

అవంతీ ఎమిటి ఇంత ఆలస్యం చేశావ్? నీ రాక కోసం ఎన్నాళ్ళో ఎదురు చూశాను నన్ను ఇంకా ఎదురు చూసేట్టు చేస్తున్నావా? కమాన్ డియర్ అన్నాడు చేతులు చాస్తూ అన్నపూర్ణ ముందుకు నడవబోతూండగా నువ్వు కాని నేను కాని విడాకులు తీసుకోలేదు మనం చేసుకున్న వివాహం రిజిష్టర్ అయి వుంది! తాళికట్టిన బర్తను ఒకణ్ణి వున్నానన్న సంగతి మాత్రం మరిచిపోకు అన్న రవికాంత్ మాటలు మళ్ళీ మళ్ళీ గుర్తొచ్చాయి

అంతే!! ఆమె కాళ్ళు ముందుకు సాగలేదు! కొయ్య బొమ్మలా అక్కడే మీట నొక్కినట్టు ఆగిపోయింది

ఏమిటి అవంతీ " నన్ను ఇంకా పరీక్షిస్తున్నావా? నా ప్రేమ ఇంకా నిజమవునో కాదో ఆలోచిస్తున్నావా! నేను మోసగాణ్ణనుకుంటున్నావా? నో నో డియర్!! నువ్వు ఆ సంపటన ఇంకా మరచిపోలేదు కదూ !? అన్నాడు బాధగా

ఏ సంఘటన? అంది అవంతిగా నటిస్తున్న అన్నపూర్ణ తడబాటుతో

అదే! మంచు తుపానుకు ముందు రోజు మనం హిమాలయాలు దిగి వస్తుండగా జరిగిన సంపటన! చెప్పాడు కాంతిభూషణ్

ఆ సంపటన నీకు ఇంకా గుర్తుందా డియర్!? అంది అన్నపూర్ణ తను డైరీలో వివరంగా చదివిన విషయాలు గుర్తుతెచ్చుకుంటూ

ఆ సంపటన ఎప్పుడు గుర్తు చేసుకుంటే అప్పుడే జరిగినట్లుంటుంది ..!! అసలు జరిగిం దేమిటో నీకు తెలియదుకదూ అవంతీ!? అన్నాడు కాంతిభూషణ్

అన్నపూర్ణ వెంటనే నువ్వు చెప్పు డియర్ నీవు చెప్పందే నా కెలా తెలుస్తుంది? అంది

ఒక నిట్టూర్పు విడిచి గతాన్ని గుర్తు చేసుకుని జరిగింది ఇలా చెప్పటం ప్రారంబించాడు కాంతిభూషణ్

ఆరోజు మన మిత్ర బృందం అసన్‌సోల్ ప్రాంతంలోని అన్నపూర్ణ దేవాలయ ప్రాంగణంలో జరిగే వేడుకలకు వెళ్ళాము

బౌద్ధవ హిందూ సాంప్రదాయాలకు చిహ్నం ఆ దేవాలయం!

ప్రతి ఏడూ జరిగినట్లే అక్కడ జరిగే వివిధ వేడుకల్లో పాల్గొనటానికి సిక్కిం భూటాన్ ఖాంట్‌మండ్ ప్రాంతాలనుంచి వేలమంది ప్రజలతో పాటు రాజా మహేంద్ర కూడా మహారాణితో ఆ వేడుకల్లో పాల్గొనటానికి వచ్చారు

హిమాలయాలు ఎక్కడానికి బయలు దేరి వెళ్ళి విజయవంతంగా తిరిగి వచ్చిన బృందానికి ఆ వేడుకల్లో సన్మానం చేస్తారు

ఆ బృందంలో వున్న ఏకైక మహిళవు నువ్వే తరువాత మన బృందం కాంచనగంగను ఎక్కాలని నిర్ణయించుకుంది

ఈ విషయం ప్రకటించిన మన బృందం నాయకుడు మహిపాల్‌ని తక్కిన పర్వతారోహకులైన జగదిష్ ప్రతాప్ రఘువీర్‌తో పాటు నన్ను రాజా మహేంద్ర ప్రత్యేకంగా పూల మాలలతో సత్కరించారు

హిమాలయాలు ఎక్కి దిగి వస్తూ రెండవ మజిలీలో మనం మీన టెంట్లలో పడుకుని వుండగా బయట ఏదో పెద్ద బయంకరశబ్దమై అందరం నిద్ర లేచాము!

అర్ధరాత్రి భూమిని షుమారు ఇరవై వేల అడుగుల ఎత్తులో ఎయిర్ టైట్ వాటర్ ప్రూఫ్ సంచుల్లో గజగజ చలికి వణకిపోతున్నమనం గాఢ నిద్రలో వుండి కూడా అలా మేలుకున్నామంటే అది ఎంత భయంకర శబ్దమో ఊహించవచ్చు

మన టెంట్‌లు మంచు తుపానుకు ఎట్టి పరిస్థితిలోనూ కదలటానికి వీలు లేదు

కాని టెంట్ తాళ్ళు మంచులోకి లోతుగా పాతిన ఈటెలు కిరకిరమంటూ ఎవరో రాక్షసుడు బలవంతంగా పెరికి వేస్తున్నట్టు కదల సాగాయి

టెంట్ తాళ్ళు ప్లాస్టిక్‌తో అల్లినవి! అవి మామూలుగా కోయాలన్నా అర గంట కోస్తేనేకాని పదునైన కత్తికి తెగవు

అలాంటివి ఆ తాళ్ళు పటపటమని తెగిపోతున్నట్టు పెద్ద అలికిడి అయ్యింది

మంచు తుఫాను వుధృతం మాకు తెలియంది కాదు!

అందుకే ఏం చేయాలో ఆలోచించాము మేమంతా కూడపలుక్కొని ముందు మా గోతాలవంటి సంచుల్లో నుంచి బయటికి వస్తూనే మంచు గొడ్డళ్ళు సిద్ధం చేసుకున్నాము

అప్పటికే మా టెంట్ తుఫాను గాలికి అలివికాని గొడుగులా కొట్టుకుపోయిందనుకున్నాము అయితే ఆ చీకట్లో నిలుచుని మా టెంట్‌ను నములుతున్న యతి అనబడే మంచు మనుషుల్ని చూచేటప్పటికి మా ధైర్యం కాస్తా నీరుకారిపోయింది

ఎడెనిమిది అడుగుల ఎత్తులో వంటినిండా రోమాలతో తల నుంచి వ్రేలాడుతున్న పొడువాటి కురులతో రెండు కాళ్ళమీద నిలబడ్డ ఎలుగుబంట్లనుకున్నాము

హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఈ యతి అనబడే ప్రాణి వుందని అది అన్ని విధాలా మనిషినే పోలి వుంటుందని అయితే పాత రాతియుగపు మనిషిలా ఒకక్రూర వన్య మృగంలా సంచరిస్తూంటుందని అప్పుడప్పుడూ మా పర్వతారోహకులైన షెర్పాలు చెప్పగా వినటం చదవటమే! అయితే అప్పుడు ప్రత్యక్షంగా చూడటంతో మా కళ్ళను మేమే నమ్మలేకపోయాము!!

అంతవరకు మూటల్లా పడివున్న మేము ఒక్కసారి మంచు గొడ్డళ్ళతో

లేచేసరికి ఆ అటవిక మృగాలవంటి మనుషులు మా వైపు కోపంతో పళ్ళు పటపటలాడిస్తూ చూశాయి

వాటిని అక్కడినుంచి బెదరగొట్టి పంపడం తప్ప వాటితో పోరాడి వాటిని జయించటం అసాధ్యమన్న విషయం మా కందరికి తెలుసు" మా దగ్గరున్న మంచు గొడ్డళ్ళు మంచు గుంటలు చెక్కడానికి మంచు ముక్కలుగా చెక్కటానికి తప్ప మరో విధంగా పనికిరానివి!

ఇంతలో నాకు నువ్వున్న టెంట్ సంగతి గుర్తొచ్చింది

హిమాలయాలు ఎక్కే బృందంలో యీసారి అవంతి ఒక్కతే వుంది! పోనీ ఆమెను డ్రాప్ చేస్తే ఎలా వుంటుంది? అంటూ ప్రపోజల్ చేసింది పర్వతారోహణా బృంద నాయకుడు మహిపాల్

స్త్రీలు ఎవరూ చేయని సాహసం చేయటానికి అవంతి ముందుకు వచ్చింది హిమాలయాలు అదిరోహించిన తొలి మహిళ అనిపించుకోవాలనే పట్టుదలతో ఆమె బయలు దేరింది ఆమెను నిరుత్సాహపరచట మెందుకు? రానివ్వండి పోనీ! అన్నాను

ప్రతాప్ జగదీష్ రఘువీర్ నా మాటనే బలపరచారు

మనం మజిలీలు చేస్తూ పర్వతారోహణ చేస్తుంటాము! ప్రతి రాత్రి మజిలీకి టెంట్‌లు వేస్తాం! మనం అంతా మగవాళ్ళం కాబట్టి అంతా ఒక చోట ఒకే టెంట్‌లో పడుకోవచ్చు మరి అవంతి అలా మనతో కలసి వుండగలదా!? అడిగాడు మహిపాల్

పోనీ ! ఆమె ఓ చిన్న టెంట్ వేసుకుంటుంది! ఏమిటి ఇబ్బంది !?

అందులో ఆమె పడుకుంటుంది! అన్నాను అతని అభ్యంతరాన్ని తోసిపుచ్చి

నువ్వు ఆ ప్రకారమే వేరే టెంట్‌లో వున్నావు! ఆ టెంట్‌లో వున్న నీవు ఏమయ్యావో నన్న ఆలోచన వచ్చి నేను నువ్వున్న టెంట్ కోసం చూశాను

మంచు దట్టంగా పడుతుండటంచేత చీకట్లో ఏమీ కనిపించటం లేదు

ఇంతలో మేము పాయి రాజేసే టార్చ్‌తో కాటన్ అంటించి భగ్గుమనేట్టు చేసి ఆ మంటను ఎత్తి గొడ్డళ్ళతో యతి అనబడే ఆ మానవ మృగాలమీదకు వరుసగా విసరటం మొదలుపెట్టాను నేను! దేనికీ భయపడని ఆ మానవ మృగాలు మంటలంటే భయపడతాయని మాకు తెలుసు

నా పన్నాగం పారి అవి చయపడి పారిపోతుంటే వాటిని మరింత భయపెట్టటానికి మేము భయంకరంగా అరుస్తూ నోటితో పెద్ద పెద్ద చప్పుళ్ళు చేస్తూ మా మంచు గొడ్డళ్ళనే వాటిపైకి విసిరాము

నిప్పుతో పాటు గొడ్డళ్ళు పైనపడటం వాటితో పాటు వింత శబ్దాలు రావటంతో ఆ మానవ మృగాలు భయపడి పర్వతం దిగువకు పరుగులు పెట్టాయి

ఇవి మనుష్యుల సంతతే అయితే ఇంత మంచులో రక్తం గడ్డ కట్టించే చలిలో ఎలా ప్రాణాలతో వుండగలుగుతున్నాయి? అన్నాడు ప్రతాప్

వీటికేదో మానవాతీత శక్తి వుండి వుండాలి! లేక పోతే ఇన్ని మంచు దుస్తులు ఉన్ని కోట్లు చేతులకు గ్లోవ్స్- ఆక్సిజన్ సిలిండర్లు కాళ్ళకు నాలుగు జతల మేజోళ్ళు మంచుబూట్లుంటేనే మనం ఈ వాతావరణంలో నిలబడ లేక పోతున్నాం! అలాంటిది మరి ఇవేమి లేకుండా ఈ మంచు మనుషులు ఏవిదంగా ఉండగలుగు తున్నారో? అన్నాడు జగదిష్

నాకు ఇవన్నీ ఏం పట్టటం లేదు"

వేరే టెంట్‌లో పడుకున్న అవంతి ఎమైందో చూద్దాం రండి! అన్నాను

అంతవరకు వాళ్ళెవరూ ఆ ఆలోచనలో వున్నట్లే లేదు!

నా సూచనతో వాళ్ళు పదండి పదండి! అంటూ ముందుకు కదిలారు

నే నెప్పుడూ అవంతి అవంతి అంటూ కలవరిస్తుండటం నా బృందంలోని వాళ్ళకు లోలోపల ఈర్ష్యగా కోపంగా వుంటుందని నాకు తెలుసు!

మెమంతా చీకట్లో మా స్టౌలు వెలిగించే టార్చెస్ వెలిగించి ముందుకు కదలుతున్నాము

ఎంత వెతికినా ఆ ప్రాంతంలో ఎక్కడా టెంట్ కనిపించలేదు

అవంతి ఎమై వుంటుంది? ఈ ప్రాంతంలో ఎక్కడా అసలు టెంట్ వేసిన గుర్తులే లేవు! అన్నాను కంగారుగా

అప్పుడు వాళ్లంతా కంగారుగా నాతో పాటు మళ్ళీ పరిసరాలు గాలించటం ప్రారంభించారు

మానవ మృగాలు మన టెంట్‌ను పీక్కు తిన్నట్టే అవంతితో పాటు ఆమె టెంట్‌నీ!? అన్నాడు దళ నాయకుడు మహిపాల్

ఆ మాట వింటూనే నా గుండె దడదడలాడింది

నిజమే అలాంటిదే ఏదో జరిగివుండాలి " లేక పోతే అవంతి ఎమవుతుంది? అనుకున్నాను నా బాధ బయటికి వ్యక్తం చేయకుండా

అయినా నేను ఇంకా ముందుకు పోతూ–

మనం అంతా తలా ఒక దిక్కు వెళ్ళి వెతికితే మంచిదేమో? అన్నాను నేను

నా మాట కాదన లేక వాళ్ళూ బయలు దేరారు!

టెంట్‌లో వుండటంతో మాకు బయటి మంచు వల్ల వచ్చే చలి తీవ్రత అంత అనిపించలేదు మొదట్లో!

కాని కాస్సేపటికే మా వాళ్ళు చలికి బిగదిసుకు పోతున్నట్టు అనిపించ సాగింది

ఒక రౌండ్ విస్కీ లాగిస్తేనే కాని లాభం లేదు! అన్నాడు మహిపాల్ కోటులోపల దాచిన చిన్న సీసా బిరడా తీసి ఒక పెగు త్రాగి నేను అతని వెంటే ఉన్నాను

నేను అతనిచ్చిన సీసా తీసి రెండో రౌండ్ నేను త్రాగాను

టార్చిలైట్ వెలిగించు! అన్నాడు మహిపాల్ పెన్ టార్చి లాంటి టార్చి వేశాను పరిసరాలు వెతకటానికి

మంచులో కాళ్ళు జారుతున్నాయి


మంచు బూట్ల కున్న నాడాల వంటి మేకులు గట్టిగా గుచ్చి ముందుకు జాగర్తగా అడుగులు వేస్తున్నాము

ఇంతలో మాముందు ఓ పాతిక ముప్ఫయి అడుగుల లోతున్న లోయలాంటి ప్రాంతం కనిపించింది

టార్చ్ లైట్ ఆ కందకం లాంటి ప్రాంతంలోకి వేసి చూశాను లోపల చాలా విశాలంగా వుంది

అంతే –"

(ఇంకా వుంది)



# వ్యక్తిగతం



క్లాస్‌లుప్ట్ (44) యూరోప్‌లోని పెద్ద కంప్యూటర్ తయారీ సంస్థ నిక్స్‌డోర్ఫ్ కొత్త అధిపతి జర్మనీలోని ఈ సంస్థ అమ్మకాలు గత ఏడాది 15 వందల కోట్ల రూపాయలకి పైగా ఉన్నాయి దాని స్థాపకుడు అధిపతి అయిన హెయింట్స్ నిక్స్‌డోర్ఫ్ ఇటీవలే మరణించారు ఆయన తర్వాత క్లాస్‌లుప్ట్ ఆ సంస్థకి అధిపతి అయినారు ఈ సంస్థకి విదేశాలలో ఎన్నో ఉపసంస్థలు ఉన్నాయి సాంకేతిక విజ్ఞానశాస్త్ర వినియోగానికి చిహ్నం అయిన నిక్స్‌డోర్ఫ్ కొత్త అధిపతి అయిన క్లాస్‌లుప్ట్‌కి ఏ విశ్వవిద్యాలయం డిగ్రీలూ లేవు స్వయం కృషితోనే ఆయన అన్నీ చదువుకుని నేర్చుకుని ఇప్పుడున్న స్థాయికి ఎదిగారు ఈయన మొదట ఒక గడియారాల కంపెనీలో అప్రెంటిస్‌గా పని చేసి తరువాత తమ 26వ ఏట నిక్స్‌డోర్ఫ్ సంస్థలో చేరారు కొద్దికాలంలోనే (1969 లో) ఆయన ఆ సంస్థ డైరెక్టర్లలో ఒకరు కాగలిగారు అప్పుడు ఆ సంస్థ అమ్మకాలు 3 కోట్ల జర్మన్ మార్కులు ఉంటే ఇప్పుడు అవి 400 కోట్లు ఉన్నాయి! □



పశ్చిమ బెంగాల్‌కి చెందిన వృద్ధ కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్యఘోష్(83) ఏప్రిల్ 18 న కలకత్తాలో మరణించారు మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఈయన తమ 16 ఏట మహాత్మాగాంధి పిలుపుకి ప్రభావితులై సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు బెంగాల్ రాష్ట్ర కాంగ్రెసులో చేరి రెండు దశాబ్దాలు పని చేసారు స్వాతంత్ర్య సముపార్జనకి తమ జీవితాన్ని అంకితం చేసారు ఈయన తమ జీవిత కాలంలో మొత్తం 16 సంవత్సరాలు జైలులోనే గడిపారు 1948 లో ప బెం ప్రదేశ్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శిగా ఎన్నికై రెండేళ్ల తర్వాత అధ్యక్షులైనారు 1952 నుంచి 1957 వరకు ఈయన పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు అఖిలభారత కాంగ్రెసు సంఘంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు సిండికేట్ సభ్యునిగా పార్టీలో గుర్తింపు పొందారు కాంగ్రెసు చీలిపోయిన తర్వాత ఆయన రాజకీయాలని వదలి వేసి బాలల అభివృద్ధి కార్యక్రమాలకి తమ శక్తిసామర్థ్యాలని అంకితం చేసారు గాంధీతత్వంపై ఈయన అనేక గ్రంధాలని రాసారు □

# వారఫలం

## 23-5-1986 శుక్రవారం మొదలు 29-5-1986 గురువారం వరకు

★ **మేషం** మీ రాశికి గ్రహస్థితి ప్రకృతం అనుకూలం వ్యాపారాన మేలున్నది ధన సంబంధమైన చిక్కులు రావని అధిక లాభాలకు అవకాశమున్నదని క్రితం పడిన ఇబ్బంది ఈ వారాన రాదని గ్రహించాలి స్త్రీలకు పత్రికా వ్యాసంగాన సాహితీ మార్గాన విజయవంతమే

★ **వృషభం** నూతన వ్యాపారాన మేలున్నది సుఖశాంతులకు ఆస్కారమున్నది శత్రువులు మిత్రులవుతారు ఎంతో కాలంగా రావలసిన బాకీలు వరుసగా వసూలగుటకు ఆస్కారమున్నది అన్ని రంగాలలో అనానుకూలత సమసిపోనున్నది గ్రహించాలి స్త్రీలకు అధిక విద్యార్జనకు అవకాశం ప్రయాణానికి ఆస్కారం

★ **మిధునం** వెనుక మిత్రులు విబేధించిన వారు క్రమంగా దగ్గర చేరుతారు ఏది ఏమయినా పనికట్టుకొని పొగడే వారిని మాత్రం యింటికి రానీయకండి విబేధాలకు ఆస్కారం కుటుంబంలో చికాకులు మనస్తాపాలు ఉంటాయి శాంతంగా ఓర్మితో సవరించుకోవటం ఉత్తమం స్త్రీలకు ఉద్యోగరీత్యా ఉత్తమ రాశిఫలం

★ **కర్కాటకం** వారమంతా హడావుడి శుభప్రస్తావనలు బంధు మిత్రులతో తర్జనభర్జనలు శుభ నిశ్చయమునకు తాపత్రయం సభా సమావేశాలకు హాజరు కావలసిన పరిస్థితులు ఏర్పడటం వృత్తియందు పెంపు కన్పించటం రాజకీయంగా యత్న కార్యసిద్ధి మొదలయిన శుభ ఫలితాలుంటాయి స్త్రీలకు బంధుమిత్ర సమాగమం స్వల్పాదాయం ఆనందోత్సాహాలు

★ **సింహం** సులభంగా జరిగిపోయే పనులందు కూడా జాప్యం జరగటం రావలసిన డబ్బు సమయానికి అందకపోవటం కొందరు చరాస్తిని అంతో యింతో విక్రయింప రావలసిన పరిస్థితులుండటం గమనింపదగిన అంశాలు దూర బంధువులు యింటికి రాగలరు గ్రహించాలి స్త్రీలకు అప్రయత్న ధనాదాయం ఉద్యోగరీత్యా శుభవార్తా శ్రవణం

★ **కన్య** ఏది ఎలాగున్నా కుటుంబ వ్యవహారాలు వ్యాపార వ్యవహారాలు సర్దుబాటు చేసికోవటం అత్యవసరం కాలం అనుకూలంగా ఉన్నప్పుడు యిల్లు చక్కదిద్దుకోవాలి దీపముండగనే యిల్లు చక్కదిద్దుకోవాలిగా! చాల మందికి అధిక విద్యార్జనకు అనుకూలం స్త్రీలకు ధనాదాయం ఉద్యోగమందు పెంపు శుభకార్యాచరణమునకు అవకాశాలు లభిస్తాయి గ్రహించండి

★ **తుల** ఇంకా మీ రాశికి గ్రహస్థితి బాగుపడలేదు గ్రహానుకూలత కలిసి రాలేదు అందుచేతనే అనవసరంగా ఉద్రేకత కనిపిస్తుంది రాకపోకల్లో యిబ్బందులుంటాయి చుట్టుప్రక్కల గొడవలుంటాయి మధ్య వయసు వారికి ఈ వారం ధనాదాయమున్నది స్త్రీలకు సుఖశాంతులు స్వల్పాదాయం ఆరోగ్యాభివృద్ధి

★ **వృశ్చికం** గత కొన్ని వారాలుగా ఏ రంగంలోనైనా పెంపు కనిపించిందా? అలాగే ఈ వారం ధనధాన్య వస్తు సేకరణయందు అనుభవనీయం సొంతవారి ఆరోగ్యాన్ని గూర్చి ఆందోళనకు అవకాశం అధిక వ్యయం కూడా చెప్పదగిన సమయమే స్త్రీలకు సాహితీ రంగావకాశాలు నిర్మాణ కార్యక్రమమందు విజయం


★ **ధనుస్సు** దూర ప్రాంతాల నుండి ఉత్తరప్రత్యుత్తరాలు విషయ గ్రహణం అత్యవసరంగా ప్రయాణించవలసి రావటం ప్రయాణాలలో ప్రమాదాలకు ఆస్కారం కొందర విషయంలో చెప్పదగిన ముఖ్యాంశాలు కొందరకు సభా గౌరవం పత్రికా గౌరవానికి అనుకూల వారం స్త్రీలకు ఇంట ఆనందం యజమానుల అనుగ్రహానికి పాత్రులు కావటం వారఫలం

★ **మకరం** వారమంతా ఆనందోత్సాహాలుంటాయి ఆశించినంత డబ్బు అందగల అవకాశాలుంటాయి వ్యాపారానికి అవసరమైన సరుకుల సేకరణ ధనలబ్ధికి అవకాశమున్న దినాలు చివరకు వారమంతా పండుగ దినాలే అని అనిపిస్తుంది స్త్రీలకు ఇంట శుభ ప్రస్తావనలు ధనలబ్ధి ఉద్యోగం చేసేలాగైతే పెంపునకు అవకాశమున్నది

★ **కుంభం** గ్రహించాల స్వల్పంగా మీ రాశికి గ్రహానుకూల్యత ఏర్పడినది గ్రహాలు గవ్వను వజ్రం చేస్తారు వజ్రాన్ని గవ్వగా మార్చగలరు అందుచేత గ్రహారాధన వలన సర్వసుఖాలు పొందగలరు విజృంభించి కష్టించి ఒళ్లు వంచి పనిపాటలు చేసికొని ధనార్జన చేయగలరు స్త్రీలకు చక్కని ఆదాయం ఆనందోత్సాహాలతో వారం గడిచిపోతుంది

★ **మీనం** ఉత్సాహవంతమైన కాలం గురు గ్రహానుకూలత తక్కువ అనవసరంగా లేనిపోని వ్యవహార లందు జోక్యం కలుగజేసికోకండి దూరబారాలకు ప్రయాణించుట మానుకోవాలి స్త్రీలకు అనవసర ప్రయాణాలు మానుకోవాలి వృధా కాలక్షేపం తగదు వస్తువులు పోతాయేమో జాగ్రత్త

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి


సమృద్ధ పరిమళము
సరియైన ధరతో
Prem
THE REFRESHING SOAP
ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు
గులాబి మరియు ఆకుపచ్చ రంగులలో లభించును
జయలక్ష్మి
గుంటూరు వారి
తయారీ
Imageads 2107 Tel

# రాగదర్పణం

—ఎన్. భారతీదేవి

స్వప్న నాజూకయిన నవనాగరిక యువతి సహజ సౌందర్యంతో అందానికి తగిన అలంకరణతో తటిల్లతలా మెరిసిపోతూ ఏ సమయంలో చూసినా చిరునవ్వుతో కనిపిస్తుంది భర్త జయరాంకు స్వప్నలాంటి భార్య దొరకటం తనదృష్టం అని మురిసిపోతుంటాడతను ఎంతన్యోన్యంగా ఉండే భార్యాభర్తల మధ్యయినా అప్పుడప్పుడు చిరుకలహాలు రావటం సహజం సంసారంలో చిన్న చిన్న ప్రణయ కలహాలొస్తే నేత్రిల్‌గా ఉంటుంది కోపాలూ తాపాలూ అలకలూ సంజాయషీలు అన్నీ అయిం తర్వాత భార్యాభర్తలు ఏకం కావటం నిజంగా అదొక మాటల కందని మధురానుభూతి

స్వప్నకూ జయరాంకూ పెళ్లయి అయిదు సంవత్సరాలయింది కాలమానం తెలియని ప్రణయానికి హృదయపు వాకిళ్లు తెరిచి అన్ని సంవత్సరాలయినా క్షణాల్లా గడిచిపోతున్నాయి వాళ్ల మద్య రోజులు

స్వప్నకున్న ప్రపంచం చాలా చిన్నది అందులో భర్త ముద్దులు మూటలు గట్టేబాబు ఆమె ఆ ముగ్గురి మద్యా సున్నితమయిన ప్రేరాగపు దారాలు అల్లుకున్నాయి ఏ బందం తెగినా ఆమె భరించలేదు హాయిగా ఆనందంగా సాగిపోతున్న వాళ్ల సంసార నౌక అనుమానం అనే తుపాను తాకిడికి గురయింది స్వప్న మనస్సులో ఎదో వెలితేర్పడింది

అంతకు ముందప్పుడప్పుడు చిరుకలహాలు వాళ్ల మద్యచోటు చేసుకున్నా ఇంద్ర దనుస్సులా మెరిసి అంతలోనే మాయమయ్యేవి

అలాంటిది వాళ్ల మద్య గొడవ మొదలయి మూడు వారాలయినా ఇంతవరకూ రాజీ కుదరలేదు

సాయంత్రం అయిదుగంటలయింది జయరాం కోసం ఎదురు చూస్తూ ఆరుబయిట పొగడ చెట్టు కింద కూర్చుంది స్వప్న అతనింటికి రానంతసేపూ రాలేదని ఎదురు చూడటం వచ్చిం తర్వాత ముఖం తిప్పుకు వెళ్ళటం

జయరాం ఎదయినా భరించగలడు గాని స్వప్న తనను నిర్లక్ష్యం చేస్తే మాత్రం భరించ లేడు

భార్యాభర్తల మద్య ముఖ్యంగా ఉండవలసింది ఒకరి పట్ల ఒకరికి నమ్మకం ఆ నమ్మకమే ప్రేమకు పునాది

ఆరు గంటలు దాటింధి. జయరాం రాలేదు. స్వప్నకు చెప్పలేనంత దిగులుగా ఉంది మనస్సులో ఎన్నో రకాల అనుమానాలు

ఆ రోజు నేనే తొందర పడ్డానేమో నా అర్థంలేని కోపం ఆవేశం మూలంగానే ఆయనకు దూరమయ్యాను నాకి శాస్తి జరగాల్సిందే అలా అనుకోగానే వాళ్ళ మద్య జరిగిన సన్నివేశం మనస్సులో మెదిలింది

అప్పుడే ఆఫీసు నుంచి వచ్చిన జయరాం వరండాలో ఉన్న ఈజీ చెయిర్‌లో కూర్చున్నాడు

భర్త ముఖంలో కనిపించే ఎ చిన్న మార్పయినా గుర్తించ గలదు స్వప్న టీ కప్పు అందిస్తూ ఎందుకండీ! అలా ఉన్నారు? అనడిగింది

ఎంలేదు స్వప్నా!

ఎ కారణం లేకుండా ఎందుకలా ఉంటారు?

స్వప్నా! నువ్వు బాదపడే విషయాలు చెప్పి నిన్ను బాద పెట్టటం కంటే చెప్పకుండా ఉండటమే మంచిదని నేననుకుంటాను ఇన్ని సంపత్సరాల మన దాంపత్య జీవితంలో ఈ ఒక్క విషయంలోనే నన్నపార్థం చేసుకుంటున్నావు అన్నాడు జయరాం బాదగా

మన మద్య ఎ అరమరికలూ ఉండకూడదండి! తాత్కాలికంగా నేను బాదపడినా మి కౌగిలిలో అన్నీ మరిచిపోతాను చెప్పండి! ఎందుకలా ఉన్నారు? లాలనగా అడిగింది

మా నాన్నగార్కి అర్జంటుగా వెయ్యి రూపాయలు కావాలంట డబ్బు పంపమని ఇప్పటికే రెండు లెటర్సు వ్రాసారు నా దగర డబ్బెక్కడుంది? ఎం చెయ్యాలి?

స్వప్న ముఖంలో ఉన్న ప్రశాంతత ఎగిరి పోయింది ఆ స్థానంలో కోపం చోటు చేసుకుంది

నాకు తెలుసు ఆ ముసలాయన మనల్ని ప్రశాంతంగా బ్రతక నివ్వడు రెండు నెలల క్రితమేగా వెయ్యి రూపాయలు ఎంపారు ఆ బాకీయే ఇంతవరకూ తీర్చలేదు మనం మళ్ళీ ఇప్పుడు ఎక్కడి నుంచి తెచ్చి పంపుతాం? ఇంటద్దెలు ఎనిమిది వందలొస్తాయి పొలంమీద కౌలు డబ్బు వస్తుంది ఇవన్నీ చాలక ప్రతిసారి డబ్బు పంపమని ఉత్తరాలమీద ఉత్తరాలు రాయటం ఆ ముసలాయన బ్రతికున్నంతవరకూ మనకే కొరికలూ తరవు అంది స్వప్న కోపంగా

"నువ్విలా మండిపడతావనే చెప్పలేదు."

"అంటే నాకు చెప్పకుండానే పంపాలను కున్నారా? స్వప్న కళ్ళలో నీళ్ళుబుకు తున్నాయి

ఎందుకలా ఆవేశపడతావు స్వప్నా నీకు తెలియకుండా నేనెప్పుడయినా పంపించానా? అనునయంగా అన్నాడు జయరాం

అస్సలు విషయం చెప్పండి ఇప్పుడు పంపాలను కుంటున్నారా' తీక్షణంగా భర్త వైపు చూస్తూ అంది

చాలా అవసరం అర్జంటుగా పంపమని వ్రాసారు నాన్న తమ్ముడు చదువుకు చాలా డబ్బు ఖర్చవుతుంది స్వప్నా! నీ కిష్టమయితే ఈ ఒక్కసారికి పంపాలనుకుంటున్నాను

ఎక్కడి నుంచి తెచ్చి పంపుతారు అప్పు చేసిగా? మి నాన్నగారి పుణ్యమా అంటూ అప్పులు చెయ్యటం నోట్లు రాయటం అలవాటయింది మీకు అప్పు చెయ్యటం తేలికేనండి కానీ దాన్ని తీర్చటం ఎంత కష్టం సంపాదించింది కాస్తా ఆయనకు పంపటమే సరిపోతుంది మనం వయస్సులో ఉన్నాం మనకి కోరిక లుంటాయి ఖరిదయిన బూట్లు కొనుక్కోవాలని మూడు సంవత్సరాల నుంచి అనుకుంటున్నారు గానీ కొనుక్కో గలిగారా? జీతంలో సగం చేసిన అప్పులకు వడ్డీలు కట్టటమే సరిపోతుంది నగలూ చీరలూ కావాలని నేనెప్పుడడగలేదు నా భర్త సంపాదనలో రెండు బంగారు గాజులు చేయించ కోవాలని కాపురాని కొచ్చిం దగ్గర్నుంచి అనుకుంటున్నాను చేయించుకోలేక పోయాను సంపాదనంతా మి నాన్నకూ అప్పులు మనకా? ఇలా ఎంతకాలమండీ మి అమ్మా నాన్నగారు ఆర్థిక ఇబ్బందులతో బాదపడుతుంటే వాళ్ళకు డబ్బులు పంపటం సహజం అంతేగాని ఈ వయస్సులో కూడా తాగుడుకూ జలసాలకూ ఖర్చు పెట్టే మి నాన్నకు అప్పు చేసి డబ్బు పంపటం పొరపాటు బాద్యత తెలియకుండా ఉన్న ఆస్థనంతా పాడు చేసి ఇప్పుడు మనల్ని బాదపెడుతున్నాడు అందరి తండ్రులూ తమ సంతానానికి కాస్తో కూస్తో ఆస్థి పంచి పెడతారు మి నాన్నగారు మాత్రం మీకు అప్పులు పంచి పెడతారు మి తమ్ముడు డాక్టరయితే మీకు వరిగేదేముంది? అతని భార్యా బిడ్డలు సుఖపడతారు మిమ్మల్నిగానీ మి ఎల్లల్నిగానీ ఆదుకుంటాడా మీరు అప్పులు

చేస్తూ ఇప్పటికే ఆ ఊబిలో గొంతువరకు కూరుకు పోయారు ఎమండీ' మికు చివరిసారిగా చెబుతున్నాను ఇక నుంచి మి నాన్నకు డబ్బు పంపటానికి వీల్లేదు అంది ఖచ్చితంగా

నిన్ను గురించి నేనేమనుకుంటానో తెలుసా స్వప్నా' నా భార్య చాలా మంది ఆడవాళ్ళలాగా నగలూ చీరలూ కావాలని నన్ను బాధపెట్టదు ఆమెకు నా ప్రేమ తప్ప ఇంకేం అక్కర లేదు ఆడవాళ్ళకే తలమానికలాంటి దనుకుంటాను నీ కోపం తాటాకు మంట లాంటిది అది ఎంత త్వరగా వస్తుందో అంత త్వరగా పోతుంది నీకు తెలియకుండా ఎం చెయ్యాలన్నా నాకు మనస్కరించదు ఈ ఒక్కసారికి పంపిస్తాను

ఇన్ని చెప్పినా ఇంకా డబ్బు పంపాలనే అనుకుంటున్నారా?

మా నాన్న బాధ్యత తెలియని వ్యక్తని నాక్కూడా తెల్సు కానీ ఆయనడిగితే పంపకుండా ఉండలేను అది నా బలహీనత కొడుకుగా అది నా బాధ్యత స్వప్నా ఆయనకు వయస్సయి పోయింది నన్ను చదివించి ప్రయోజకుడిని చేసింది ఆయనేగా? వార్ధక్యంలో ఎల్లల మిద ఆధార పడతారు పెద్ద వాళ్ళు ప్లీజ్' నన్నర్ధం చేసుకోవటానికి ప్రయత్నించు బాధగా వేదనగా పలికింది జయరాం గొంతు

స్వప్నకోపం రెట్టింపయ్యింది చూడండి' ఒక్క రూపాయికూడా పంపటానికి వీల్లేదు జీతంలో కట్టింగులుపోను మిగతా పదమూడు వందలు నాకివ్వాలి ఒక్కవంద తక్కువయినా నేనొప్పుకోను అంది ఖచ్చితంగా


అలాగే స్వప్నా' నువ్వూ అందరిలాంటి ఆడదానివేగా? నీక్కావలసింది డబ్బేగాని నా మనస్సు పడేబాధ నీకక్కరలేదు కన్న తండ్రి ఆయనర్ధం చేసుకోకపోయినా నేను బాధపడటం లేదు నా మనస్సులో మనస్సుగా నా ఊపిరిలో ఊపిరిగా నిలిచిన నువ్వర్ధం చేసుకోలేకపోయావని బాధపడు తున్నాను సరే స్వప్నా' నీ ఇష్ట ప్రకారమే జరుగుతుంది బాధగా అంటూ లేచి ఎయట కెళ్ళాడు

నేను ఆయన చెప్పిన దానికల్లా తలూపుతుంటే బాధ్యత తెలియకుండా పోయింది రెండు రోజులు బాధపడ్డా వెయ్యి రూపాయలు అప్పు మాత్రం ఉండదు అనుకుని తృప్తిపడింది స్వప్న

ఆ రోజు నుంచి సాయంత్రం అయిదున్నర కల్లా ఇంటికొచ్చే జయరాం రాత్రి తొమ్మిది గంటలు దాటిం తర్వాత వస్తున్నాడు అనుమానం మొదలయింది స్వప్న మనస్సులో అసూయ జ్వాలల్లో కాలిపోతూ విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయింది వంటి గంటకు క్యారేజి తీసుకెళ్ళటానికి వచ్చే ఆఫీసు కుర్రాడిని మాటల్లో పెట్టి అరాతీసె జయరాం పని చేసే ఆఫీసులో రాధనే అమ్మాయి పని చేస్తుందని ఆ అమ్మయితో చాలా చనువుగా ఉంటాడనీ జయరాంతో ఆ అమ్మాయి కూడా అలాగే చనువుగా ఉంటుందని తెలిసింది అనుమానం అనే బీజం మనస్సులో మొలకెత్తకుండ నే ఉండాలిగానీ మొలకెత్తితే అది మనస్సంతా మర్రి చెట్టులా వ్యాపిస్తుంది మరో ఆలోచనకు చోటు లేకుండా చేస్తుంది స్వప్న మనస్సు మండి పోతుంది కోపం బాధ ద్వేషం ఎన్నో రకమయిన భావాలతో ఎ రోజు కారోజు భర్తకు చేరువ కాలేక పోతుంది ఆలస్యంగా ఇంటికి రావటం తప్ప జయరాంలో ఎలాంటి మార్పు లేదు మాటలతో చేష్టలతో హృదయాన్ని రంజింప జేసె స్వప్న మవునవ్రతం పట్టినట్టుగా తనతో మాట్లాడక పోవటం తనను చూడగానే మనస్సు తిప్పుకోవటం చేస్తుండటంతో పిచ్చి పట్టినట్టుగా ఉంది జయరాంకు మనస్సు మనస్సులో లేక ఆ ఆలోచనల తీవ్రతతో జ్వరం వచ్చి లేచిన మనిషిలా తయారయ్యాడు

ఎక్కడినుంచో గడియారం ఎనిమిది గంటలు కొట్టిన శబ్దం వినిపించింది ఉలికపడింది స్వప్న

ఆయనింకా రాలేదు ఆ డబ్బు పంపనిచ్చినా పోయేది ఆయన ప్రేమానురాగాల ముందు వెయ్యి కోట్లు కూడా సరితూగవు నన్నెంత ఉన్నతంగా ఊహించు కున్నారో నేను చేసిన పనికి అంత అంధపాతాళానికి దిగిపోయాను ఆడవాళ్ళకే



# గడుసులోకం -బాబు




తలమానికలాంటి దానివనుకుని గర్వపడతా నన్నారు ఆయన్నుంచి అంత విలువయిన బహుమతిని అందుకున్న తర్వాత నాకేం కావాలి? కన్న తండ్రి కంటే కూడా నాకే విలువిచ్చినందుకు నేనెలా ప్రవర్తించాల్సింది? ఆయన మనస్సు నొప్పించకుండా నా కిష్టం లేని విషయాన్ని సౌమ్యంగా చెప్పాల్సింది కోపంతో అరిచి ఆయన్ని బాధపెట్టి నేను సాధించిందేముంది ఇన్ని రోజుల నుంచి మనశ్శాంతి నిద్ర తిండిలేక బాధపడటం తప్ప ఆయన ప్రేమకు దూరమయి చిత్రవధ అనుభవిస్తున్నాను డబ్బు కంటే ప్రేమ విలువయినదని తెల్సుకున్నాను ప్రేమ ముందు ఏవీ సాటి రావు భర్త సాంగత్యం ఇచ్చే ఆనందం తృప్తి గృహిణి ఇంకెక్కడా పొందలేదు ఇంకెప్పుడూ ఇలాంటి పిచ్చి పనులతో ఆయన్ని బాధపెట్టను

తొమ్మిది గంటలు కావటం జయరాం ఇంట్లో అడుగుపెట్టటం ఒకేసారి జరిగింది

జయరాం బెడ్ రూములో కెళ్ళి బట్టలు మార్చుకుంటున్నాడు ఒక్క ఉదుటున అతని గుండెల మీద వాలిపోయి వెక్కి వెక్కి ఏడ్చింది స్వప్న

ఎందుకేడుస్తున్నావు? ఏం జరిగింది? ప్లీజ్! నీ ఏడుపు నేను చూడలేను అసలేం జరిగిందో చెప్పు అనునయంగా ఓదార్పుగా అన్నాడు

నన్ను క్షమించండి ఇంకెప్పుడూ మీ మాట కెదురు చెప్పను మీ నాన్న కెంత డబ్బయినా పంపండి ఇన్ని రోజుల నుంచి మీ అనురాగానికి దూరమయి నేనెంత బాధపడ్డానో మీకు తెలియదు నాకు మీ ప్రేమ తప్ప ఇంకేం అక్కర లేదు అంది కన్నీటితో

పిచ్చిదానా! ఆ విషయం నువ్వు ప్రత్యేకంగా చెప్పాలా నాకు తెలియదనుకుంటున్నావా? నీకోసం రెండు బంగారు గాజులు తెచ్చాను చూడు అంటూ జేబులో నుంచి

## రాగదర్పణం

ఎర్ర కాగితంలో చుట్టిన బంగారు గాజులు తీసి తనే స్వయంగా ఆమె చేతికి తొడిగాడు

అప్పుచేసి కొన్నారా?

ఒక విధంగా అప్పే లాలనగా ఆమె ముంగురులు నిమురుతూ అన్నాడు

అయితే ఈ గాజులు నాకొద్దు ముందివి షాపులో ఇచ్చి అప్పు తీర్చేయండి అంటూ గాజులు తియ్యబోతున్న స్వప్నను వారించి ఆఫీసులో నాలుగు వేలు లోను తీసుకున్నాను ఆ డబ్బుతోనే ఇవి కొన్నాను జీతంలో మిగిల్చి కొనాలంటే కొనలేను ఇలా అయితే నెలనెలా తర్చటం కదా! తేలికగా ఉంటుంది

నాకి గాజులొద్దు మారాంగా అంది

మరేం కావాలి? అడిగాడు నవ్వుతూ

మీ ప్రేమ కావాలి మీరు కావాలి అయిదున్నర కల్లా ఇంటికి రావాలి అప్పటి నుంచి మళ్ళీ ఉదయం తొమ్మిది గంటల వరకూ నాతోనే ఉండాలి మీ మాట మీ నవ్వు మీ ప్రేమా నాకే పరిమితం కావాలి ఆ రాధతో మాట్లాడ కూడదు గోముగా అంది

అవును ఆఫీసు విషయాలు నీ కెలా తెల్సు?

ఎలా తెల్సుకున్నానో అడగొద్దు చెప్పటానికి సిగ్గుగా ఉంటుంది అంది గారాంగా

స్వప్నా! అద్దంలో నీ ప్రతిబింబం నువ్వు నవ్వితే నవ్వినట్టు కనిపిస్తుంది ఏడిస్తే ఏడ్చినట్టు కనిపిస్తుంది రుసరుస లాడితే అలాగే కనిపిస్తుంది హృదయమనే రాగ దర్పణంలోకి నువ్వే భావంతో చూస్తే ఆ భావంతోనే కనిపిస్తాను అనుమానపు దృష్టితో చూసావనుకో మోసగాడిలా కనిపిస్తాను కోపంగా చూసావనుకో అలాగే కనిపిస్తాను నా హృదయరాగ దర్పణంలో నీ రూపం తప్ప ఇంకెవరి రూపం కనిపించదు నిక్కని పించిందంటే అది నీ దృష్టి దోషమే తప్పు నా దోషం కాదు యాక్సిడెంటులో చనిపోయిన రాధా వాళ్ళన్నయ్యను నాలో చూసుకుంటుంది రాధ నాకు చెల్లెలు లాంటిది

మరయితే ఆలస్యంగా ఎందుకొస్తున్నారు? ఎక్కడికెళుతున్నారు కళ్ళు విప్పార్చుకుని భర్తను చూస్తూ అడిగింది

అమ్మాయిలతో షికార్లు కెళుతున్నా ననుకున్నావా? అన్నాడు నవ్వుతూ

చెప్పండి గోముగా అంది

మా నాన్నకు డబ్బు పంపటానికి వీల్లేదని శాసించావుగా? ఆయనేమో డబ్బవసరం పంపమని లెటర్సుమీద లెటర్సు వ్రాస్తున్నారు అందుకని నాకు తెల్సిన సేట్ దగ్గర మూడు నెలలు సాయంత్రం పూట ఎకవుంట్స్ చూస్తానని చెప్పి వెయ్యి రూపాయలు తీసుకుని మా నాన్నకు పంపాను అందుకే ఆలస్యమవుతుంది

ఇంకెప్పుడూ ఇలాంటి పిచ్చి పనులు చెయ్యను ఇంటి ఖర్చులు తగ్గించి పొదుపు చేసిన డబ్బు నా దగ్గర వెయ్యి రూపాయలున్నాయి ఆ డబ్బు తీసుకెళ్ళి ఆ సేట్ కిచ్చి రేపటి నుంచి షాపుకు రావటానికి నాక్కుదరదని చెప్పండి

ఆ ఆలోచన నీకు ముందే ఉండాలి అవసరానికి అతని దగ్గర డబ్బు తీసుకుని ఇప్పుడు కుదరదంటే బావుంటుందా? ఒక నెల గడిచి పోయింది ఇంకా రెండు నెలలయితే అతని బాకీ తీరిపోతుంది ఆ తర్వాత నుంచి అయిదున్నర కల్లా నీ ముందుంటాను సరేనా? అతని మాటల్లో చిలిపితనం తొంగి చూస్తుంది

ఇష్టంగా ప్రియంగా అతని గుండెల్లో ఒదిగిపోయింది స్వప్న □

# ఆత్మహత్యా కూడా అంటు వ్యాధేనా?

పాశ్చాత్య దేశాలలోని కొన్ని ప్రాంతాలలో ఇటీవల జరిగిన జరుగుతున్న పసి బాలల ఆత్మహత్యలకు సంబందించిన వార్తలు వింటుంటే ఆత్మహత్య చేసుకోవడం కూడా అంటు వ్యాదేనేమోనన్న అనుమానం ఎవరికైనా వస్తుంది ఒమాహ పట్టణ సరిహద్దులో ఉన్న బ్రేయన్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల ప్రదర్శన పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తుంది

కొన్ని వారాల క్రితం బ్రేయన్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో పాఠశాల అద్యాపక వర్గం వారూ ప్రత్యేక సలహా సంఘం వారూ ఒక ప్రదర్శనను నిర్వహించారు ఈ ప్రదర్శనలో జీవితాన్ని ఎన్నుకొండి (చూస్ లైఫ్) మేమే ఈ ప్రపంచం (ఉయ్ ఆర్ ది వరల్డ్) వంటి నినాదాలు బానర్‌లు వివివిగా చోటు చేసుకొన్నాయి పసి పిల్లలలో జీవితం పట్ల అనురక్తినీ ఆసక్తినీ కలిగించడానికే ఈ ప్రదర్శనను నిర్వహించినట్లు బ్రేయన్ ప్రిన్సిపాల్ జాన్ మెక్‌క్విన్ అబిప్రాయపడడంలో అవాస్తవికమైనది ఏమిలేదు అందుకు కారణం కూడా లేకపోలేదు

ఇటీవలే బ్రేయన్ పాఠశాల విద్యార్థులు విద్యార్థినులలో ముగ్గురు అయిదు రోజుల వ్యవదిలో ఆత్మహత్య చేసుకొని మరణించడం అందరినీ దిగ్భ్రమలో ముంచివేసింది మిచిల్ మోనీ అనే పదహారేళ్ల అమ్మాయి బాయ్ ఫ్రెండ్‌తో ఎదో గొడవపడి ఎలావిల్ ని ఎక్కువగా తీసుకొని చనిపోయింది మార్క్ వాల్‌పస్ అనే పదహైదు సంవత్సరాల అబ్బాయి జీవితం మీద హఠాత్తుగా విరక్తి పుట్టిందని తన స్నేహితుడితో చెప్పి తన్ను తాను రివాల్వర్‌తో కాల్చుకొని బలైపోయాడు ఇకపోతే టామ్ వాచా అనే అబ్బాయి పదునెనిమిదేళ్ల ప్రాయం వాడు ఎవరితో ఏమి చెప్పకుండానే అకారణంగా తుపాకీ గుండుకు తన్ను తాను ఆహుతి చేసుకొన్నాడు ఈ ముగ్గురికి తోడుగా మరో నలుగురు చావడానికి విశ్వ ప్రయత్నం చేసారు కాని అదృష్టవశాత్తు బ్రతకగలిగారు!

దింతో బ్రేయన్ పాఠశాల ఉదంతం పెద్ద చర్చనీయాంశంగా మారింది మొన్న ఒకరు విషం తీసుకొని చనిపోయారు నిన్న ఒకరు రివాల్వర్ ప్రేల్చుకొని మరణించారు ఈ రోజు ఎవరు ఎ విధంగా హత్య చేసుకొంటారో నన్న అనుమానం బయం బాగా చోటు చేసుకొన్నాయి పిల్లలు మరీ సున్నితమైన మనస్తత్వాన్ని కలిగి ఉంటారు కాబట్టి వారిపై ఈ సంఘటనల ప్రబావం మరింతగా ప్రస్ఫుటమవుతుందని జాన్ ఫ్లోరియన్ రెయిడ్‌లర్ చెప్పే మాట మరింత కలవరాన్ని పుట్టిస్తోంది

ఆత్మహత్యల సంఘటనలు బ్రేయన్ పాఠశాలకే పరిమితం కాలేదు 1983 నుంచే ఇలాంటివి టెక్సాస్‌లో మొదలయినట్లు తెలుస్తోంది రెండేళ్ల క్రితం ప్లానో పట్టణంలో ఎడు మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకొన్నారు నలుగురు కార్బన్ మోనాక్సైడ్ విషం తీసుకోగా ముగ్గురు రివాల్వర్‌తో ప్రేల్చుకొన్నారు 1984 ఫిబ్రవరిలో వెస్ట్ చెస్‌డెర్ పుట్‌నమ్ దేశాలకి చెందిన అయిదు మంది పిల్లలు ఉరిపోసుకొని చచ్చిపోయారు కొన్ని నెలల క్రితం స్పెన్‌సెర్‌లోని డేవిడ్ ( పాట్ ఉన్నత పాఠశాలలోని ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకొన్నట్లు వార్త అదే పాఠశాలలో నలుగురు పిల్లలు (ఇద్దరు అమ్మాయిలు ఇద్దరు అబ్బాయిలు) ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నించి విఫలులైనారట!

పరిస్థితి చూస్తుంటే చెయ్యి జారి పోతున్నట్లుందని ఎంతో మంది వ్యాఖ్యానిస్తున్నారు మానసిక శాస్త్రవేత్తలు ఆత్మ హత్య చేసుకోవడం అంటు వ్యాది లాంటిదని పసివారిని జాగ్రత్తగా కాపాడుకోవలసి ఉందని పదే పదే హెచ్చరిస్తున్నారు ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన ఏ కారణం వల్ల కలిగినప్పటికి అది హిస్టీరియాగా పరిణమించి మనిషిని వివేకశూన్యునిగా చేస్తుందని అంట్లాంటాకు చెందిన డాక్టర్ మార్క్ రోజెన్ చెర్గ్ వెల్లడిస్తున్నారు పసి పిల్లలు విషయమైతే ఈ ఆలోచన మరింత ఎక్కువ ప్రబావాన్ని చూపుతుందని ఆయన స్పష్టంగా చెబుతున్నారు

హార్‌వర్డ్‌కి చెందిన మనస్తత్వ శాస్త్రవేత్త దవుగ్లాస్ జాకోబ్స్ ఈ విషయంపై వ్యాఖ్యానిస్తూ పసి పిల్లలలో ఇటువంటి ఆలోన రాకుండా జాగ్రత్తపడుతూ వారిలో నిస్పృహ నిరాశ వంటివి కలుగకుండా కంటి రెప్పల్లా వారిని కాపాడుకొంటూ ప్రతి క్షణం వారిలో జీవితం పట్ల ఉత్సాహాన్ని చైతన్యాన్ని కలిగించవలసి ఉందని చెప్పారు జీవితం కారు చవుక అన్న బావన పసి వారిలో చోటు చేసుకోకూడదని జీవించడం అతి ముఖ్యంగా బావించేలా వారిని తీర్చి దిద్దవలసిన బాద్యత తల్లితండ్రులకూ అద్యాపకులకూ శ్రేయోబిలాషులకూ వెరసి అందరికీ ఉందని అబిప్రాయపడడంలో తప్పేమి లేదు

ఈనాటి పసి బావుకతే మహా బవితకు దారి తీస్తుందన్న నగ్న సత్యం అందరికి తెలిసినదే కదా!

-డా జి ఆర్ బి




పసివారిని ఉత్సాహపరుస్తున్న బ్రేయన్ ప్రత్యేక సలహా సంఘ డైరెక్టర్ డేక్ మార్కమ్.




టామ్ వాఛా.



మిఛిల్ మోనీ.



మార్క్ వాల్‌పస్.



## సీరియల్

# జీవితం చేజారిందా?

### కాకాని కమల

(గత సంచిక తరువాయి)

ఆ మర్నాడు సుబ్బులు పనిలోకి వస్తూనే బుగ్గలు నొక్కుకుంటు సీతకి దగ్గరగా వచ్చి రహస్యం చెబుతున్నట్లు గుసగుసగా అంది

సీతమ్మ గారూ! నిన్న ఆ టక్కులాడి అదే ఆ ఆషమ్మ వచ్చిందంటగా?

సీత ఆశ్చర్య పోయింది

అవునా నీకెల్లా తెలుసు?

విస్మయంగా అడిగింది

మూతి ఒంకరగా తిప్పింది సుబ్బులు

ఊఁ తెలియక ఎక్కడికి పోద్ది? రంగడు చెప్పాడు లెండి

సీత నిశ్శబ్దంగా వుండిపోయింది

నిన్న వాళ్లంతా షికారు వెళ్ళాక సీత ఆషారాణి గురించి రంగడ్ని ఏమైనా అడగాలనిపించింది

కాని--

వాడికి ముందే తనంటే లోకువ పైగా ఆరా తీస్తున్నాను అనుకుంటాడేమో? అన్న సందేహంతో అడగ లేదు

ఆమె అనుమానం కొంత వరకు నిజమే!

రంగ పైకి కనిపించడు కాని వాడికి మనసులో సీత అంటే చాలా తేలిక బావం వుంది

సీత పేదయింటి నుంచి వచ్చింది సంధ్యతో పోల్చి చూస్తే ఈమె దివిటి ప్రక్కన దీపంలా వెలా తెలా పోతూ వుంటుంది

పైగా పెళ్ళి చేసుకున్న ప్రబాకర్ ఆమెని ప్రేమగా చూడక పోవటం అన్నింటికి రంగా అంటూ పిలవటం వాడికి బాగా అలుసు నిచ్చింది

అందుకే సీత అంటే కొంచెం తేలిక భావం.

వచ్చిన కొత్తలోనే సీత -- వాడి ప్రవర్తన వల్ల -- ఆ విషయం గ్రహించు కుంది

కాని సీత అంతరంగం వేరు

ప్రేమ అన్నది ప్రబాకర్ తనకిగా తాను ఇవ్వాలి కాని అర్థించి తీసుకొనేది కాదు అనుకుంటుంది సీత

అందుకే ఆషా గురించి రంగాని అడిగి లోకువ కావటం ఇష్టం లేక మౌనంగా వుండి పోయింది

కాని సుబ్బులు అసాధ్యురాలు కళ్ళు చేతులు తిప్పుతూ అంది --

ఇంతకి అసలు ఈ దొరసానమ్మ ఇప్పుడు ఎందుకు వచ్చినట్లో ?

ఊఁ మిమ్మల్ని చూసి పోదారనేమో?

అవును అందుకే అన్నట్టు తలూపింది సీత

అద్సరే గాని సుబ్బులూ! ఇంతకీ ఆవిడ ఎవరో? అంది కుతూహలంగా

దాంతో సుబ్బులుకి హుషారు వచ్చింది

ఎవరేంటి సీతమ్మగారూ ఆరూ ఈరూ దోస్తులు మా సందెమ్మ గారు వున్నప్పుడు కూడా వొచ్చేవోరు ఆ తల్లి పోయాక ఆ రావటం ఎక్కువయ్యింది

అసలు అంటూ గబగబా కూర్చున్న చోటు నుంచి సీత దగ్గరగా జరిగి గొంతు తగ్గించి గుసగుసగా అంది--

మా ప్రబాకరయ్యని ఈ ఆషమ్మ ప్రేమించిందంట కాని మా అయ్యగారు సందెమ్మని ఇష్టపడి పెళ్ళి చేసుకున్నారు అయినా ఈ ఆషమ్మ మా అయ్యగారి చుట్టు తిరుగుతూనే వుంది ఆళ్ళంతా కల్సి చదువు కున్నారంట మా సందెమ్మ కాలం తీరి కన్ను మూశాక ఈ ఆషమ్మ రోజూ ఇక్కడికి వొచ్చేవోరు బోజనాలు సినిమాలు షికార్లు బాగానే జల్సాలు సేస్తారు ఆషమ్మ మా అయ్యగారికి వలపన్ని పెళ్ళి సేసుకోవాలని చాలా టక్కులు చేసింది కాని

వూపిరి తీసుకుంది సుబ్బులు

కాని ? సీత ఆశక్తిగా చూసింది

సుబ్బులు నిట్టూర్చింది

కాని మా అయ్య ఒప్పుకోలేదు మొఖం చాటేశారు ఆయమ్మ పోన్ చేస్తే మా అయ్యగోరు ఇంట్లో వుండి కూడా లేనని చెప్పించే వోడు ఆయమ్మ వస్తూందని తెలిస్తే ఈయన గోరు ఇంట్లోంచి ఎళ్ళిపొయ్యే వోరు

సీత ఆశ్చర్య పోయింది

ఎందుకని? ఆవిడ చాలా అందంగా వుంది పైగా ఇద్దరూ స్నేహితులు ఒకరంటే ఒకరికిష్టం

ఎందుకేంటమ్మగోరూ ఆ టక్కులాడ్ని పెళ్ళి చేసుకుంటే ఇల్లు గుల్లయిపోద్ది పిల్లలు బికార్లు అయిపోతారు

**జరిగిన కథ--8** ప్రబాకర్ మొదటి భార్యకి ఇద్దరు పిల్లలు ఉన్నారు సీత అందరికి నచ్చింది ప్రబాకర్ తను తన పిల్లల కోసమే ఈ పెళ్లి చేసుకుంటున్నానని ఆమెతో చెపుతాడు సీత ఏమైనాసరె ఈ పెళ్లి చేసుకోనని ఇంట్లో చెప్పాలని నిర్ణయించుకుంటుంది కాని పరిస్థితులతో తల ఒగ్గిన సీత పెళ్లి ప్రభాకర్‌తో జరిగిపోతుంది సీతకి పిల్లలపట్ల ఉన్న శ్రద్ధ, ప్రేమ చూస్తుంటే ప్రబాకర్‌కి ఆనందం కలుగసాగింది ఆ ఆనందమే అతనికి సీతంటే అభిమానం ఏర్పడేలాగా చేసింది ప్రబాకర్ స్నేహితురాలు ఆషా వచ్చి వెళ్లటంతో సీత మనసు కలత పడింది

అదేవిటి సుబ్బులూ! పిల్లల్ని ఎంతో ప్రేమగా చేరదీసి ముద్దాడింది వీళ్ళు కూడా ఆవిడ్ని ఒదలలేదే

ఆఁ . వెటకారంగా చేతులు తిప్పింది సుబ్బులు

ఒకసారి సోగ్గా ఎత్తుకుని ముద్దాడటంకాదు రోజూ పిల్లల్ని సాకమంటే తెలుసుద్ది అమ్మగారి యవ్వారం ఆ యమ్మ షోకులు యాసాలు ఓ యబ్బో అందుకే మా అయ్యకి ఇట్టంలేదు ఆవిడ్ని సేసుకుంటే కోరి కోరివితో తల గోక్కోవటమే ఇంక సినిమాలు షికార్లు అంటారా? అట్టాంటి అందాల బొమ్మలు ఒళ్ళో ఒచ్చి వాలితే ఏ మగాడుమాత్రం కాదంటాడు? ఇదయినా మా సందెమ్మగోరు పోయినప్పట్నుంచి ఈ టక్కులాడి ఏ మందో మాకో ఏసింటుంది అందుకే ఈ మద్దిన మా అయ్యగోరు మారిపొయ్యారు ఇదివరకు ఆ యమ్మ మొగం కూడా సరిగా సూడకపొయ్యేరు సుబ్బులుఛెటపెట మెటికలు విరిచింది

సీత ఒక్క క్షణం అవాక్కుగా అయింది

ఎటూ తోచలేదు

ఆ తరవాత నెమ్మదిగా తేరుకుంటున్నట్లు అడిగింది

ఒసే సుబ్బులు మీ అయ్యగారిని ఆ సంధ్యంటే చాలా ప్రేమ కదా? ఆవిడ్ని తప్పించి ఇంకెవర్ని ప్రేమించలేదని అసలు మళ్ళీ పెళ్ళి కూడా ఇష్టం లేదని విన్నాను మరి ?

పకపకా నవ్వింది సుబ్బులు

నా తల్లే! నిజంగా సత్తెకాలపు సీతమ్మోరివే! ఎంత అమాయకం పెళ్ళ తల్లి సందెమ్మంటే ఇప్పటికి మా అయ్యకి పానం అయ్య మనసంత ఆ యమ్మదే! కాని



## జీవితం చేజారిందా

ఆ ఆమ్మంటే మోజు సూత్తరిగా మగాడ్ని రెచ్చగొట్టేవిదంగా ఎట్టా ఒళ్ళంతా కనిపించేలా అలంకరించుకొందో

అందుకేకదా మా అమ్మ ఆషమ్మని పెళ్ళి మాట ఎత్తద్దన్నది ఆ యమ్మ శానా తాపత్రయపడినాది పెళ్ళి కోసం కాని మా అయ్య పడనియ్యలేదు ఏదో మీరు దయగల మనిషి కాబట్టి తల్లిలేని ఆ పిల్లల్ని ఆదరించారు మి సేతుల్లో గనక బంతుల్లా వున్నారుగాని ఆ ఆషమ్మ సేతుల్లో అయితేనా? ఈసరికి పానాలు యిడిసేవారు

సుబ్బులు మళ్ళీ మెటికలు విరుస్తూ మూతి తిప్పింది

సీత అన్ని వింటు నిశ్శబ్దంగా వుండిపోయింది

భర్తగా నా నుంచి మీకు సరిఅయిన న్యాయం జరగకపోవచ్చు ఇది నా బలహీనత ఇప్పుడు నాకు కావల్సింది భార్య కాదు నా పిల్లలకి తల్లి కాబట్టి బాగా ఆలోచించుకుని నిర్ణయం తీసుకోండి

ప్రభాకర్ గంభీరమైన మాటలు సీత మనసులో గంట కొట్టినట్లు మారుమ్రోగాయ్

ప్రేమకి సంధ్య

సుఖానికి ఆషారాణి

పిల్లల పెంపకానికి – సీత!

అర్హతనిబట్టి స్థానం!

స్క్రాప్ గొటింట్!

చచ్చిపోయిన భార్యని తప్పించి వేరెవ్వరిని ప్రేమించలేనని గరల్‌ఫ్రెండ్‌తో జల్సాలు చేస్తున్నాడు!

మళ్ళీ పెళ్ళి ఇష్టంలేదు అంటూ నే తనని చేసుకుని తన ఒంటిమీద చెయ్యి వేశాడు!

మగాడు మరి!

ఏమైనా మాట్లాడగలడు

ఏదైనా చెయ్యగలడు

మగబుద్ధి ఎక్కడికి పోతుంది?

పుర్రెతో పుట్టింది పుడకలతో నే పోతుంది ఎన్ని నీతులు వల్లించినా స్త్రీ దగ్గరికి వచ్చేసరికి బుద్ధి గడ్డి మేస్తుంది

రుద్రాక్ష పిల్లి చాంద్రాయణవ్రతం చేసినట్లు నీతులు వల్లించగానే సరిపోతుందా?

ఇవన్నీ ఆడదాన్ని ట్రాప్ చెయ్యటంలో బాగాలు



మరి మన సినిమాలు మాత్రం ఎలా ఏడుస్తున్నాయ్ ?

ప్రతీ కథలో ముగ్గురు హీరోయిన్లు

హీరో మాత్రం ఒక్కడే

తండ్రి కొడుకు మనవడు తాత అన్నింటికి ఒక్కడే హీరో ముసలి కంపు కొడుతూ!

ఇటువంటి చౌకబారు కథలకి ప్రతిఘటనలు ఎప్పుడో

ఇప్పుడు ఆడవాళ్ళు మాత్రం ఎలా వున్నారు?

భర్తపోతే వాళ్ళు పెళ్ళి చేసుకోవటం లేదూ? అనచ్చు ఎవరైనా

చేసుకుంటున్నారు నిజమే కాని ఏం పెళ్ళి అది? ఆమె రెండవ భర్త భార్యని ఏదో షంటుతూనే వుంటాడు నిత్యం కొంపలో అగ్నిహోత్రం!

అలాంటి పెళ్ళి కంటె చావు నయం

ఆషారాణిలా ఫ్రీగా వుండే వాళ్ళకి అసలు పెళ్ళే కాదు

తరతరాల పురుషాధికారానికి స్త్రీ నిస్సహాయతకి ఇంతకంటె నిదర్శనం వేరే ఏం కావాలి?

– స్త్రీని పూజిస్తున్నామంటు సమాజంలో వారి స్థాన మేమిటో తెలియకుండా స్త్రీలను అజ్ఞానంలో వుంచుతున్నారు – అంటాడు ఎం ఎన్ రాయ్

డబ్బు పడేస్తే భార్య అందించే సుఖం బజార్లో కూడా దొరుకుతుంది

కాని –

అమ్మ ప్రేమ మాత్రం అంగట్లో దొరకదు

ప్రేయసిగా పనికి రాని భార్య కాలేని అమ్మను నేను అనుకుంది ఆవేదనగా సీత

అలా ఆలోచిస్తే సీతని గుండెల నిండా దిగులు ఆవరించింది

మనసంతా శూన్యంగా అయిపోయింది

సుబ్బులు వెళ్ళిపొయ్యాక కూడా చాలా సేపు అలాగే ఒంటరిగా చిత్తరువులా కూర్చుండి పోయింది

అసుర సంధ్యా సమయం

ప్రకృతినే కాదు చిక్కని చీకట్లు ఆమె మనసునీ ఆవరిస్తున్నాయి

అవి తొలగేవి కావు

ప్రభాకర్ పెళ్ళి పేరుతో తనని వంచన చేశాడు అతను ఆత్మవంచన చేసుకున్నాడు!

అవును

తన పేదరికం అతని డబ్బుకి బలి అయ్యింది

తన స్త్రీత్వం అతని పురుషాధికారానికి వూడిగం చేస్తూంది

అసలు

ఈ లోకమే అంత

బలవంతుడిదే రాజ్యం

చిన్న చేపను పెద్ద చేప తింటుంది పెద్ద చేపని సొర చేప తింటుంది సొర చేపని తిమింగలం

బలహీనుడి మీద బలవంతుడి ప్రతాపం

మగవాడు బలవంతుడు

స్త్రీ సుకుమారి

విజ్ఞానంతో మానసికంగా ఆమె ఎంత ఎత్తుకి ఎదిగినా శారీరకంగా ఆమె పురుషుడ్ని జయించ లేదు ఇది బలవంతుల రాజ్యం

నీతికి– నిజాయితికి ఇక్కడ విలువ తక్కువ దుర్మార్గానికే విలువ ఎక్కువ

పేదవాడి మీద ధనవంతుడి ప్రతాపం

మేక మీద పులి దాడి

అంతా జంగల్ లా!

సీత మనసంతా హోరు

* * * * * *

సమయం

రాత్రి పది గంటలు కావస్తుంది

నగరంలో చాలా పేరు పొందిన పామిలీ బార్ – కమ్– రెస్టారెంట్

చాలా ఖరీదుగా అందంగా అత్యంత ఆధునికంగా వెలిగి పోతూంది

లోపల

ఒక పెద్ద విశాల మైన హాలు

గుండ్రంగా అమర్చబడిన టేబిల్సు చుట్టూ ఆడా మగా ఆసీనులై వున్నారు

హాలంతా డిమ్ గ లేత నీలం రంగు వెలుగు మబ్బుగా ఆవరించుకుంది

బ్యాక్ గ్రౌండ్ నుంచి మత్తెక్కించే విదేశీ సంగీతం మంద్రస్థాయిలో వినిపిస్తోంది

అక్కడ వున్న వారందరి చేతుల్లోనూ గ్లాసులు వున్నాయి అక్కడ ఆడ-మగ బేధం లేదు

వాతావరణం అతి ఖరీదుగా ఒక విధమైన మత్తుతో నిండి వుంది

ముందుగానే రిజర్వు చేసుకున్న టేబిల్ ముందు ఎదురెదురుగా కూర్చుని వున్నారు ఆషా- ప్రబాకర్ ఇద్దరి చేతుల్లోనూ లేత పసుపు రంగు ద్రవంతో నిండిన పొడవాటి గ్లాసులు

ఆషాకి డ్రింక్ చేసే అలవాటు బాగానే వుంది

అది లేకపోతే ఒకోసారి ఆమెకి నిద్రరాదు

ఆమెకి ఫ్రెండ్స్ సర్కిల్ కూడా ఎక్కువే

వాళ్ళంతా కూడా డబ్బుతో పుట్టి డబ్బులో పెరుగుతూ నవ నాగరికతకి ప్రతినిధులు అనిపిస్తారు

విదేశీ సంస్కారం వాళ్ళ మొఖాల్లో కొట్టచ్చినట్లు కనిపిస్తుంది

సంధ్య పొయ్యాక ఆషారాణి లాంటి కొందరి ఆడపిల్లల్తో ప్రబాకర్ పరిచయం శృతి మించిందనే చెప్పాలి

ఈ రోజు రాత్రంతా తనతో నే గడపాలని ఆషా ప్రభాకర్‌ని అక్కడికి తీసుకు వచ్చింది

ఆమె అలవాటు ప్రకారం బాగానే తీసుకుంది ప్రబాకర్ మంచి కంపెనీ ఇచ్చాడు

ఆషా అంటే కుబుసం విడిచిన కొడె త్రాచు లాంటి ఆడపిల్ల

ఆమె స్నేహం అంటే చాలా మంది యువకులకి క్రేజ్!

కాని ప్రభాకర్ కొరకరాని కొయ్యలా తయారయ్యాడు ఆ విషయం తల్చుకుంటే ఆషా మనసు భగ్గుమంటోంది

కాలేజీ రోజుల్నుంచి అతడి చేత దాసోహం అనిపించు కోవాలని తనెన్ని కలలు కంది?

కాని కుదర లేదు

సంధ్య మరణించాక తిరిగి అతడ్ని ఎలాగైనా తన దారికి తేవాలని అతని భార్యగ ఆధిపత్యం పొందాలని చాలా తాపత్రయం పడింది

కాని ప్రబాకర్ మాట మాత్రం తెల్పకుండా ఊరూ పేరూ లేని ఓ అనామకురాలి మెళ్ళో తాళి కట్టేసరికి ఆమె అహం దెబ్బ తింది

ఎనలేని పెన్నిది తన చేతుల్లోంచి జారి పోయినట్లు కృంగి పోయింది

తనని కాదని అతను ఇంకొక అమ్మాయిని చేసుకున్నాడంటే తనకంటె ఆమె అంత గొప్పదా? అనుకుంది

సీతని చూసేదాక ఆమె ఆరాటం తగ్గలేదు

కాని ఆమెని చూశాక మనసు చల్లగా అయ్యింది

ప్రబాకర్ ఇంట్లో అతడి బార్యగ ఆమె స్థానం ఏమిటో కళ్ళారా చూశాక మండుతున్న మనసుకి గంధం పూత అందినట్లు అయ్యింది

వల లోంచి జారి పోయింది అనుకున్న ఎట్ట తిరిగి పంజరం లోకి వచ్చినట్లు ఆమె మనసు సంబర పడింది

కాని

నెమ్మదిగా డ్రింక్ సిప్ చేస్తూ తల ఎత్తి ప్రభాకర్ మొఖంలోకి చూసింది

ప్రబా! ఇంత హఠాత్తుగా కనీసం నాతో మాట మాత్రం చెప్పకుండా పెళ్ళి చేసుకొన్నావేం?

తల కొద్దిగా అటు ఇటు కదిలించాడు ప్రబాకర్

హఠాత్తుగా కాదు చాలా రోజులుగ ఆలోచించే చేసుకున్నాను

ఊం! అప్పుడు సంధ్యని లవ్ మ్యారేజ్ చేసుకుంటే మేమంతా కొంచెం ఈర్ష్య పడ్డ మాట వాస్తవమే కాని ఇప్పుడు నీ సెలక్షన్ చూస్తుంటే జాలేస్తుంది సానుభూతిగా పెదాలు చప్పరించింది

ప్రభాకర్ కనుబొమలు పైకెత్తాడు

ఎందుకూ? నిబ్బరంగా అడిగాడు

ఎందు కేమిటి ప్రభా! ఆకలేసిందనుకో పంచభక్ష్యాలు లేవని పచ్చగడ్డి తింటామా? ఆ సీత ని బార్యలా కాక పని మ

అంతే!

ఆషా నోటి వాక్యం పూర్తి కానే లేదు

ఢన్ అన్న శబ్దంతో టేబిల్ అదిరింది

ప్రబాకర్ చేతిలో గ్లాసు దానిమీద పడింది

డ్రింకంతా క్లాత్ నిండా ఒలికి గ్లాసు టేబిల్ అంచు నుంచి జారి కింద పడబోతుంటే ఆషా ఒంగి చప్పున పట్టుకుంది

ఆషా! ప్లీజ్ మైండ్ యువర్ టంగ్ , అన్నాడు ఎర్రటి కళ్ళతో వాడిగా ఆమె కేసి చూస్తూ ప్రబాకర్

అప్పటికే తాగిన మైకం బాగా అతని తలకి పట్టింది ఒళ్ళు కొద్దిగా తూలుతూంది

అసలు అతనికి అంత ఎక్కువగా తీసుకునే అలవాటు లేదు

ఎప్పుడైనా కంపెనీ ఫంక్షన్స్‌లో అకేషనల్‌గా కొంచెం లైట్‌గా తీసుకుంటాడు అంతే!

కాని

సంధ్య మరణించాక ఆ వేదన భరించలేక అతడు చాలా కొత్త అలవాట్లు చేసుకొన్నాడు

ఆషా చెయ్యి చాచి మెత్తగా అతని అరచేతిని స్పర్శించింది

ముని వ్రేళ్ళతో నొసలు రాసుకొంటున్న ప్రబాకర్ చిరాగ్గా తల ఎత్తాడు

## మౌనగీతి

పూల గుండెలలోన పొరలు తావి
శిలల లోతులలోన శిల్ప సంగి
వెదురు ఎదలందు వింత వెడద గీతి
కనుల కట్టని కాంక్షగా కదులు చుండు

పోహణించిన యూహ ప్రిదులు కొనగ
తంతు సంతతి లేకయే తరళితమ్ము
తలపు కొసలకు నందక తనరి మ్రోగి
మౌనమొక యోగమై మసలు కొనును


నామ రూపమైన నెరవు జగము
చూడ దలచిన కనులను చిత్కరించు
మౌన మర్మముకాని మూగి చెవులు
పల్కు ప్రాంగణమందు బధిర మౌను

భావ మంబర వీధిలో విహృతింప
రూప మేర్పడ యిదమిద్ధ రూఢి కాక
కక్కటిలు ఎద కింత దిక్కుగా
మౌన గీతికా సాధిష్ట యోగమిచ్చె

–సాంధ్యశ్రీ











## జీవితం చేజారిందా

సారీ ప్రభాకర్! నిన్ను హర్ట్ చెయ్యాలని ఆ మాట అనలేదు మన ఫ్రెండ్స్ అంతా అంటున్నారు ఆ మాటలన్నీ విని విని నేను నీతో అన్నాను అంతేగాని

నిర్లక్ష్యంగా తల ఎగరేశాడు ప్రభాకర్ కటువుగా అన్నాడు

నాకు కావల్సింది భార్య కాదు నా పిల్లలకి తల్లి

విరిసీ విరియని మొగ్గలా ఆషా చిన్నగా నవ్వింది

ఓ కే! పోనీ నీకు భార్య + పిల్లలకి తల్లిగ తగిన ఒక అందమైన అమ్మాయిని చూసి చేసుకోవచ్చుగా! లోకం గొడ్డు పోయిందా!

ఏం? ఇప్పుడు సీతకి ఏమైంది?

చిన్నగా తల అటు ఇటు కదిలించింది

ఏమీ కాలేదు! కాని ఆ అమ్మాయి నీ పక్కన తగదు ప్రభా! నీకు కోపం వచ్చినా ఫరవాలేదు కాని కాకి ముక్కుకి దొండ పండు అంటారే అలా వెక్కిరింపుగా చూసింది

తలెత్తి రెండు నిమిషాల సేపు రెప్ప వెయ్యకుండా ఆషా మొఖంలోకి చూశాడు పరిశీలనగా

భుజాల వరకు కత్తిరించిన జుత్తు

బిగువు దుస్తుల్లో అర్ధనగ్న సౌందర్యం

చేతిలో గ్లాసు

ఇది ఆషా అలంకరణ

ప్రభాకర్ పెదాలపై సన్నటి చిరునవ్వు తొణికింది

ఏంటి అలా నవ్వుతావే? ఎన్నాళ్ళుగానో నేనింతగా తపిస్తున్నానే ఆ సీత మాత్రం నేను తగనా? అని అడుగుతున్నాను

హాయిగా నవ్వాడు ప్రభాకర్

తిరిగి గ్లాసు నింపుకుంటూ!

నీలాంటి అమ్మాయి గరల్ ఫ్రెండ్ అయితేనే బాగుంటుంది ఆషా!

ఊఁ థాంక్స్

ఇద్దరి మధ్య కొద్ది క్షణాలు నిశ్శబ్దం

ప్రభాకర్‌కి ఆమె అంటే కొంచెం ఆప్యాయత కొండంత సానుభూతి వుంది

తల్లిని మరపిస్తూ తన పిల్లల్ని అపురూపంగా చూస్తున్న ఆమె అతని హృదయంలో ఇప్పుడిప్పుడే చోటు చేసుకుంటోంది

కాని అవి పైకి ప్రకటించి ఆమెకి లోకువ కావటం ఇష్టం లేదు

అందుకే ఆమెపై ఏర్పడిన కించిత్ మమకారాన్ని మనసుకి మాత్రమే పరిమితం చేసి తెచ్చి పెట్టుకున్న గాంభీర్యంతో ఆమెని దూరంలో వుంచేస్తున్నాడు

పెళ్ళి చేసుకున్న భార్య అన్న మనిషి ఇంట దగ్గర వున్నా ఆషా లాంటి అమ్మాయిల స్నేహం తప్పనిసరి అయ్యింది

బేరర్ వచ్చి బిల్ ట్రేలో వేసి వెళ్ళాడు

నూట అరవై దాకా అయ్యింది

ప్రభాకర్ పర్సు తెరిచి బిల్ చెల్లించాడు

గ్లాసులు పక్కకి తోసి నెమ్మదిగా కుర్చీలోంచి లేచింది ఆషా!

మత్తుతో ఆమె శరీరం తూలుతోంది

కంటి చివరలు వుబ్బి ఎర్రగా కెంపుల్లా మెరుస్తున్నాయి

ప్రభాకర్ చేతి ఆసరాతో ఎలాగో బయటికి వచ్చి కారులో కూర్చుంది

ఆషారాణి ఒక పెద్ద కెమికల్ కంపెనీలో పి ఏ గా పని చేస్తుంది

స్వంత బంగ్లా అమర్చుకొని ఒంటరిగా వుంటుంది బాగా ఫ్రీ- బర్డ్

ఆమె బ్యాక్ గ్రౌండ్ గురించి ఫామిలీ గురించి చాలా కథలు ప్రచారంలో వున్నాయి

పావు గంటలో కారు ఆమె బంగళా ముందు ఆగింది (ఇంకా ఉంది)

వంటిల్లు ఉంది అందుచేత ముందు రాదని. బాబుని తీసుకెళ్తాను తర్వాత మీరు రావొచ్చు అన్నాడు ఆనంద్

ఆ మాట ముందే చెప్పలేక పోయావురా బాబూ? అందరం వెళ్ళిపోవడమేమోననుకొని సామానంతా సర్దేసాం ఇప్పుడు చూడు మూటగట్టినవి విప్పు సర్దుకోవాలి అంది శ్యామలమ్మ

అక్కర్లేదమ్మా! ఈ ఇల్లు ఖాళీ చేసేస్తున్నాం అక్కడ, ఇక్కడ ఇంటికి అద్దె ఇవ్వాలంటే నా జీతం ఇళ్ళ అద్దెకే వస్తుంది

మరి . మేం

మన తాటాకింట్లో ఉండొచ్చు కదా! వారం క్రితం ఖాళీ చేసేరని ఉత్తరం రాసారుగా నాన్నగారు. "

'వాళ్ళు ఖాళీ చేసింది ఇల్లు అక్కడ కూడా కారిపోతుందని, వెనుక వైపు గోడ పడిపోయేలా ఉందని' 'ఆ ఇంట్లో ఎలా ఉండమంటావురా మమ్మల్ని?" అని అనాలనుకున్న శ్యామలమ్మ ఎందుకో ఆ మాట అనలేకపోయింది....

అప్పటికే ఆమె తల్లి మనసు బాధతో గిలగిలలాడి పోవడం మొదలు పెట్టింది. .

భార్య, కొడుకుతో హైదరాబాదు వెళ్ళిపోయాక ఆనంద్ నుండి ప్రతివారం ఒక ఉత్తరం వస్తుండేది ముందు అయిదారు ఉత్తరాల్లో ఇల్లు ఇంకా దొరకలేదని, ప్రతిరోజూ సిటీ అంతా తిరుగుతూ ప్రయత్నిస్తున్నానని, దొరికిన వెంటనే వచ్చి మిమ్మల్ని తీసుకెళ్తానని వ్రాసేవాడు ఆ తర్వాత వచ్చిన ఉత్తరాల్లో క్షేమ సమాచారాలు వ్రాసేవాడే గాని ఇంటి గురించి, తల్లిదండ్రుల్ని తీసుకెళ్ళడం గురించి ఏమీ వ్రాసేవాడు కాదు

ప్రతి నెలా మూడు నాలుగు తారీఖుల్లో రెండు వందలు మాత్రం పంపించేవాడు అప్పుడప్పుడూ నూటయాభై పంపించేవాడు

అబ్బాయి నుండి ఉత్తరాలు, మనియార్డర్లు వస్తున్నాయి గానీ వాటిలో మనల్ని తీసుకు వెళ్ళే వైనం ఏమీ ఉండడం లేదేమిటండీ? ఒకసారి భర్తను అమాయకంగా అడిగింది శ్యామలమ్మ

రఘురామయ్యగారు ఆ మాటకు బావగర్భితంగా నవ్వుతూ ఎచ్చిదానా! రెక్కలొచ్చిన పక్షి తనొక్కర్తే తన యీడు వాళ్ళతో కలిసి ఎగిరిపోతుంది గాని తల్లిదండ్రుల్ని రమ్మంటుందా? తీసుకెళ్తుందా? అని అన్నారాయన

అదేమిటండి అలా అంటారు?

అవును శ్యామలా! నాకు అలాగే అన్పిస్తుంది పెంచి పెద్ద చేయడం పెద్దవాళ్ళ బాధ్యత పెరిగి ప్రయోజకులై పెంచిన వాళ్ళను చూడ్డం చిన్నవాళ్ళ బాధ్యత. చిన్నవాళ్ళు తమ బాధ్యతను విస్మరిస్తే బాధపడడం, ఆ బాధను గుండెలోనే దాచుకోవడం తప్ప అడిగే హక్కు పెద్ద వాళ్ళకి ఎక్కడుంది?

సరిగ్గా అదేమాట ఓ మూడు నెలల క్రితం ఆనంద్ ఆఫీసు పని మీద వచ్చినప్పుడు అన్నాడు తల్లితో

ఎల్లల్ని కన్న తర్వాత పెంచడం కన్న ఆ తల్లిదండ్రుల బాధ్యత పెరిగి పెద్దయిన తర్వాత తల్లిదండ్రులను చూడడం ఎల్లల బాధ్యత ఆ విషయం నాకు తెలుసు బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం వేరు, సక్రమంగా నిర్వర్తించడం లేదని అనుకోవడం వేరు నేను మాత్రం నా బాధ్యతను సక్రమంగానే నిర్వర్తిస్తున్నానని అనుకుంటున్నాను .

రెండొందలు పంపడమే నువ్వు నిర్వర్తిస్తున్న బాధ్యతరా! కాని ముసలి వయసులో తల్లిదండ్రులకు పిల్లల తోడు, నీడ, ఆదరణ కావాలిరా! వాటిని సమకూర్చడం నీ బాధ్యత కాదా?

మీ గురించే మీరు ఆలోచిస్తున్నారు గానీ, నా భార్యా పిల్లల బాధ్యత కూడా నాదేనని మీరు ఆలోచించడం లేదు

"నీ భార్యాపిల్లల్ని చూడొద్దని ఎవరంటార్రా? నువ్వు చూడకపోతే వాళ్ళను ఎవరు చూస్తార్రా? ఎల్లల్ని పెద్ద చేయాల్సిన బాధ్యత పెద్దవాళ్ళదే! కాబట్టే మీ నాన్నగారు నీ గురించి అంత కష్టపడేవారు బాబూ! కాని . శ్యామలమ్మ ఇంకా ఏదో అనబోయింది కాని ఆనంద్ మధ్యలోనే అందుకున్నాడు .

అవునవును నాన్నగారు నా గురించే కష్టపడ్డారు ! తన బంధువుల్ని, నీ బంధువుల్ని చూసి చూసి ఇల్లు గుల్ల చేసార్లు అందరితో పాటూ నన్నూ చూసారు కాని. ఆ అందరూ మీకు ఇప్పుడేమైనా సాయం చేస్తున్నారా?

వాళ్ళు చూస్తారని మేం ఎప్పుడూ అనుకోలేదురా ఈ రోజు వాళ్ళ సాయాన్ని ఆశించడానికి నింటినే కడుపు నిండే నీ మాటలు ఏమై పోయాయిరా ? నీ మాటలు నా కడుపును



కొసేసు_న్నాయి  బయటకి వెళ్ళారు కాబట్టి సరిపోయింది. నాన్నగారు ఈ మాటలు వింటె ఏమై పోతారో తెలుసా?

అమ్మా! మీ మీద ప్రేమ లేకపోతే అక్కడ్నుండి అటే వెళ్ళిపోయేవాడ్ని . ఇలా వచ్చిఉండేవాడ్ని కాదు  వచ్చిన వాడితో బాధ కలిగించే మాటలు మాట్లాడకమ్మా! అక్కడింకా ఇల్లు దొరకలేదు ధొరికుంటే మీరు కూడా మాతో నే ఉండేవాళ్ళు . అప్పుడు ఈ సమస్య, ఇలాంటి మాటలు వచ్చి ఉండేవి కాదు  అని విసుక్కున్నాడు అనంద్

ఆ తర్వాత అనంద్ దగ్గర్నుండి ఒకటి అరా తప్ప తరచుగా ఉత్తరాలు రాలేదు

ఒకసారి 'రాజు' వచ్చాడు  రాజు అనంద్‌తో కలసి చదువుకున్నాడు  ఇద్దరూ మంచి స్నేహంగా ఉండేవారు  పరీక్షల్లో ఆనంద్, రాజు కలసి చదువుకునే వారు  శ్యామలమ్మ, రఘురామయ్య గారితో కూడా చనువుగా మాట్లాడేవాడు

ఎక్కడ చేస్తున్నావు బాబూ? అని అడిగింది శ్యామలమ్మ రాజుని

ఏపీయార్స్‌లో నండి

నీకు ట్రాన్స్‌పర్లుండవా బాబూ?

ఉండవండి

ఇక్కడున్నామని ఎలా తెల్సింది బాబూ? మీ వాళ్లందరూ బాగున్నారా?

బాగానే ఉన్నారండి  ఆ ప్రక్క వీధిలో పనుండి వచ్చాను  ఆ మధ్య నేను హైదరాబాదు వెళ్లి ఆనంద్‌ని కలిసాను  అప్పుడు చెప్పాడు వాడు మీరు ఈ ఇంట్లో ఉంటున్నారని  ఎలాగూ ఇంతవరకూ వచ్చాను కదా చూసిపోదాం అని వచ్చాను  అయినా మీరు ఇక్కడెందుకండీ ఉండడం, వాడితో పాటే హైదరాబాదులో ఉండొచ్చుగా? అన్నాడు రాజు

'బాగానే ఉండేది బాబూ! అక్కడ ఇళ్లు దొరకడం కష్టమట కదు నాయనా? మా అందరికీ సరిపోయే ఇల్లు దొరికింతర్వాత వచ్చి తీసుకెళ్తాను అన్నాడు  ప్రతి నెలా మాకు కొంత పంపిస్తున్నాడు . కొడుకు, కోడలితో కలసి ఉండాలని నాకూ మీ నాన్న గారికి ఎంతో ఇదిగా ఉంది కానీ ఆ భగవంతుడు మమ్మల్ని ఎప్పుడు కరుణిస్తాడో? నీలా ట్రాన్స్‌ఫర్లు లేని ఉద్యోగం వచ్చినా బాగుండేది వాడికి  ఆ మధ్య ఆఫీసు పనిమీద ఈ ఊరొచ్చి ఇలా వచ్చాడు  అప్పుడు నాకు , వాడికి మాటా మాటా వచ్చింది  ఇల్లు దొరక్క వాడు కూడా నానాయాతన పడుతున్నాడులా ఉంది  నా మాటలకు విసుక్కున్నాడు  అని చెప్పింది శ్యామలమ్మ

రాజు కాసేపు ఏమీ మాట్లాడలేదు

వెళ్ళొస్తానని చెప్పి లేచి నిలబడ్డాడు  వెళ్ళబోయిన వాడల్లా ఆగి

"ఏమండీ? చెప్పకుండా వెళ్ళి పోదామనుకున్నాను గానీ ఎందుకో చెప్పకుండా ఆగలేకపోతున్నాను ఆనంద్ నాకు అప్పుడప్పుడూ ఉత్తరాలు వ్రాస్తుంటాడు .. ఓ వారం క్రితం నేను

# కొత్త జీవితం

హైదరాబాదు ఆఫీసు పని మీద వెళ్ళి ఎలాగూ ఇక్కడే ఉన్నాడు కదా అని ఇల్లు వెతుక్కొని ఆనంద్ దగ్గరకు వెళ్ళాను  'ఇప్పుడు వాడు ఉంటున్న ఇల్లు పెద్దదే' మరో నలుగురున్నా ఆ ఇల్లు సరిపోతుంది  మీ గురించి వాడిని అడిగితే 'ఊరూరా మేం తిరగలేం. ఇక్కడే మన తాటాకింట్లో ఉంటాం' అని మీరన్నారని చెప్పాడు నాతో  వాడికి ఈమధ్యనే ప్రమోషన్ వచ్చిందట  హెడ్డాఫీస్‌లో అయితే రిస్క్ లేకుండా హాయిగా ఉంటుందని, పైగా ప్రమోషన్ల సమయంలో ట్రై చెసుకోడానికి ఏలుంటుందని చెప్పి పెద్ద పెద్ద వాళ్ళను పట్టుకొని ట్రై చేసుకొని ఇక్కడనుండి కావాలనే ట్రాన్స్‌ఫర్ తెప్పించుకున్నాడట  వాడు చెప్పినవి, మీరు చెప్పినవి పొంతన కుదరక పోవడం వల్ల నాకు అనుమానం వచ్చింది , అయినా చెప్పకుండా వెళ్ళిపోదాం అనుకున్నాను గానీ ఎందుకో అలా చేయలేక పోయాను  ఈ విషయాలన్నీ చెప్పి మిమ్మల్ని బాధ పెట్టాను. క్షమించండి  అని అన్నాడు రాజు..

నవమాసాలూ మోసి, పిల్లల అలనా పాలనా చూడ్డం కోసం వాళ్ళకి జన్మనిచ్చిన ప్రతిసారి మృత్యువుతో పోరాడి గెలిచి వచ్చి, పెంచి, తడబడుతున్న అడుగులకు నడక నేర్పి, మాటనేర్పి, పెద్ద చేసి, ప్రయోజకుల్ని చేసి తర్వాత నడవలేని వయసులో చేయూతనిచ్చి నడిపిస్తారని ఆశపడే తల్లిదండ్రులికి చివరికి పిల్లలు చేయూత నివ్వకుండా చి కొడుతుంటే ఆ తల్లిదండ్రులు ఎలా మనగలరు? ఎలా నడవ గలరు? ఎలా నవ్వగలరు? ఏమని ఏడవ గలరు?

వాడిలో ఈ మార్పు ఎందుకొచ్చింది? ఎలా వచ్చింది?

ఆ ప్రశ్నలకు తనలో తనే పిచ్చిగా నవ్వుకుంది శ్యామలమ్మ .

పిందె పెరిగి కాయై, పండై రాలిపోయిందా? మెదడు పెరిగి, వికసించి వెర్రిదై పోయిందా? ఏమో!?

రాజు వెళ్ళి పోయాక శ్యామలమ్మ ఏకధాటిగా కన్నీరు కార్చిందే గానీ భర్తకు ఏమీ చెప్పలేదు

రోజూ లైబ్రరీకి వెళ్ళి మరలా భోజనం సమయానికి వచ్చే భర్త ఆ రోజు వాలు కుర్చీలో కూర్చొని మౌనంగా ఉండడం శ్యామలమ్మలో ఆశ్చర్యాన్ని అనుమానాన్ని కలిగించింది

ఇవాళ అలా ఉన్నారేమిటండీ? లైబ్రరీకి వెళ్ళలేదు శెలవా? అని అడిగింది

రఘురామయ్య గారు తలెత్తి బార్య కళ్ళల్లోకి సూటిగా చూసారు  అతని కళ్ళల్లో ఉన్న బావాన్ని చదవలేక పోయింది శ్యామలమ్మ .

'శెలవు కాదు శ్యామలా! ఉంది  కాని నేనే వెళ్ళలేదు" అన్నారు

శ్యామలమ్మ వంట గదిలోకి వెళ్ళబోయింది గానీ "శ్యామలా!' అని భర్త ఎలవడంతో వెనక్కి తిరిగి చూసింది

శ్యామలా! నీకి విషయం తెలుసా?

ఏమిటండి?

'అదే, మన ఆనంద్‌బాబు ఈ ఊరు వచ్చాడట ఆఫీసు పని మీద

ఎప్పుడండి?

మొన్న క్రిందటసారి వచ్చినప్పుడు మనల్ని చూసేందుకు వచ్చాడు  ఈసారి అటె వెళ్లిపోయాడట  క్రిందటిసారి వచ్చినప్పుడు నేనేమి అనలేదుకదూ వాడిని? నువ్వుగాని ఏమైనా అన్నావా?

వాడొచ్చాడని ఎవరు చెప్పారు మీకు?

ఉదయం బజార్లో రంగనాధం కన్పించి చెప్పాడు  వాళ్లబ్బాయికి కన్పించాడట  రైల్వే స్టేషన్లో  నిన్న గొదావరికి వెళ్ళిపోయాడట

శ్యామలమ్మ బారంగా నిట్టూర్చింది

వాడి ఉద్దేశం ఏమిటో, ఎందుకు వాడిలా ప్రవర్తిస్తున్నాడో నాకు అర్ధంకావడం లేదు  నీకు చెప్పలేక పోతున్నాను గానీ అప్పుడప్పుడూ నేనెంత, బాధపడుతున్నానో తెలుసా? మొన్న వచ్చినప్పుడు వాడ్ని గమనించావా? అదోలా ఉన్నాడు, ఏ విషయమూ వివరంగా మాట్లాడలేదు  తప్ప దన్నట్లు, తప్పించుకోవాలన్నట్లుగా ఉన్నాడు వీలైనంత తక్కువ మాట్లాడి వెళ్ళిపోయాడు ఇంక ఇప్పుడు రావడం కూడా మానేసాడు  బాధగా అన్నారు రఘురామయ్యగారు

నేను కూడా వాడిని ఏమి అనలేదు పోన్లెండి, వాడికేం కష్టాలున్నాయో, వాడిని అలాగే ఉండనీయండి ఈ విషయం గురించి మీరు ఎక్కువగా ఆలోచించి మనసు పాడుచేసుకోకండి అని శ్యామలమ్మ వంటగదిలోకి వెళ్లిపోయింది

అప్పటినుండీ రఘురామయ్యగారు అదోలా ఉంటున్నారు. కొడుకు గురించి ఏవేవో మాట్లాడుతున్నారు, బాదపడుతున్నారు  అప్పుడప్పుడూ కన్నీళ్ళు పెట్టుకుంటున్నారు

తన సంసార జీవితంలో శ్యామలమ్మ ఎప్పుడూ బర్త కోపాన్ని, రోషాన్నే చూసిందిగాని అతని కళ్ళల్లో కన్నీళ్ళను ఎప్పుడూ చూడలేదు  అతని వైపు వాళ్ళకో, ఆమె తరపు వాళ్ళకో ఎప్పుడూ ఏదో విదంగా సాయపడుతూ, అప్పులు చుట్టు వైపులా వున్నా, ఎంత డబ్బు తెచ్చినా చాలకపోయినా ధైర్యంగా ఉండడమే చూసింది గానీ ఇలా డీలాపడిపోవడం ఎప్పుడూ చూడలేదామె

ఒక రోజు  'శ్యామలా! ఇంట్లో బియ్యం ఉన్నాయా? అని అడిగారు రఘురామయ్యగారు

శ్యామలమ్మ తల వంచుకుని లేవన్నట్లుగా తలూపింది

ఏవేం లేవో చెప్పు షావుకార్ని అరువు అడిగి తీసుకొస్తాను

ఏవండీ! ఒక్కసారి

భృకుటి ముడిచి 'ఏమిటన్నట్లు'గా బార్య వైపు చూసారు

ఒక్కసారి అబ్బాయి దగ్గరకు వెళ్లొద్దామా?' అని'

భయంగానే అడిగింది శ్యామలమ్మ

ఎందుకు శ్యామలా? ఇన్నాళ్ళైనా రమ్మనని వాడింటికి మనం వెళ్ళడం ఎందుకు? మనకి వాడు ఆధారం కాలేకపోయాడు కాదని నాకు తెలిసిపోయింది!

'పోనీ ఒక్కసారి వెళ్ళి అడుగుదా మండి '

అంటే వాడింటి ముందు నిల్చొని అడుక్కుందామా?'

'తల్లిదండ్రులం అడుక్కోవడం ఎలా అవుతుందండి?'

జరుగుతున్నవాడు అడుగుతాడు జరగని వాడు అడిగితే అడుక్కుంటున్నాడు అని అంటారు

ఈ అనడంలో బంధాలు, రక్తసంబందాలు ఇవేమి పరిగణింపబడవు ఇంక ఆ ఆలోచన పెట్టుకోకు శ్యామలా! నేనున్నంత కాలం, నీకేం ఫర్వాలేదన్న నమ్మకం నీకుంటే నువ్వా ఆలోచన మానెయ్

ఆ తర్వాత శ్యామలమ్మ ఏమి మాట్లాడలేదు కాని ఆమెను కొడుకు గురించిన, భర్తను గురించిన ఆలోచనలు తేనెటీగల్లా ముసురు కుంటున్నాయి

ఆయనకు తను వాడి గురించి ఏమి చెప్పలేదు ఆయనకు అవన్నీ చెప్పేసి ఉంటే ఇంకెంతలా బాధపడేవారో? చెప్పకుండా నేను మంచి పనే చేసాను! అయినా ఆయన వాడి గురించి వాడి మనసును పసిగట్టేసి నట్టున్నారు

అలా భర్త గురించి ఏవేవో అనుకుంది శ్యామలమ్మ ఈ మధ్య రఘురామయ్య గారిలో రోజు రోజుకి ఏదో మార్పొస్తుంది దిగులుగా ఉన్నా అతని ముఖంలో ఏదో తెగువ కన్పిస్తుంది ఎక్కడెక్కడికో వెళుతున్నారు ఎప్పుడో వస్తున్నారు అలసిపోయినట్టుగా ఉంటున్నారు తింటున్నంత సేపూ ఏవో ఆలోచనల్లో పడిపోయినట్టుగా ఉంటున్నారు ఏదో తిన్నాననిపించి లేచిపోతున్నారు

ఎక్కడో ఉరుము ఉరిమింది!

ఉలిక్కిపడి శ్యామలమ్మ ఈ లోకంలోకి వచ్చింది నెమ్మదిగా లేచి గుమ్మం ధగ్గరకు వచ్చి వంగొని బయటికి చూసింది

వర్షం ఇంకా పడుతూనే ఉంది

చూరు నీరు దారలా కారుతుంది

నెమ్మదిగా అక్కడే గుమ్మం దగ్గర చతికిలబడి పోయింది శ్యామలమ్మ

మళ్ళీ ఆలోచనలు

ముసురుతున్న ఆలోచనలను బలవంతంగా ప్రక్కకు నెడుతున్నా ఆలోచనలు ఆమె మెదడును దొలిచెయ్యక మానడంలేదు

ఏమిటో ఈ జీవితం? పుట్టడం, పెరగడం, ముసలివాళ్ళం కావడం ఎప్పుడూ ఆదారం కోసం ప్రాకులాడ్డమేనా జీవితం అంటే?

ఏవేవో అలా ఆలోచిస్తున్న శ్యామలమ్మ శ్యామలా! అన్న పిలుపు విని బయటికి చూసి గబుక్కున లేచి లోపలకు వెళ్ళి చెంబులో నీళ్ళు పట్టుకొని వచ్చింది

కాళ్ళు కడుక్కుని గొడుగు మూసేసి లోపలకు వచ్చి గొడుగును ఓ మూల పెట్టారు రఘురామయ్యగారు పై తువాలుతో ముఖం తుడుచుకొని దాన్ని దండే మిద వేసి అలసిపోయినట్టుగా నిట్టూర్చి వాలుకుర్చిలో కూలబడ్డారు

గుమ్మం దగ్గర నిలబడ్డ శ్యామలమ్మ ఎక్కడికి వెళ్లారండి? అని అడిగింది భర్తను

చెప్తాను గానీ, ఈ ఒక్క రోజు బాగా ఆకలి వేస్తుంది ముందు వడ్డించు అన్నారు

రఘురామయ్యగారు మౌనంగా ఉన్నా అతని ముఖంలో క్రొత్తగా ఏదో ప్రశాంతత కన్పించింది శ్యామలమ్మకు

భోజనం చేయడం ముగించేస చేయి తుడుచుకుంటూ వాలు కుర్చిలో కూర్చుంటుంటె పోస్టుమాన్ వచ్చాడు 'మనియార్డర్' అంటూ

రఘురామయ్యగారు బయటికి వెళ్ళి ఒక నిముషంలో లోపలకు వచ్చేసారు

అబ్బాయి ఎంత పంపాడండి?

ఏమో శ్యామలా, నే చూడ్లేదు

రఘురామయ్యగారి ఆ సమాదానం శ్యామలమ్మకు ఏమీ అర్థంకాక అదేమిటండి? అని అడిగింది

మనియార్డరు నేను తీసుకోలేదు వెనక్కి పంపేయమని చెప్పాను

శ్యామలమ్మ తెల్లముఖం వేసింది.

ఏం శ్యామలా? అలా అయిపోయావ్?

అబ్బే ఏం లేదండి! తడబడుతూ అంది శ్యామలమ్మ

రఘురామయ్యగారు వాలు కుర్చిలో కూర్చొని 'శ్యామలా! వాడు పంపుతున్నది మనకేమైనా సరిపోతుందంటావా? అని అడిగారు

ఆ కుర్చి దగ్గరే చాపమిద కూర్చున్న శ్యామలమ్మ సమాదానంగాఏమీ చెప్పలేదు


చెప్పు శ్యామలా! నా సంపాదన, నా ఖర్చు నీకు తెలుసు డబ్బుకెందుకో నేనెప్పుడూ విలువనివ్వలేదు వాడు పంపుతున్నది చూస్తుంటే నాకు నవ్వాలో ఏడ్వాలో అర్థంకావడం లేదు

అప్పుడు చెప్తే మాత్రం వినేవారా? ఎవరో బాగుండలేదని చెప్ప అందరి కష్టాలోకి దూకి సాయం చేయనక్కర్లేదని ఎన్నోసార్లు అన్నాను నా వారైనా మి వారైనా ఈ రోజు మన వాళ్ళయ్యారా?

'మన వాడే మనవాడు కాకపోతున్నప్పుడు నీ వాళ్ళు, నా వాళ్ళు మనవాళ్ళు అవుతారా శ్యామలా! మనం వ్రాస్తున్న ఉత్తరాలకు సమాదానం వ్రాయకపోయినా మనియార్డరు మాత్రం మరిచిపోకుండా పంపుతున్నాడు కని పెంచిన ఋణం తీర్చుకుంటున్నాడు అదైనా ఎంత కష్టపడి పంపుతున్నాడో? అందుకే వాడికి భారం కాకూడదన్న ఉద్దేశంతో మనియార్డరును త్రిప్ప పంపేసాను "

ఎంతైనా వాడికి మనం తల్లిదండ్రులమండి, వాడు బాధపడతాడు మీరు చేసినపనికి

లేదు శ్యామలా! వాడు బాదపడడు బాదపడే వాడే అయితే సరిపోవడం లేదు, కాస్త ఎక్కువ పంపు అని వ్రాసినప్పుడు ఇది పంపడానికే నేను బాధపడాల్సొస్తుంది, సరిపుచ్చుకొండి అని






# ఈ వేమన పద్యాలు




ధార్మికునకుగాని ధర్మంబు దెలియదు
కష్టజీవి మేలు గానబోడు
నీరు చొరకలోతు నీయాన తెలియదు
విశ్వదాభిరామ వినురవేమ

అప్పుడు వాడు ఉత్తరం వ్రాస ఉండేవాడు కాదు వాడి దగ్గరకు తసుకెళ్తాను అని చెప్పినవాడు ఆ విషయాన్నే పూర్తిగా మరిచిపోయి ఉంటడు మనం ఎక్కడ వాడి దగ్గరకు చేరిపోతామోననే కదా అన్నేస అబద్ధాలు ఆడేడు ...? ఊళ్లో వచ్చి మన దగ్గరకు రాకుండా వెళ్లిపోయాడంటే. ఇంకా వాడి మిద నీకు నమ్మకం, ఆశ ఉన్నాయా శ్యామలా!"

"పొన్లెండి, బాధపడకండి మనకి మాత్రంవాడు కాక ఇంకెవరున్నారు?

నేను బాదపడ్డంలేదు శ్యామలా! వాడికి ఇష్టంలేదో, కష్టమో మనకు సరిగ్గా తెలియనప్పుడు వాడిని అనుకోవడం తప్పు బాదపడివాడు

## కొత్త జీవితం

పంపేదాన్ని వాడికే మిగిలిస్తే వాడికైనా కాస్త బాధ తగ్గుతుందని అలా చేసాను ..."

"మరి .

"మనం ఎలా బ్రతుకుతాం అని కదూ ని అనుమానం? నా చదువైపోయాక ఉద్యోగం వచ్చింది

ఆతర్వాతే నిన్ను నేను చేసుకున్నాను అంటె వయస్సొచ్చినా భార్యను పెంచగలిగే సమర్ధత వచ్చినప్పుడే నిన్ను పెళ్లిచేసుకున్నాను అవునా శ్యామలా?'

అవునన్నట్లు తల వుపింది శ్యామలమ్మ

వాళ్ళ లెక్కల్లోని వయసు వచ్చేసిందని గవర్నమెంటు నన్ను రిటైర్ చేసింది కాని నా లెక్కల్లో శక్తి పూర్తిగా సన్నగిల్లి పోలేదుగా? నా మెదడులో ఆలోచనలు ఆవిరై పోలేదుగా? నా శరీరంలో, నా ఆలోచనల్లో ముప్పై అయిదేళ్ళ కార్మికుడున్నాడు వాడికున్నశక్తి అనంతం! ఆ శక్తికి మనల్ని పోషించే సామర్థ్యం ఉండదంటావా?

అంటె మిరనేది

ఏవుంది శ్యామలా కొడుకంటూ ఉన్నాడనే కదా మనం వాడు చూస్తాడని దైర్యపడ్డాం మరి ఆ కొడుకులు లేనివాళ్ళు ఎందరు లేరుఈ లోకంలో? వాళ్ళందరూ బ్రతకడంలేదా?

సంపాదించిన సొమ్మైనా ఉండాలి కనిపెంచిన బిడ్డలైనా ఉండాలి అంటారు అందుకే

ఆ రెండూ మనక లేవని అనుకున్నా నాలో దైర్యం ఉంది శ్యామలా! కన్నబిడ్డల్ని పెంచే బాధ్యత తీసుకున్నావాళ్ళు తప్పకుండా చూస్తారనివాళ్ల మిద ఆదారపడే స్థితి ఏ తల్లిదండ్రులూ తెచ్చుకోగూడదని అన్పిస్తుంది నాకప్పుడు చూసే కొడుకులుంటే అదృష్టమే! కాని వాళ్ళు చూడకపోతే ? అందుకేవాడు చూస్తాడన్న ఆశ ఆలోచన మానేసి ప్రయత్నించాను న్యాప్రయత్నం నా అనుబవం మనం దర్జాగా బ్రతగ్గలిగే ఉద్యోగం తెచ్చిపెట్టింది

ఉద్యోగమా?

అవును శ్యామలా ఉద్యోగమే ఎ బి స పాబ్రికేషన్స్‌లో చిన్నదో పెద్దదో న బలవంతం మిద మిగిలిన ఈ గూడు ఉంది ఈ ఉద్యోగం ఉంది మనకింక బెంగ ఎందుకు శ్యామలా? ఒకరు చూడాల్సిన అవసరం మనకింక లేదు ఒకప్పుడు ఉద్యోగం వచ్చాక పెళ్లి చేసుకుని నతో జీవితాన్ని ప్రారంభించాను మళ్లి ఇప్పుడు ఉద్యోగం సంపాదించుకొని నతో మరో కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నాను ఈ క్రొత్తసంసార రథానికి సారధివి నవే శ్యామలా! అని రఘురామయ్యగారు లాల్చి జేబులోంచి కొన్ని నోట్లను తసి శ్యామలమ్మ చేతిలో ఉంచారు

చేతిలో రెప రెపలాడుతున్న నోట్లను, భర్తను మార్చి మార్చి చూసింది శ్యామలమ్మ

'అద్వాన్సిచ్చారు జీతం అరొందలు .'

"మి దగ్గరే ఉంచండి అని తిరిగిచ్చేయబోయింది శ్యామలమ్మ

"వద్దు శ్యామలా! వాటిని న దగ్గరే ఉంచు .. చెప్పానుగా సారథివి నవే అని!' అని శ్యామలమ్మ చేయిని పట్టుకుని ప్రేమగా నొక్కారు రఘురామయ్యగారు

శ్యామలమ్మ కనుకొలకుల్లో చేరిన కన్నీరు నిశ్శబ్దంగా జారిపోయింది .. భర్త చేయిని తలక్రింద పెట్టుకుని అతని ఒడిలో తలపెట్టి తృప్తిగా నిట్టూర్చింది శ్యామలమ్మ రఘురామయ్యగారు ఆమె తలను ప్రేమగా నిమిరారు

వాన పూర్తిగా వెలసిపోయింది! □




సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు
మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే తెలుపు


హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

# "నాకు నచ్చిన వ్యక్తి"


# ఆంధ్ర సచిత్ర వారపత్రిక


## వ్యాస రచన పోటీ

మొదటి బహుమతి :
పోర్టబుల్ బ్లాక్ అండ్ వైట్ టి.వి.




రెండవ బహుమతి
మిక్సర్





మూడవ బహుమతి :
పెద్ద సూట్‌కేస్

ప్రత్యేక బహుమతులు 3
హెచ్.ఎం.టి. చేతి గడియారాలు



## నిబంధనలు

1 ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చు ఆంధ్రపత్రిక సంస్థలోని ఉద్యోగులు, వారి బంధువులు ఈ పోటీలో పాల్గొనరాదు

2 వ్యాసంలో మీకునచ్చిన వ్యక్తిగా ఇప్పుడు జీవించి ఉన్న వారిలో ఎవరినైనా పేర్కొనవచ్చు.

3 వ్యాసం ఒక అరఠావు (సుమారుగా 17x29 సెం మి) మించరాదు కాగితానికి ఒకవైపే సిరా లేదా బాల్‌పెన్‌తో రాయాలి

4 ఈ పేజీలలో ఇచ్చిన ప్రశ్నావళి, కూపన్‌లని పూర్తి చేసి వ్యాసంతో పాటు విధిగా పంపాలి వ్యాసం రాయనివారు కూడా ప్రశ్నావళి పూర్తిచేసి పంపవచ్చు

5 పోటీకి పంపిన వ్యాసాలని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపటం సాధ్యంకాదు కాబట్టి వాటితో పాటు స్వంత చిరునామాకల, స్టాంపులు అంటించిన కవర్లు జతపరచవద్దని కోరుతున్నాము

6 గడువుతేదీ 31–5–1986 ఆ తర్వాత అందిన వ్యాసాలు పరిశీలింపబడవు.

7 ఈ పోటీలో తుది నిర్ణయం సంపాదకునిదే పోటీలో పాల్గొనే వారంతా దానికి బద్ధులై ఉండాలి దీని విషయమయి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు

8 పోటీకి పంపే వ్యాసాలని సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధినగరం, విజయవాడ-520003 అన్న చిరునామాకి పంపాలి కవరుమీద "నాకు నచ్చిన వ్యక్తి వ్యాసరచన పోటీకి" అని స్పష్టంగా రాయాలి

పాఠకులందరూ ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొని దీనిని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము

–సంపాదకుడు

# ప్రశ్నావళి

ముగింపు తేదీ : 31-5-1986

1 నాకు ఎక్కువ నచ్చిన శీర్షిక ______________

| | | | | |
|---|---|---|---|---|
| 2. కథలు | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 3. సీరియల్ నవలలు | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 4. సినిమా శీర్షిక | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 5. న్యూఢిల్లీ లేఖ | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 6. హైదరాబాద్ నోట్‌బుక్ | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 7. బొమ్మల కథ | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 8. వారఫలాలు | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 9. ప్రశ్నావళి | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 10. డాక్టర్ సలహాలు | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 11. ధర్మపథం | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 12. కార్టూన్‌లు | చూస్తాను | ☐ | చూడను | ☐ |
| 13. కవిత | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 14. ఉత్తరాలు | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 15. సినిమా శీర్షికలో సినిమా ప్రముఖులతో ఇంటర్వ్యూలు | ఉండాలి | ☐ | ఉండనక్కరలేదు | ☐ |
| 16. వ్యాసాలు | చదువుతాను | ☐ | చదవను | ☐ |
| 17. ఆంధ్ర సచిత్ర వారపత్రికకి లేఖలు | రాస్తాను | ☐ | రాయను | ☐ |
| 18. ఆంధ్ర సచిత్ర వారపత్రిక నాకు సక్రమంగా | అందుతోంది | ☐ | అందటంలేదు | ☐ |
| 19. నేను ఆంధ్రసచిత్ర వార పత్రికని తెప్పించేది | ఏజెంటుద్వారా | ☐ | పోస్టుద్వారా | ☐ |
| 20. నేను ఆంధ్రసచిత్రవార పత్రికని ప్రతివారం షాపులో కొంటాను | అవును | ☐ | కాదు | ☐ |

(తగిన విధంగా ఆయా గడులలో ☑ గుర్తుపెట్టండి)

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

కూపన్

## ఆంధ్ర సచిత్ర వారపత్రిక

# "నాకు నచ్చిన వ్యక్తి"

వ్యాస రచన పోటీ

వ్యాసం రాసిన వారి పేరు :................................

పూర్తి చిరునామా :................................

................................................

................................................

................................................

kasi

# "ఆరోజు మా బాబు పుట్టిన రోజు... వాడికి 63 మందికిపైగా స్నేహితులున్నారని అప్పటిదాకా నాకు తెలీదు."



స్కూల్లోని సగంమంది పిల్లలు మా బాబుకి శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చేసారు. పిల్లల సందడితో మంచి సరదాగా అన్పించింది. అయితే, వాళ్ళందర్నీ సంతోషపెట్టడానికి మాకు కొద్ది ప్యాక్‌ల రస్న మాత్రం కావలసివచ్చింది. రస్న రుచులు, హాస్యాలు, నవ్వులు వెల్లివిరిసాయి. అంతా రెండేసి, మూడేసి గ్లాసుల పానీయం తాగారు.


పౌడరు, ద్రవ రూపాల్లోని



రెండు కాన్సంట్రేట్ల మేళవింపు దీని ప్రత్యేకత.


అవును, రుచికరమైన రస్నలోని గొప్పతనం అదే. తక్కువ ఖర్చుతో ఎంతోమందికి పానీయం అందించవచ్చు — ఒక్కొక్క ప్యాక్‌తో 32 గ్లాసుల చవులూరించే పానీయం తయారవుతుంది మరి ! విడివిడిగా వచ్చే రెండు కాన్సంట్రేట్ల మేళనంతో తయారయ్యేది ఇదొక్కటే. పౌడరు, ద్రవ రూపాల్లోని రెండు కాన్సంట్రేట్ల మేళవింపు వల్ల అసలైన కమ్మని రుచి అలాగే నిలిచి, మరింత పసందుగా ఉంటుంది. పైగా ఎంచుకొనేందుకు 10 రకాల చక్కటి రుచులు !

రుచికరమైన రస్న పక్కనుంటే, హాస్యాలు, నవ్వులు వెల్లివిరుస్తాయి.




## రస్న రుచిభరితం. కేవలం పౌడర్ కన్నా ఎంతో రసమయం.






(గత సంచిక తరువాయి)

వైవాహిక వ్యవస్థకు సంబంధించి ... అగ్ర వర్ణాలలో ఉన్నన్ని కట్టుబాట్లు, నియమ నిబంధనలు ఆ యానాది తెగలో లేవు. అస్తమానం భర్త చావగొడుతున్నా 'పతియే ప్రత్యక్ష దైవం' అనే సిద్ధాంతాన్ని విశ్వసించే ఆడవాళ్ళు ఆ తెగలో ఉండరు.

సంస్కార హీనమైన, కిరాతకురాలైన భార్య మోచేతి కింది నీళ్ళు తాగుతూ, అలాంటి భార్యని నెత్తిమీద పెట్టుకుని ఊరేగుతూ, బానిస బ్రతుకును గడపవలసిన అవసరం ఆ గిరిజనులకు ఏమాత్రమూ ఉండదు.

యానాదులు చాలావరకు స్వేచ్ఛా జీవులు. వాళ్ళు తమకు ఇష్టంలేనప్పుడు భార్యల్ని వదిలేసి, ... యిష్టమైన ఆడవాళ్ళను తెచ్చి ... యింట్లో పెట్టుకుని కాపురం చేసుకుంటారు. ఆడవాళ్ళు కూడా యిష్టంలేని భర్తల్ని వదిలేసి ... తమకిష్టమైన మగాళ్ళతో వెళ్ళిపోయి సంసారం చేసుకుంటారు.

ఆ గిరిజనులలో విడాకులు, కట్నాలూ, కట్నాల చావులూ లేవు. మానవజీవితాన్ని నరకయాతన పెట్టే సాంప్రదాయాలు వాళ్ళలో అంతకన్నా లేవు.

అయితే ... యానాదులలో మగాళ్ళు కానీ ఆడవాళ్ళు కానీ ఏడుసార్లు కంటే ఎక్కువ పెళ్ళిళ్ళు చేసుకోరాదు. అంటే ఏడు పర్యాయాలు మాత్రమే ... భర్తల్ని కానీ భార్యల్ని కానీ మార్చుకోడానికి వాళ్ళకు అవకాశముంటుంది. యానాది తెగకు చెందిన నిబంధనలలో యిదొకటి.

నర్సయ్య మల్లక్కలు స్వేచ్ఛకు మారు పేరైన ఆ యానాది తెగలో పుట్టినప్పటికీ ... పాతికేళ్ళ క్రితం పెళ్ళి చేసుకున్న ఆ యిద్దరూ ఇంతవరకూ ఏనాడూ విడిపోలేదు. తెలుగు సినిమాలను వాళ్ళెప్పుడూ విరివిగా చూడలేదు. అయినా వాళ్ళలో ఒకరంటే ఒకరికి పంచప్రాణాలు. వాళ్ళది ఆదర్శవంతమైన దాంపత్యం.

వాళ్ళ దాంపత్యానికి ప్రతిబింబాలే కన్నమ్మ, గోవిందుడు. మల్లక్క పతివ్రతల కథల్ని ఎప్పుడూ చదువుకోలేదు. అయినా ఆవిడకు భర్తంటే గౌరవమే. యానాది తెగలో పుట్టినప్పటికీ ఆ తెగలో వుండే విచ్చలవిడితనాన్ని నర్సయ్య ఏమాత్రమూ ఇష్టపడడు. ఆ విచ్చలవిడితనాన్ని బరితెగించి పోవడంగా భావిస్తాడతడు.

ఏడాది క్రితం ఒక సంబంధాన్ని చూసి, నర్సయ్యే దగ్గరుండి వెంకట్రాముడ్కి పెళ్ళి జరిపించాడు. అయితే ... అతని సాంసారిక జీవితం మూడు నెలలకే ముగిసిపోయింది. వెంకట్రాముడి పద్ధతులు అతని భార్యకు నచ్చేవికావు.

అందుకే అతడి భార్య ... పదవి లభించని ఎమ్మెల్యే పార్టీలోంచి మాయమైనట్టు మాయమై ఒక రోజు మరొకడితో వెళ్ళిపోయింది. అందుకు వెంకట్రాముడు గడ్డం పెంచుకొని ... ఎందు చెట్టు దగ్గర పొగల్లో ఏకాంతంగా విలపించలేదు. కడవలకొద్దీ నెత్తుర్ని కక్కుకుంటూ, గాలివానలో గట్టిగా విషాదగీతాన్ని ఆలపించనూలేదు.

చలం ఫిలాసఫీ గురించి తనకు బొత్తిగా తెలియకపోయినా ... 'నాతో వుండడం దానికిష్టంలేదు. దానికిష్టమైన మగాడితో అది పోయింది' అని మాత్రం వెంకట్రాముడనుకున్నాడు. అంతేగాక ... 'ఈసారి జంగాలపల్లి జాతర్లో తనకు అన్నివిధాల సరిపోయే ఆడదాన్ని తెచ్చుకోవాలి' అని కూడా అతడనుకున్నాడు.

ఆ రోజు ... ఉదయం పది గంటలకు నర్సయ్య, మల్లక్క, వెంకట్రాముడు ముగ్గురూ కలిసి పెళ్ళికూతుర్ని చూసి రావడం కోసం ... యల్లంపల్లికి చేరుకున్నారు. ఆ యల్లంపల్లి గ్రామానికి పడమటి దిశలో ఓ ఫర్లాంగు దూరంలో నాలుగు పాకలున్నాయి. ఆ పాకల్లో నాలుగు యానాది కుటుంబాలు నివసిస్తున్నాయి.

అందులో ఓ కుటుంబంలో పెళ్ళి కావలసిన అమ్మాయి వుంది. ఆ అమ్మాయి పేరు నాగమ్మ. అయితే, ఆ అమ్మాయిని అందరూ 'నాగి' అని పిలుస్తుంటారు. నాగిని చూశాక అన్నివిధాలా తమకు సరిపోయే కోడలన్పించింది మల్లక్కకు నర్సయ్యకు. వెంకట్రాముడికి ప్రత్యేకమైన అభిప్రాయమంటూ ఏదీ కలగలేదు.

"మీ బిడ్డ మాకు యిస్టపడింది"- అంటూ తమ అభిప్రాయాన్ని ప్రకటించాడు నర్సయ్య.

"శానా సంతోషం. మీ కొడుకు గూడా మా పాపకు నచ్చాల. మొన్నాటికి మీరు మీ కొడుకును తొడుకోని రండి. మా పాప సూసి యిస్టపడితే ... అనాక మనం అన్ని సంగతులూ శానా యిలావరిగా మాట్లాడుకోవచ్చు"- అన్నాడు నాగి తండ్రి కనకయ్య.

"మా గోయిందుడు మీ పాపకు నచ్చకపోయే కొచ్చినే లేదు. మనిసి కొండసిలవ పాము మాదిరిగా బలంగా వుంటాడు. గోయిందుడిని సూసిన యే ఆడదైనా ... నాగసారం యిన్న పాము మాదిర్తో వొళ్ళు మర్సిపోయి ఆట్టే

జరిగిన కథ-2 : పాలకొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పంతులు గుర్నాథం పిల్లలకి పాఠాలు చెప్పటం తప్ప తక్కిన పనులన్నిటినీ చాలా సమర్థవంతంగా చేయగలడు. వీర్రాజు, గుర్నాథం మాట్లాడుకుంటుండగా స్కూలు బయట పాము వచ్చిందని పంతులుకి చెప్పాడు బాలయ్య. బాలయ్య పామును పట్టే యానాది వెంకట్రాముడిని పిలుచుకు రావడానికి వెళతాడు. స్కూలు దగ్గర కోలాహలం వినిపించగానే పాలకొండ నాగరాజు అక్కడికి వస్తాడు. నాగరాజుకి ఆ గ్రామంలో మంచి పలుకుబడి ఉంది. నాగరాజుకి 'పాము గండం' ఉందని ఎవరో జ్యోతిష్కుడొకసారి చెప్పాడు. బొరియలోని పాము పైన చూపరాగాడు పాలకొండ నాగరాజు. పామును పట్టేశాడు వెంకట్రాముడు. వెంకట్రాముడితో పాటు నాగరాజు తోటలో పాక వేసుకుని ఉన్న నర్సయ్య కొడుకు గోవిందుడికి పెండ్లి సంబంధానికై పొరుగూరు వెళ్ళడానికి వెంకట్రాముడు, నర్సయ్య నిశ్చయించుకున్నారు.

నిలబడిపోతాది."- అంటూ గోవిందుడి యొక్క అందం గురించి వివరించాడు వెంకట్రాముడు.

అగ్రవర్ణాలలోనికొందరు నాగరికులు, చదువుకున్నవాళ్ళు తమ బిడ్డలకు బలవంతపు పెళ్ళిళ్ళు చేసి, వాళ్ళ బ్రతుకుల్ని భగ్నం చేస్తుటారు. ఈ నాగరికులకు తమ బిడ్డల యిష్టాయిష్టాలతో పనిలేదు వాళ్ళ వ్యక్తిత్వాలతో పనిలేదు. పెద్దలుగా తమకిష్టమైతే చాలు. ఇక ఆ సంబంధం కుదిరిపోయినట్లే.

కానీ ఈ యానాదులు అనాగరికులు. చదువూసంస్కారం లేని గిరిజనులు అయినప్పటికీ ఆ గిరిజనులలో బలవంతపు పెళ్ళిళ్ళ ప్రసక్తే ఉండదు పెళ్ళికూతురు పెళ్ళికొడుక్కి, పెళ్ళికొడుకు పెళ్ళికూతురికి విధిగా నచ్చాలి. ఏ ఒక్కరు ఏ ఒక్కరికి నచ్చని పక్షంలో యిక ఆ పెళ్ళి జరగదు.

అంటే ... పెళ్ళి చేసుకునే ఆ యిద్దరి వ్యక్తుల యిష్టాయిష్టాల మీదే ఆ పెళ్ళి ఆధారపడి వుంటుంది. వాళ్ళ పెద్దలు తమ బిడ్డల్ని ఈ విషయంలో బలవంతపెట్టరు. బిడ్డల జీవితాల్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం బలి



తీసుకోరు. వాళ్ళు తమ పిల్లల వ్యక్తిత్వాల్ని యిష్టాయిష్టాల్ని చంపరు


గోవిందుడిని వెంటబెట్టుకుని మరోసారి నర్సయ్య, మల్లక్క, వెంకట్రాముడు పెళ్ళిచూపులకై యల్లంపల్లికి వచ్చారు. నాగికి గోవిందుడు నచ్చాడు. గోవిందుడికి కూడా నాగి నచ్చింది.

సంతలోని పశువును మరీ మరీ పరీక్షించి చూసి, బేరమాడే పద్ధతిలాంటి పెళ్ళిచూపులు ఆ యానాది కులం వాళ్ళలో ఏర్పాటుచెయ్యలేదు.

పెళ్ళికావలసిన అమ్మాయి రెండు మూడుసార్లు యింట్లోకి, వెలుపలికి ఏదో పనివున్నట్లు తిరుగుతూ ... పెళ్ళికొడుకును చూస్తుంది. 'ఇదిగో ఈవిడే పెళ్ళికూతురు చూడు' అన్నట్లు పెళ్ళికొడుకు పక్కన కూర్చున్నవారు అతడికి ఆ తిరిగే అమ్మాయిని చూపెట్టి కళ్ళతో టేసైగచేసి చెబుతారు.

అంతేకానీ ... అమ్మాయి గంగిరెద్దులా అతిగా అలంకరించుకుని, ఎదురుగా చాపపై చతికిలబడి 'తలెత్తి చూస్తే ఒట్టు' అని ప్రమాణం చేసిన దాని లా తలొంచుకుని కూర్చోపటం ... కాబోయే అత్తగారు నీకు గానం వచ్చా? గాడిద

# కొంతమంది ఆల్విన్ కొరకు వేచిఉంటారెందుకు?



## ఎంత ఆలస్యమైనా ఆల్విన్ రిఫ్రిజిరేటర్లనే కొనాలనుకోడానికి కారణం అందులోఉన్న జపాన్ సాంకేతిక పరిజ్ఞానమె


సాటిలేని నిరంతర సేవ, మేటిలేని పనితనం. నిశ్చలమైన, నిశబ్దమైన సమర్థత.
అవే కొత్త అల్విన్ 2000 ఎస్.ఎల్. సిరీస్ రిఫ్రీజిరేటర్లు మీ కోసం. జపాన్ వారి సాంకేతిక పరిజ్ఞానం మరియూ గ్యారంటీతో లభిస్తున్నాయి.
హిటాచీవారి లైసెన్సుతో తయారు చేయబడిన కంప్రెస్సర్ సాఫీగా, నిశబ్దంగా పనిచేస్తుంది.
అత్యుత్తమమైన రొల్‌బాండ్ ఫ్రీజర్ అతి ఎక్కువ చల్లదనాన్ని అతి తక్కువ వ్యవధిలో ఇస్తుంది.

అల్విన్ 10 శాతం తక్కువ విద్యుచ్ఛక్తి వినియోగిస్తుంది.
170 నుండి 250 వోల్ట్స్ విద్యుచ్ఛక్తికి తగినట్లు తయారుచేయబడినది కనుక వోల్టేజ్ స్టెబిలైజర్ ఉపయోగించ నఖ్కరలేదు.
స్వయంగా నీరు తోడివేసుకొనే పద్ధతి ఉన్నందువలన డీఫ్రాస్టింగ్ మరింత సులభం.
అల్విన్ రిఫ్రీజిరేటర్లు 85, 165 300 లీటర్స్ సింగిల్ డొర్ మోడల్స్‌లోను, మరియు 165, 300, 380 లీటర్స్ డబుల్‌డొర్ మోడల్స్‌లోను, లభిస్తున్నాయి.
వివిధ రకాల్లో, సైజుల్లో, మీ ఎంపికకోసం.
మీకు జీవితాంతం అతి త్వరితమైన సేవ, దేశమంతటావున్న అల్విన్ డీలర్లద్వారా లభిస్తుంది
అందుకోసమే ....

7 సంవత్సరాలు
గ్యారంటి

**ఆల్విన్**

2000 ఎస్ ఎల్ రిఫ్రిజిరేటర్లు




హిటాచి వారి నుండి లైసెన్సు పొందినది
**HITACHI**

## *అన్ని సమయాలకు ఆల్విన్*

ఆల్విన్ ఏరియా సేల్స్ ఆఫీసులు ఈ దిగున స్థలాలలో వున్నాయి:
అహమ్మదాబాద్, బెంగుళూరు, భోపాల్, భువనేశ్వర్, బొంబాయి, కలకత్తా, చండీఘర్, ఢిల్లీ, ఎర్నాకులం, గౌహతి, ఘజియాబాద్, హైదరాబాద్, జైపూర్, కాన్‌పూర్, మద్రాసు, పాట్నా, విజయవాడ మరియు విశాఖపట్నం.

# సర్పయోగం

గుడ్డు వచ్చా? అని అడగడం  యిలాంటి పద్ధతులేవీ యానాదులలో వుండవు

తమకో తోడుండాలి అనే దృక్పథం తప్ప యానాదులకు పెళ్ళిళ్ళ విషయంలో వ్యాపార దృష్ఠి వుండదు

యేఁవే నాగి! ఆ యబ్బోన్ని సూస్నావి గదా నీకిష్టఁవేనా?  అంటూ మరో మనిషికి విన్పించనంత మెల్లగా నాగి తల్లి పోలమ్మ తన కూతుర్ని ప్రశ్నించింది

వూఁ  అంటూ తల ఆడించింది నాగి తన కూతురి యిష్టాన్ని పోలమ్మ తన భర్తకు తెలిపింది నాగిని తనూ యిష్టపడుతున్నట్టు గోవిందుడు ముందే తల్లిదండ్రులతో చెప్పాడు

యింగేఁ వండబ్బా! మా గోయిందుడిగ్గూడా మీ పాపంటే యిష్టఁవే మీ పాప మావోన్ని యిష్టపడిందో లేదో తెల్సుకుని మాట్టాడాల్సిన సంగతులు యిలావరిగా మాట్లాడుకోండి  అన్నాడు వెంకట్రాముడు

మా బిడ్డగ్గూడా మీ యబ్బోడు నచ్చినాడు  అంటూ తన కూతురి అంగికారాన్ని తెలిపాడు కనకయ్య

పెళ్ళికొడుక్కి పెళ్ళికూతురికి సంబంధించిన వ్యక్తులే గాకుండా  అక్కడ మరో ముగ్గురు మగవాళ్ళు కూడా వున్నారు వాళ్ళు ఆ చుట్టుపక్కల పాకల్లో నివసించే సాటి యానాదులు

పెండ్లికొడుకూ పెండ్లికూతురూ వొకర్నొకరు యిష్టపడినారు సరే అందరికీ సంతోసఁవే యింగ వోలి (కన్యాశుల్కం) సంగతి మాట్లాడండి  అన్నాడో పెద్దమనిషి

వోలి సంగతి నేంజెప్పేదేఁ వుంది అది పెండ్లికూతురోళ్ళే అడగాల వోళ్ళెంత అడగతారో అది వోళ్ళు సెప్పాల్సిన సంగతి  నర్సయ్య అన్నాడు వియ్యంకుడి వేపు చూస్తూ

యేం కనకయ్యా! వోలిసంగతి సెప్పు మరి గొమ్మునే అట్టా కుచ్చుండిపోతే పొద్దుపోలా?  కనకయ్య వేపు చూసి మరో పెద్దమనిషి అన్నాడు

వరకట్నం పేరుతో ఈనాడు ఎందరో తల్లిదండ్రులు తమ కొడుకుల్ని అమ్ముకుంటున్నారు  ఇది నడుస్తున్న చరిత్ర  ఇలాగే కన్యాశుల్కం పేరుతో ఒకప్పుడు అమ్మాయిలను అమ్ముకున్నారు  ఇది గతించిన చరిత్ర  నేటి వరకట్నంలాగే నాటి కన్యాశుల్కం కూడా ఒక భయంకరమైన సాంఘిక దురాచారం

కొందరు సంఘ సంస్కర్తలు ముందుకొచ్చి  అప్పట్లో కన్యాశుల్కాన్ని రూపుమాపారు  కాని ఈ దురాచారం నేటికీ యానాదుల వంటి గిరిజనుల జీవితాలలో వుంది అయితే వీళ్ళలోని వోలి అనబడే ఈ కన్యాశుల్కం  కేవలం నామమాత్రపు ఆచారమే తప్ప యిదొక బలీయమైన సాంఘిక సమస్యకాదు

ఈ వోలి యివ్వడం అనే ఆచారం వల్ల యానాదుల జీవితాలకు గానీ ఈ సమాజానికి గానీ ఎలాంటి ప్రమాదమూ లేదు  వోలి యివ్వడం తీసుకోవడం అనేది కేవలం అంతరించిపోని యానాది ఆచార సంకేతం మాత్రమే వరకట్నంలా లక్షలలో కాకుండా వోలి అనేది చాలా స్వల్ప మొత్తంలో వుంటుంది

యానాదులలో వోలి మొత్తం ఒకటిం పావలా రూపాయి నుండి  నాలుగు రూపాయలా యిరవై ఐదు పైసల వరకు ఉంటుంది  పెళ్ళికొడుకు తల్లిదండ్రులు పెళ్ళికూతురి యొక్క తల్లిదండ్రులకు వోలి డబ్బులు చెల్లించిన తర్వాతే కన్యను తమ కొడుక్కి పెళ్ళి చేసుకొనవలసి వుంటుంది

ఒక రూపాయి ఇరవై ఐదు పైసల్ని పెళ్ళికొడుకు తల్లిదండ్రులు పెళ్ళికూతురి తల్లిదండ్రులకు వోలిగా యిస్తే  ఆ మొత్తంలో ఒక రూపాయి మాత్రమే పెళ్ళికూతురి తల్లితండ్రులకు చెందుతుంది మిగిలిన పావలా మాత్రం పెళ్ళికూతురి యొక్క మేనమామకు చెందుతుంది  అది వాళ్ళ సాంప్రదాయం

మేనమామకు చెందే ఈ పావలా డబ్బును మేనమామ రూక అని అంటారు ఒకటిం పావలానో రెండుం పావలానో లేక మూడుం పావలానో లేక నాలుగుం పావలానో  ఈ మొత్తంలో ఎంతో ఒకింత పెళ్ళికొడుకు తల్లితండ్రులు వోలిగా యివ్వాలి

ఈ వోలిగా యిచ్చిన మొత్తం డబ్బులో యిరవై ఐదు పైసలు మాత్రం మేనమామ రూకగా పెళ్ళికూతురి మేనమామకు విడిగా చెందితీరాలి యానాదుల వోలి మొత్తం నాలుగు రూపాయల యిరవై అయిదు పైసలకు మించి ఉండకూడదు  ఎంతటి పేదవాడైనా ఈ రోజుల్లో ఈ మాత్రం డబ్బు సంపాదించకపోడు

నాలుగు రూపాయల ఇరవై అయిదు పైసలు చాలా స్వల్పమైన మొత్తం కావచ్చు  ఆ మాత్రం డబ్బు వోలిగా యివ్వడం పెద్దకష్టం గాకపోవచ్చు  కానీ యానాదులలో వోలి డబ్బు మొత్తం ప్రతిష్ఠకు సంబంధించిన విషయం అందుకే ఆడపిల్ల తల్లితండ్రులు నాలుగుం పావలా వోలి తీసుకునేందుకే ప్రయత్నిస్తుంటారు

ఒకటిం పావలా వోలిగా తీసుకుంటే  ఆ స్వల్ప మొత్తం వోలిగా తీసుకున్నవాడి హోదా చాలా తక్కువని యానాదివాళ్ళ అభిప్రాయం  మా వాడికి కట్నం నాలుగు లక్షలిచ్చారు అని కొందరు ఎంత గర్వంగా చెప్పుకుంటారో  అలాగే మా పాపకు నాలుగుం పావలా వోలి యిచ్చారు అని యానాదులు కూడా గర్వంగా చెప్పుకుంటారు

తన కొడుకు పెళ్ళికి నాలుగు వందల రూపాయలు ఖర్చు పెట్టగలిగిన స్థాయి వున్న యానాదివాడు కూడా  నాలుగుం పావలా పెళ్ళికూతురికి వోలిగా చెల్లించడానికి యిష్టపడడు వీలైనంత తక్కువగా  అంటే ఒకటిం పావలాగానీ లేక రెండుం పావలా కానీ వోలిగా యివ్వడానికే ప్రయత్నిస్తాడు

కారణం  యానాదివాళ్ళకు వోలి మొత్తం ప్రెస్టేజికి సంబంధించిన విషయం  ఎంత ఎక్కువ వోలి తీసుకుంటే అంతగా గర్విస్తారు అమ్మాయి తల్లితండ్రులు  అందుకే వోలి వీలైనంత ఎక్కువగా డిమాండ్ చేస్తుంటారు అమ్మాయి తల్లితండ్రులు

యానాది తెగలో మరొక విచిత్రమైన ఆచారముంది  అదేమిటంటే మొదటిసారి పెళ్ళి చేసుకొనే అమ్మాయికి విలువుండదు  కనుక ఆ అమ్మాయికి ఎక్కువ వోలి యివ్వరు  కానీ అయిదారుమంది మగాళ్ళతో కాపురం చేసి తెగతెంపులు చేసుకున్న అమ్మాయికి విలువెక్కువ  కనుక ఎక్కువ వోలి యిస్తారు

ఒక్క మగాడితో కూడా యింతవరకు కాపురం చెయ్యని అమ్మాయికి జీవితానుభవం వుండదని కూలీ నాలీ చెయ్యడంలోనూ కుటుంబానికి సంబంధించిన కార్యక్రమాలలోనూ ప్రవేశం ఉండదనీని  కనుక అలాంటి అమ్మాయికి వోలి యివ్వడం వ్యర్థమని ఆ యానాదుల అభిప్రాయం

అయిదారుమందితో సంసారం చేసి తెగతెంపులు చేసుకున్న అమ్మాయికైతే కూలి పనులు చెయ్యడంలోనూ కుటుంబానికి సంబంధించిన కార్యక్రమాలలోనూ మంచి అనుభవముంటుంది గనుక  వోలి ఎక్కువ యిచ్చి చేసుకున్నా తమ కుటుంబ పోషణకు ఆమె ఉపయోగపడుతుందని వాళ్ళ



# సర్పయాగం

ఉద్దేశ్యం

వోలి సంగతి మాట్లాడండి యాడోళ్ళు అడ కప్పను మింగిన పాము మాదిరిగా కదలకుండా కుచ్చుంటే యట్లబ్బా పొద్దుపోలా? అన్నాడు వెంకట్రాముడు

యేం కనకయ్యా' యేఁవిటికి నువ్ గునస్తా వుండేది? వోలి యెంతో అడుగు మరి అన్నాడొకపెద్దమనిష

నాలుగుంకాలు (నాలుగుం పావలా) వోలి యియ్యండి అడిగాడు కనకయ్య కొంతసేపు ఆలోచింఁచి

యెంత సాలుగుంకాలా? యేఁవిటి కన్నా అంతోలి? మీ పాపకిది తొలి మొనువే గదా తొలి మొనువు (మనువు) సేసుకొనే ఆడదానికి యింతెక్కువ వోలి అడగంగా నేనియ్యేరవకు యాడా సూల్లేదు అన్నాడు వెంకట్రాముడు

మా బిడ్డకిది తొలి మొనువే నే కాదన్ను అయితే మాత్రం మా బిడ్డకేం తక్కువ? కూతీ నాతీ సెయ్యడం వొకరు నేర్పించాల్సిన పన్లేదు యీ సుట్టుపక్కలుండే వోళ్ళను యెవుర్నన్నా అడిగి తెల్సుకోండి మా బిడ్డ యెట్లాంటిద్దో సెప్తారు అంటూ తన కూతుర్ని గురించి గర్వంగా చెప్పాడు కనకయ్య

నువ్వెన్నైనా సెప్పన్నా నాగుపాము తోలు నాగుపాము తోలే జెర్రిపోతు తోలు జెర్రిపోతు తోలే అది జెర్రిపోతు తోలంత రేటు పలకదు తొలి మొనువు ఆడది అయిదో మొనువు సేసుకునే ఆడదానితో దీటు (సమానం) కాదు అని వాదించడం మొదలెట్టాడు వెంకట్రాముడు

యేఁదేఁవైనా నేనడిగినంత వోలి నా కూతురికి మాత్రం యియ్యాల్సిందే కనకయ్య అన్నాడు

నువ్వంత కరక్కుగా సెప్తా వుంటే యింగ మేఁవు యేంజెప్పుదుఁవు? వెంకట్రాముడు విష్కారంగా అన్నాడు

నాలుగు రూపాయల యిరవై ఐదు పైసల్ని వోలిగా యివ్వడానికి నర్సయ్య ఒప్పుకోలేదు రూపాయి యిరవై ఐదు పైసల్ని వోలిగా యిస్తానన్నాడాయన అయితే అంత తక్కువ వోలిని తీసుకోడానికి కనకయ్య అంగికరించలేదు చివరకు అక్కడున్న పెద్దలు కూడా తర్జనభర్జనలు చేస వోలి నిర్ణయించేశారు

నర్సయ్య రెండుం పావలా వోలిగా యివ్వాలి అంతేగాక పెళ్ళికూతురి తల్లికి నర్సయ్యవాళ్ళే కొత్త బట్టలు పెట్టాలి పెళ్ళి వచ్చే నెలలో జంగాలపల్లి జాతర అయిపోయిన వారం రోజులకు నర్సయ్య యింట్లో జరుగుతుంది ఇలా అన్ని నిర్ణయాలు పూర్తి అయిపోయాయి


## 4

ఎమర్జన్సీ టైంలోని పోలీస్ డిపార్ట్‌మెంట్‌లా పగలంతా తన ప్రతాపాన్ని ప్రకటించిన సూర్యుడు పడమటి కొండలలోకి జారిపోయాడు నిరంకుశ పాలక వర్గాల అరాచకంలా అన్నివేపులా అందకారం అలుముకుంది కానీ ఆ వూళ్ళో మాత్రం వెలుతురు ఎకచ్ఛత్రాదిపత్యంగా రాజ్యమేలుతోంది

ఆ వూరి పేరు జంగాలపల్లి దేవరకొండకు నాలుగు కిలో మీటర్ల దూరంలో రోడ్డుకు పడమటి దిక్కులో వుంది ఆ వూరు సంవత్సరానికోసారి ఆ జంగాలపల్లిలో చాలా పెద్ద ఎత్తున జాతర జరుగుతుంది జంగాలపల్లి జాతరంటే ఆ పరిసర ప్రాంతంలో చాలా ప్రసిద్ధి చెందింది

ఆ జాతరను చూడటం కోసం జనాలు చుట్టుప్రక్కల గ్రామాలలోంచి బళ్ళు కట్టుకుని వస్తుంటారు ప్రస్తుతం జంగాలపల్లిలో జాతర ప్రారంభమైంది అందుకే కరెంటు దీపాలతో ఆ వూరు కొత్త అందాలను సంతరించుకున్న కొత్త పెళ్ళికూతురి ముఖంలా శళకళలాడి పోతోంది

ఆ రోజు వరకు ఇనుప బీరువాలో బందిలై చీకట్లో మ్రగ్గిపోయిన పట్టుచీరలూ పసిడి ఆభరణాలూ ఆ రోజు మాత్రం విముక్తిపొంది వెలుపలి ప్రపంచంలోకి వచ్చేశాయి ఎటు చూసినా పక పకలు పికపికలు కుర్రకారు



సినిమా జోకులు  పరాకాష్టనందుకున్న యువతీయువకుల సరసాలు

మద్యపాన నిషేదానికై మదనపడిపోయిన మహాత్ముని మరిచిపోయేంతటి కృతఘ్నులు కాదు మనవాళ్ళు అందుకే ఆ మహాత్ముని జ్ఞాపకార్థం మనవాళ్ళు అక్కడ అంగుళానికో సారా కొట్టు తెరిచిపెట్టారు వెలుతురుతోపాటు ఆ జాతర పరిసర ప్రాంతమంతా సారా వాసనతో అల్లుకుపోయింది

ఆ రాత్రి ఎవరైనా అటు పక్కన వున్న చింతల తోపులో కెళ్ళి చూస్తే  ఈ దేశంలో వ్యబిచారం ఒక జాతీయ పరిశ్రమేమో అనే అనుమానం రాకతప్పదు కొందరు బర్తలు జాతర్లో సతీ సుమతి లాంటి వీది నాటకాల్ని ఆసక్తిగా చూస్తుంటే  వారి బార్యలు చింతల తోపులో స్వేచ్ఛను సద్వినియోగపరుచుకొంటుంటారు

ఓ వేపు వీది నాటకాలు  మరో వేపు హరి కదలు  ఓ పక్క బజన పాటలు మరో పక్క రంగుల రాట్నాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తిపోతోంది గండిపడిన చెరువు నీళ్ళలా దూసుకొచ్చే ఆ జన ప్రవాహాన్ని చూస్తుంటే  జనాబా విషయంలో మనదేశమెంత ప్రగతిని సాదించిందో సులబంగా అర్ధమైపోతుంది

ఆ జాతరను చూడడానికి గోవిందుడు వెంకట్రాముడు కూడా వచ్చారు ఇంకో అయిదారు రోజులలో  గోవిందుడు ఓ యింటివాడు కాబోతున్నాడు ఆ విషయం అతనికి గుర్తుకొచ్చినప్పుడల్లా అతని మనసు ఆనందడోలికల్లో ఊగిసలాడి పోతుంది వెంకట్రాముడికి మాత్రం మనసు అదోలా వుంటుంది

వొరేయ్ గోయిందూ! ఆ పూసలదండను సూడు యెంత బాగుండాదో  ఓ కొట్లో వేలాడుతున్న దండను గోవిందుడికి చూపెట్టాడు వెంకట్రాముడు

అవునన్నా! ఆ దండ శానా నాన్నెంగా వుండాది తీస్కుంటావా యట్ట?

నేనా? నాకేంవిటికిరా అది? యింగా తీస్కునేటట్లయితే నువ్వే తీస్కోవాల నాకు మాత్రం యేంవిటికి?

ఆ మాటంటావేందిరా? అయిదారు దినాల్లో నీకు పెండ్లాం రాబోతా వుంది గదా

అయితే

యీ దండ తీస్కోని రాబోయే పెండ్లానికియ్యి శానా సంబరపడిపోతాది

నాకేం అక్కర్లేదు నువ్వే తీస్కో  అంటూ చిరుకోపాన్ని ప్రదర్శించాడు గోవిందుడు

నాకెవురుండార్రా? తాడా బంగరంవా? పెండ్లాంవా పాడా?  అన్నాడు వెంకట్రాముడు

రెండు క్షణాలు యిద్దరి నడుమ నిశ్శబ్దం

యంకట్రాంవన్నా!

వెంకట్రాముడు ప్రశ్నార్ధకంగా చూశాడు

శానా దినాలనుండి నిన్నొకమాట అడగదాంవనుకుంటా వుండా  అన్నాడు గోవిందుడు

అడుగు మరి

కోపగించుకోవు గదా

కోపగించుకోను అన్నట్టు తల అడ్డంగా ఆడించాడు వెంకట్రాముడు

నువ్వెప్పటికి పెండ్లి మళ్ళి చేసుకోవా?  మెల్లగా ప్రశ్నించాడు గోవిందుడు  వెంకట్రాముడు చిరునవ్వు నవ్వాడు

మారు మెనువు యెందుకు సేస్కోను? పెండ్లి సేస్కోకుండా రాంవా గోయిందా అని కాలం గడిపేదానికి నేనేంవన్నా మునలోన్నా ముతకోన్నా? అసలు నీకు ముహూర్తం పెట్టుకున్నప్పట్నుంచి  నా మెనుసు నాగుపామును సూసిన జెర్రిపోతు మాదిరిగా నిలవలేకుండా వుంది  వెంకట్రాముడన్నాడు

అయితే

యింత ఆలీసం యెందుకంటావు అంతేనా?




డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

యస ఆర్ – కరకుదురు

నేను సిగరెట్లు కాలుస్తాను నా బుగ్గలు లోపలికి పోతున్నాయి నా ముఖములో తేజస్సు తగుతున్నది నా స్నేహితులు శీర్ష ఆసనము వేస్తే బుగలుపస్తాయి అంచంకూడా పెరుగుతుంది అంటున్నారు ఈ ఆసనం వెయ్యటంవల్ల ఎమైనా లాచం వుంటుందా?

**ఈ ఆసనం వేసనంత మాత్రాన శరిర తేజస్సు వస్తుందని నేననుకోను సిగరెట్ల అలవాటు మంచిది కాదని తెలిసి వదలక పోవటాన్ని ఏమనాలి? వయస్సుకి తగ్గ బరువు ఉన్నదని తెలిస్తే ఇక బుగ్గలు రాకపోవటాన్ని గురించి బాదపడటం అనవసరం పేషియల్ మసాజ్‌వల్ల కొంత లాబం ఉంటుంది ఎజియో తెరపిస్టులని కలవండి**

బి వి ఐ ఎస్ – విస్సన్నపేట

నాకు సం క్రితం రొమ్ములో బిళ్ళలు వచ్చాయి డాక్టరుకి చూపిస్తే ప్రమాదమేమిలేదు ఆరు నెలలలో తగ్గిపోతాయన్నారు కానీ తగ్గలేదు

**నిపుణులైన శస్త్ర చికిత్స వైద్యులు పరీక్షచేసి చూసి వాటివల్ల ప్రమాదం ఉందని తెలిస్తే శస్త్రచికిత్స ద్వారా తీసివేయటం మంచిదని సలహాయిస్తారు ఈ బిళ్ళలు తగ్గకపోతే తీయించి వేయటం శ్రేయస్కరం**

బి ఎస్ – శ్రీకాకుళం

వక్షోజాలు పెద్దవి కావాలంటే ఏవో టాబ్లెట్లో ఇంజక్షన్లు వచ్చాయని విన్నాను అది ఎంతవరకు నిజం?

**నాకు తెలిసినంతవరకు అటువంటివి ఏవీలేవు ఎవరైనా అవి ఉన్నాయని తెలిపి వాడితే కొన్ని అవాంతరాలు ఏర్పడే అవకాశం ఉంటుంది**

ఎ డి – చంద్రగిరి

నా వయస్సు 32 సం లు కొన్ని సం లుగా వీపు నెప్పితో బాదపడుతున్నాను జనరల్ వీక్‌నెస్ తప్ప ఇంకేమి లేదని డాక్టర్లు అన్నారు పాలీయెస్టర్ టెరికాట్ వస్త్రాలు దరించటంవల్ల అని నా అనుమానం వీటివల్ల అలర్జీ ఉంటుందా? వీపునెప్ప ఉండే వాళ్ళు మంచం మిద పడుకోవటం మంచిదా? నేలమిద పడుకోవటం మంచిదా?

**పాలియెస్టర్ టెరికాటన్ దుస్తులు దరించటానికి వీపు నెప్పికీ సంబందంలేదు అలర్జీ ఏర్పడినప్పుడు వీపు నెప్పి రావటానికి ఆస్కారంలేదు ఎక్కడ పడుకున్నా వీపుబాగానికి వత్తిడి తగలకుండా అక్కడి స్వాబావిక వంపులకి అనుగుణంగా ఉండేలా పక్క అమర్చుకోవటం మంచిది ఎంతో మంది కటిక నేలమిద పడుకొనేవారు ఉన్నారు ఒక పరిస్థితికి అలవాటైనవారు మార్పుచేస్తే ఇలా వచ్చే అవకాశం ఉంటుంది** □

# సర్పయాగం

అంతే అన్నట్టు తలాడించాడు గోవిందుడు

వొరేయ్! యీ పొద్దు యీ జాతరకాడికి నేనొచ్చింది అసలు ఆ పని మీదే

యే పని మీద? అర్ధంకాని వాడిలా వెంకట్రాముడి వేపు చూశాడు గోవిందుడు

మొనువుల బండ కాడికి పోదాం పద నీకే తెల్సొస్తాది అంటూ వెంకట్రాముడు గోవిందుడి ఎడంచేతిని పట్టుకుని మరో వేపుకు తీసుకుపోయాడు

జంగాలపల్లిలో జాతర జరిగే స్థలంలో గంగమ్మ గుడికి ఉత్తరం వేపు వెడల్పయిన ఒక రాతిబండ వుంది ఆ బండను మనువుల బండ అని అందరూ వ్యవహరిస్తుంటారు జాతరకు సంబందించి ఆ రోజు అక్కడ జరిగే ఎన్నో విచిత్రాలలో ఆ మనువుల బండ వద్ద జరిగే విచిత్రం చాలా ముఖ్యమైనది

యానాదులలో బర్తల్ని వదిలేసిన స్త్రీలు బర్తలచేత వదిలియ్యబడిన స్త్రీలు విడిపోయే ముందు తమకు సంతానం వుంటే ఆ సంతానాన్ని తమకిష్టమైతే తమతో పాటే తీసుకువెళతారు లేదా బర్తల వద్దే వదిలేసి పోతుంటారు మరి చిన్న ఎల్లలైతే తల్లులు విధిగా తమతో పాటే తీసుకుపోతుంటారు

బిడ్డలు పుడితే తమ ఒంటి బిగువులంతా సడలిపోతాయని తమ సుఖజీవితాలకు ఆ బిడ్డలు అడ్డంకులని బావించి బ్రతుకు బయంతో గర్భాలు రాకుండా జాగ్రత్తపడే పరమనీచ స్వబావం ఆ యానాదులకుండదు అందుకే వాళ్ళు ఎంతమందినైనా కంటూ వుంటారు

యానాదులలో బర్తల్ని వదిలేసిన స్త్రీలూ బర్తలచేత వదిలియ్యబడిన స్త్రీలూ ఒకవేళ ఈ జాతర వరకు మరోమగాడిని చేపట్టకుండా వుంటే వాళ్లంతా తప్పనిసరిగా ఆ జాతరకు వస్తారు జాతర జరిగే రాత్రి ఆ మనువుల బండపై ఆ స్త్రీలంతా గుంపుగా కూర్చుంటారు

ఆ మనువుల బండ మీద జాతర రోజు ఏ యానాది స్త్రీయైనా కూర్చుని వుందంటే తను మరో మగాడితో వెళ్లిపోవడానికి సిద్ధంగా ఉందని అర్థం ఆలా మరో యానాదివాడితో వెళ్లిపోయి వాడికి బార్యగా ఉండడానికి యిష్టపడే వాళ్ళు మాత్రమే ఆ మనువుల బండ మీద కూర్చుంటారు

బార్యతో తెగతెంపులు చేసుకున్న యానాది మగాళ్ళూ పెళ్ళి చేసుకోవాలనే తలంపున్న యానాది మగాళ్ళూ జాతరనాడు రాత్రి మనువుల బండ చుట్టూ నిలబడి ఆ బండపై కూర్చున్న తమ జాతి ఆడవాళ్ల వేపు చూస్తుంటారు ఆడవాళ్ళు కూడా చుట్టూ వున్న మగాళ్లను పరిక్షగా చూస్తుంటారు

ఆ బండ మీద కూర్చున్న ఆడ గుంపులో తనకు నచ్చిన ఆడదాన్ని మగాడు ఎన్నిక చేసుకుని ఆమెకు తన యిష్టాన్ని తన వివరాలన్నీ చెబుతాడు ఆ స్త్రీకూడా ఆ మగాన్ని యిష్టపడితే తన వివరాలు చెప్పి అతడితో కలిసిపోతుంది ఆ క్షణం నుండి వాళ్ళిద్దరూ బార్యాబర్తలే

ఓ వేళ ఏ స్త్రీకైనా ముందు బర్తచే పుట్టిన పసిబిడ్డలు తనతో పాటే వుంటే అప్పుడు ఆ బండ దగ్గర తనను యిష్టపడిన మగాడితో ఆ స్త్రీ తన ఎల్లల వివరాలు కూడా చెబుతుంది తనతో పాటు తన బిడల్ని కూడా పోషించవలసి ఉంటుందని ఆ మగాడితో చెబుతుంది

అందుకు ఆ మగాడు యిష్టపడితే అప్పుడు ఆ స్త్రీ అతని వెంట వెళుతుంది అతడు యిష్టపడకపోతే ఆ స్త్రీ తన ఎల్లల్ని వదిలి అతనితో వెళ్లదు అప్పుడామె అతడితో వెళ్లి కాపురం చెయ్యడానికి నిరాకరిస్తుంది

ప్రతి ఏటా ఆ జాతరనాడు ఆ బండ వద్ద ఎన్నో యానాది జంటలు కలిసిపోతుంటాయి అందుకే ఆ బండకు మనువుల బండ అని పేరొచ్చింది వెంకట్రాముడు గోవిందుడి చేతిని పట్టుకుని ఆ మనువుల బండ దగ్గరకు వచ్చాడు బండ చుట్టూ యానాది మగాళ్ళు నిలబడి వున్నారు

(ఇంకావుంది)

# పిల్లల భవిష్యత్తు మీద శ్రద్ధ చూపాలి!

## ఇద్దరూ ఉద్యోగస్తులైతే!

"భార్యా భర్తలిద్దరూ ఉద్యోగస్తులైతే వారి పిల్లల భవిష్యత్తు మీద అంత శ్రద్ధ చూపించలేరేమో అనిపిస్తుంది. వారి చదువు సంధ్యలు, తిండి తిప్పలూ, ప్రేమానురాగాలు సరిగ్గా గమనించక పోతే, తల్లి దండ్రులుగా పిల్లల బాధ్యత నిర్వహించకపోతే ఎన్నో పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది.

మా పిల్లల విషయంలోనే చూడండి. పేరుకు మేమిద్దరమూ డాక్టర్లం. ఉద్యోగరిత్యా ఒక చోటు నుండి మరో చోటుకి బదిలీలు కావడంతో మా అమ్మాయిని, మెరిట్ స్టూడెంట్ అయినా– ఎక్కడో బిల్గాంలో దొనేషన్ కట్టి మెడిసిన్‌లో చేర్పించాల్సి వచ్చింది.

ఇహ మా బాబు చదివేది టిన్త్ క్లాసు. వాడు నిద్ర లేచే సమయానికి – మేము హాస్పిటల్‌కు వెళ్ళి పోతాము సాయంత్రం ప్రైవేటు కన్సల్‌టిన్సీకి వెళ్ళి వచ్చే సమయానికి వాడు నిద్రలోకి ఒరుగుతాడు ఇహ వాడితో ఆప్యాయత పంచుకునే టైమ్ ఏది చెప్పండి మేమిద్దరం ఉద్యోగస్తుల మవడం వల్ల ఎల్లల పెంపకం విషయంలో మరొకరి మీద ఆదారపడవలస వచ్చింది అదే ఏ ఉమ్మడి కుటుంబంలోనే అయితే ఎవరో ఒకరు ఎల్లల్ని చూసుకొడానికి అవకాశం ఉంటుంది మాలాంటి వారికి చాలా కష్టమే మరి మానసకంగా మా ఎల్లలు మా ప్రేమానురాగాలు దక్కడం లేదని బాద పడు తున్నారు అయినా వారి బంగారు బవిష్యత్తును తీర్చి దిద్దడానికి మరి కొంత కాలం మా కి బాదలు తప్పవు." అన్నారు డాక్టరు సి. పి. పద్మనాభన్, డాక్టర్ కమల.

డాక్టర్ పద్మనాభన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇ. ఎన్. టి. స్పెషలిస్టు. విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

డాక్టర్ కమల కూడా విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలిజిస్టుగా పని చేస్తున్నారు.

"మాతృ భాష తమిళమైనా ఆయన మెడిసిన్ చదువుకున్నది గుంటూరులో. వృత్తిరిత్యా ఆంధ్ర దేశంలోని పలు ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేశాము. నాలుగైదు సంవత్సరాల తరువాత మా రిటైర్డ్ లైఫ్ దగ్గర పడుతుంది. అప్పుడు మా తృప్తి మేరకు పేద ప్రజలకు ఉచితంగా వైద్యం చెయ్యాలన్న కోరిక ఉంది!" అన్నారు డాక్టర్ పద్మనాభన్.

"అంత వరకూ మేము శ్రమ పడక తప్పదు ఇద్దరం ఉద్యోగం చేస సంపాదిస్తున్నా ఖర్చులుమటుకు సంపాదించే డబ్బుకి తగ్గట్లు ఉంటాయండి ఎల్లల చదువుకి వారి పెళ్ళిళ్ళకి ఇల్లు కట్టుకొడానికి జీవితంలో స్థరత్వానికి కాస్తో కూస్తో సంపాదించు కోవ లి కదండి! కాబట్టి వారి అబిప్రాయంతో నేను ఎకిబవిస్తాను! అన్నారు డాక్టరు కమలా పద్మనాబన్

బార్యా బర్తలిద్దరూ ఉద్యోగాలకు వెడుతూ ఇంటిని ఎల్లల్ని ఏ వంటవారికో పని ఎల్లకో అప్ప జెప్పి వెడతారు వారు ఎంత వరకూ ఎల్లల విషయంలో శ్రద్ధ వహాస్తారు? వారి పబ్బం గడుపుకోడానికి ప్రయత్నిస్తారు కాని తల్లి దండ్రులు చూపించే శ్రద్ధని డబ్బు కోసం కక్కుర్తి పడేవారు చూపించ లేరు కదా....! పిల్లలకి ఏ జ్వరమో వచ్చిందంటే మేము డాక్టర్లం కాబట్టి ఏదో మందు వేసి వెళ్ళినా మనస్సు మాత్రం వారిమిదే ఉంటుంది. ఒక్కొక్కప్పుడు వృత్తి మీద విసుగు కూడా పుడుతుంది. చిల్డ్రన్స్ కేర్‌కు పంపే ఈడు కూడా కాదు. తల్లి దండ్రుల భయం ఉండక పోతే సాహవాసుల వల్ల చెడిపోయే ప్రమాదం కూడా ఉన్నది. ఇన్ని ఇబ్బందులతో మేము సర్దుకుపోతూ ఉద్యోగాలు చేస్తున్నాము!" అన్నారు శ్రీమతి కమల.

"పిల్లలు ఎదిగేవరకే ఈ కష్టాలన్నీ. ఏమైనా అనుకోండి. ప్రస్తుత కాలమాన పరిస్థితులలో భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తేనే మంచిది. అందులో డాక్టర్లయితే మరి మంచిది. కొంత కాలానికి బారత దేశం వెస్ట్రనైజ్ అయిపో తుంది చూస్తూ ఉండండి అన్న డాక్టర్ పద్మనా -న్‌కు ట్రాన్స్‌పర్స్ వల్ల చాలా బాషలు నేర్చుకునే అవకాశం కలిగిందట!

సుమారు ఎన్ని? అడిగా ను

తమిళం మాతృబాష తెలుగు చిత్తూరుది ఉర్దు హైదరాబాడీది కన్నడ తెలుగు వైజాగ్ శ్రీకాకుళం తెలుగు కృష్ణా జిల్లా తెలుగు ఇంగ్లీషు గురించి చెప్పక్కర లేదు అన్నారు డాక్టర్లిద్దరూ మరి అరవ మలయాళం ? అన్నాను నేను!

నవ్వేశారిద్దరూ

-కృష్ణాజీ



డాక్టర్ పద్మనాభన్, శ్రీమతి డాక్టర్ కమల

# తిరిగి రాలేని వసంతం

## దర్భా ప్రభాకర శర్మ

"పంకజం లేచిపోయింది ఆ మాట ప్రతివాళ్ళ నోట్లోనూ నానిపోతోంది ఆ విషయం తెలియని వాళ్ళకి తెలిసిన వాళ్ళు ఎలిచి మరీ చెబుతున్నారు ఆ చెప్పటంలో ఆతృత ఖంగారు ఆశ్చర్యం ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి కొంత మందిలో అయితే అంతర్ముఖంగా కాస్తంత ఆనందం! అలా ఆనందం పొందుతున్నట్టు వాళ్ళకే స్పష్టంగా తెలుస్తున్నట్టులేదు కొంతమంది థ్రిల్ ఫీలవుతున్నారు ఎంత సంచలనం కలిగించే విషయం యిది అని! కొంతమంది ఆడవాళ్ళు పంకజం లేచిపోయింది అనేవార్త దట్టమైన పొగలా వ్యాపించి అందర్ని వుక్కిరి బిక్కిరి చేస్తుంటే తామేకదా యింత పాతివ్రత్యం పవిత్రత కలవాళ్ళం అని వాళ్ళ గొప్పతనం గురించి వాళ్ళే మనసుల్లో అనుకుంటూ గర్వపడుతున్నారు గర్వపడి వూరుకోవటంలేదు పంకజాన్ని నానా రకాలుగా తిట్టిపోస్తున్నారు తలఎత్తుకుని గర్వంగా నిలబడగలుగుతున్నారు వాళ్ళిప్పుడు వాళ్ళు లేచిపోలేదు కనుక వాళ్ళు చేసే మిగతా తప్పులన్నీ అంత లెక్కలోకి రావన్నమాట!

తాము కనుక యింత గొప్పగా తమ బార్యల్ని కంట్రోల్ చెయ్యగలుగుతున్నాం అని సంతోషపడే మగవాళ్ళు కొందరయితే పంకజం చేసిన పనికి హడలిపోయేవాళ్ళు కొంతమంది పంకజం చేసిన ఈ పని మిగతా ఆడవాళ్ళలో విచ్చలవిడితనానికి తెగింపుకి బాట వేస్తుందేమోనని వాళ్ళ బయం!

ఆ లొకాలిటీలో ఆడవాళ్ళు హడావుడిగా పంకజం యింట్లోకి వస్తున్నారు పోతున్నారు పంకజం బర్తని ఓదార్చటానికి అంత హడావుడి వున్నా ఆ యింట్లో శవాన్ని తీసుకుపోయిం తర్వాత ఎర్పడేలాంటి నిశ్శబ్దం స్తబ్దత ఆవరించి వున్నాయి

అందరూ గోపాల్రావ్ దగ్గరికి వచ్చి అనేమాట ఒక్కటే–

యింత ఘోరం జరిగిపోతుందనుకోలేదు

గోపాల్రావ్‌కి యింకాస్త దగ్గఱి వాళ్ళయితే యింతదాకా వచ్చేదాకా నువ్వెందుకు వూరుకున్నావ్? నీ పెళ్ళాం జరుపుతున్న బాగోతం నువ్వు గ్రహించ లేకపోయావా? పెళ్ళాం అంటే ఎంత ప్రేమాబిమానాలు వున్నా యింత గుడ్డిగా నమ్మితే యిదిగో యిలాటి నీచప్పనులకే దారితీస్తుందా నమ్మకం అడదానికి ఒక హద్దంటూ ఏర్పఱచాలి అంటున్నారు వాళ్ళకి తెలుసు గోపాల్రావ్ పంకజం అందం చూసి పైసా కట్నంలేకుండా కావాలని కోరికోరి వరించాడని వివాహం అయింతర్వాత పంకజం మీద ప్రేమ మత్తులోపడి ఆమెకు దాసుడయిపోయాడని కూడా వాళ్ళకి బ గా తెలుసు

అన్నిటికీ గోపాల్రావ్ సమాదానం మౌనం!

అతనికి చుట్టు పక్కల వాళ్ళు ఏమంటున్నారో వినిపించటంలేదు అతని మెదడు మొద్దు బారిపోయి వుంది పొద్దున్న గౌరమ్మ అతని చేతికి కాగితం యిచ్చినప్పట్నుంచి అతను ఈ ప్రపంచంలో లేడు అతనిప్పుడు కోపం బాద రాగం ద్వేషం సంతోషం దుఃఖం వీటన్నిటికి అతీతంగా బండరాయిలా వున్నాడు

కొంతమంది అతని మౌనం చూసి మాట పడిపోలేదు కదా మతి చలించలేదు కదా అని బయపడుతున్నారు

అతనికి కావాల్సిన వాళ్ళకి ఈ వార్త నంద జేయాలని కొంతమంది అతన్ని అడ్రస్ అడిగి అతన్నుంచి ఎటువంటి సమాదానం రాబట్ట లేకపోయారు

పొద్దున్నుంచి యిలాగే వున్నారమ్మా! గౌరమ్మ కళ్ళ నీళ్ళు తుడుచుకుంది అసలు పంకజం లేచి పోయిందన్న వార్త బయటికి వచ్చింది గౌరమ్మ ద్వారానే అంతకు ముందు రాత్రి గోపాల్రావ్ యింటికి లేట్‌గా వచ్చాడు యింటికి తాళం వేసి వుండటంతో పంకజం పక్క కాలనీలో వున్న బందువుల యింటికి వెళ్ళి కబుర్లలో పడి లేటయితే ఆ రాత్రికి వుండిపోయి వుంటుంది అలవాటేగా యిది అనుకుంటూ తన దగ్గఱ వున్న రెండో కీతో తాళం తీసుకుని లోపలికి వెళ్ళాడు అతనికి విపరీతమైన అలసటగా వుండటంతో వెళ్ళిన వెంటనే గబగబా డ్రెస్ మార్చుకుని మజ్జిగ తాగి నిద్రపోయాడు తెల్లవారి గౌరమ్మ తుపాను లేపింది పొద్దుటే గౌరమ్మ వస్తే తలుపు తీసి సామానులు తోమటానికి వేసి మళ్ళీ ముసుగుతన్ని పడుకున్నాడు గౌరమ్మ నిజాయితీ మీద అతనికి నమ్మకం వుంది

టీపాయ్‌మీద పుస్తకాలు దులుపుదాం అనుకున్న గౌరమ్మకి టీపాయ్ మీద చిన్న కాగితం మడత పేపర్ వెయిట్ కింద గాలికి రెప రెపలాడుతూ కన్పించింది అది గాలికి కొద్దిగా తెరుచుకోవటంతో నేను చక్రవర్తితో అన్న మాటలు కన్పించటంతో గౌరమ్మ ఆత్రంగా విప్పి చదివింది నేను చక్రవర్తితో వెళ్ళి పోతున్నాను నా కోసం ప్రయత్నించకండి– పంకజం గౌరమ్మకి విషయం ఏవిఁటో మొదట అర్థం కాలేదు అర్థమయిన కొద్దీ కాళ్ళూ చేతులూ వణకటం ప్రారంబించాయి అయ్యగార్ని ఎలవాలా వద్దా అని క్షణంసేపు సంశయించినావుండబట్టలేక అయ్యగోరూ! అయ్యగోరూ! అంటూ హడావుడిగా కేకలు వేసింది

గోపాల్రావ్ పక్కమీద లేచి కూర్చున్నాడు గౌరమ్మ యిచ్చిన కాగితం చూసి నిర్ఘాంతపోయాడు అతని మొహం తెల్లగా పాలిపోయింది

టీపాయ్ మీద వుందయ్యగోరూ! తప్పయి పోయినాది సదివేసినాను బాబూ బయమేసి మిమ్మల్ని ఎలిచాను అచేతనంగా జీవం లేనట్టుగా నిలబడ్డ గోపాలరావ్‌ని చూసి ఓలమ్మో! అంటూ గౌరమ్మ బయటికి పరుగెత్తింది అంతే ఆ వార్త దావానలంలా వ్యాపించి పోయింది

గోపాల్రావ్‌ని అలా నిశ్చలస్థితిలో చూస్తుంటే వాళ్ళకి బయంగానూ ఆశ్చర్యంగానూ వుంది అరిచి చిందులు తొక్కడేం? పంకజాన్ని లేచిపోయిన తన బార్యని నానా బూతులూ తిట్టడేం? పోనీ కంగారుపడి బాదపడే వాడయితే కనీసం ఏడ్వనయినా ఎడవడేం?

గోపాల్రావ్ ఎంతకీ సమాదానం చెప్పకపోవటంతో అతనింట్లో ఆ పుస్తకాలు ఈ పుస్తకాలు వెతికి ఎలాగో అడ్రస్‌లు పట్టుకుని అతని అన్నదమ్ములకి తల్లికి ఈ వార్తని అందజేయటానికి వెళ్ళారు కొంతమంది

ఆ రోజు రాత్రికి గోపాల్రావ్ యింట్లో కాస్త జన ప్రవాహం తగ్గింది అతని స్థితి చూసి వయపడ్డ మిత్రులు రాత్రివేళ ఒంటరిగా వుంటే ఏ అఘాయిత్యం చేస్తాడో ఓ కంట కనిపెట్టి వుండాలనే నిర్ణయానికి వచ్చారు గోపాల్రావ్ ఏం సమాదానం చెప్పకపోయినా రాత్రి అతని యింట్లో అతనికి తోడుగా వాళ్ళ వాళ్ళు వచ్చేవరకూ ఎవరో ఒకరు పడుకునేందుకు నిర్ణయం అయింది

రాత్రంతా కూడా అతను అదే పరిస్థితిలో వున్నాడు

రెండో రోజు సాయంత్రానికి అతని అన్నదమ్ములు తల్లి దిగారు చుట్టుపక్కల వాళ్ళే జరిగిన విషయం పూసగుచ్చినట్టు వాళ్ళకి వివరించ వలసి వచ్చింది

ఈ చక్రవర్తి ఎవరు? గోపాల్రావ్ అన్నదమ్ములు అడిగిన ప్రశ్నకి ఏమో! ఒకతను అస్తమాను వచ్చి మీ పంకజంగారితో కబుర్లు చెప్పి పోతూ వుండేవాడు మేమనుకుంటూనే వాళ్ళం సుమండీ! మగాళ్ళు లేనప్పుడు వచ్చి అలా ఆడవాళ్ళతో గంటల తరబడి కబుర్లు చెప్పడ మేవిఁటి! అని మేం అప్పుడే అనుకున్నాం వాళ్ళిద్దరి మద్యా ఏదో వ్యవహారం నడుస్తూ వుండి వుండాలని తమ మనస్సుల్లో చిరకాలంగా అట్టుడికిస్తున్న విషయాన్ని యిప్పుడు నిస్సంకోచంగా నిర్భయంగా బయట పెట్టారు చుట్టు పక్కల ఆడవాళ్ళు

నీకి విషయం తెలుసురా? అన్నదమ్ములు తల్లి గోపాల్రావ్‌ని ప్రశ్నించారు అతన్నుంచి సమాదానం లేదు

అంటే నీకు తెలుసన్న మాట! వాళ్ళకి అతని

అసమర్థతకి పంకజానికి చేసిన బానిసత్వానికి మహ చెడ్డ కోపంగా వుంది

ఆ తర్వాత గోపాల్రావ్ నుంచి ఏ ప్రశ్నకీ సమాధానం రాబట్టలేక పోయారు వాళ్ళు దాంతో వాళ్ళకి మరీ వెర్రికోపం వచ్చేసింది

దాన్ని రోడ్డుమీద కిడ్డీ ముక్కలు విరగ్గొడతాం ఈ యింటి పరువుని గంగపాలు చేసింది అని చిందులు తొక్కటం మొదలు పెట్టారు గోపాల్రావ్ అన్న తమ్ముడు తల్లి అందుకు వత్తాసు పలికింది చక్రవర్తి అనే వ్యక్తి ఎక్కడ వుంటాడో తెలుసా అని చుట్టు పక్కల వాళ్ళని ఆరా తీశారు వాళ్ళు కాస్త చూచాయగా చెప్పారు యింకొన్ని రోజులయితే చక్రవర్తి అడ్రస్ కూడా ఆ ఆడవాళ్ళు తమ మగవాళ్ళ చేత పట్టించేసే వాళ్ళే కాని అంతలోనే యింతటి ఘోరం జరిగిపోయింది

గోపాల్రావ్ భార్య మరో మగాడితో లేచిపోయిందని తెలిసింతర్వాత మొట్ట మొదటి సారిగా మాట్లాడాడు అన్నదమ్ముల్ని వుద్దేశించి మీరు పంకజాన్ని ఏమీ అనొద్దు ప్లీజ్! ఆ విషయం నాకు వదిలెయ్యండి ఈ విషయంలో యిక మరో మాట వద్దు నా మాట వినకుండా ఆమెని హింసిస్తే నామీద ఒట్టు! మాట నెమ్మదిగా నీరసంగా వున్నా అందులో స్థిర నిశ్చయం పట్టుదల వ్యక్తమవుతున్నాయి యిక వాళ్ళు అతన్ని నీ ఖర్మ అని వదిలేసి రెండు రోజులు వుండి వెళ్ళిపోయారు తల్లి వుందామనుకున్నా వూర్లో పొలం పనులు చూసుకోవాలని వెళ్ళిపోయింది మొగుడు పోయినప్పట్నుంచి బాధ్యతంతా ఆవిడే అతి సమర్థవంతంగా నిర్వహిస్తోంది

* * * *

కాలగర్భంలో 2 సంవత్సరాలు గడచిపోయింది ఈ 2 సంవత్సరాల్లో గోపాల్రావ్ ఒంటరి జీవితానికి బాగా అలవాటు పడిపోయాడు

చుట్టు పక్కల వాళ్ళకి అతని స్నేహితులకి స్నేహితుల భార్యలకి అతనంటే ఎంతో సానుభూతి జాలి వుండేవి గోపాల్రావ్ దొడ్డ మనిషి అని పేరు తెచ్చుకున్నాడు అసలే మంచివాడు నెమ్మదస్తుడు అయిన గోపాల్రావ్‌ని పంకజం లేచిపోవటంతో అతనిమీద కలిగిన జాలి భార్య లేచిపోయిన క్షణంలో అతను చూపిన సహనం మౌనం మరింత మంచివాణ్ణి చేశాయి

కొంత మంది దృష్టిలో అతను అసమర్థుడు చావలేనివాడు కూడా అయ్యాడు


పంకజం యిల్లు విడిచి వెళ్ళిపోయిన నెలరోజులకి చక్రవర్తితో స్కూటర్‌మీద ఫలానా చోట చూశాం అన్న వార్తని మోసుకొచ్చారు పక్కింటి వాళ్ళు పంకజం సిటీలోనే యింకో పేటలో చక్రవర్తితో కలిసి కాపురం పెట్టిందని ఆమె యిల్లు విడిచి వెళ్ళిన వారం రోజులకే తెలిసింది గోపాల్రావ్‌కి అంచేత పక్కింటి వాళ్ళు మోసుకొచ్చిన వార్త అతనికేం ఆశ్చర్యం కల్గించలేదు వాళ్ళ మాటల్ని మౌనంగా విని వూరుకున్నాడు ఆ తర్వాత అటువంటి వార్తల్ని అతను తరచుగా వింటూండేవాడు అందరికీ మౌనమే జవాబు అంతకన్న అతను చెప్పేందు కేం వుంటుంది కనుక!

అన్నిటికన్న ముఖ్యంగా అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్య వెళ్ళిపోయి 2 సంవత్సరాలు అయినా మరోపెళ్ళి చేసుకోక పోవటం అందరికీ ఆశ్చర్యాన్ని అతని పట్ల మంచి భావాన్ని కలగజేశాయి ప్రజానీకానికి అన్నదమ్ములు తల్లి మరో పెళ్ళి చేసుకోమని పోరుతున్నా ఆ మాటల్ని పెడ చెవిన పెట్టేవాడు

దాదాపు మళ్ళీ రెండు సంవత్సరాలు దాటింతర్వాత ఆ రోజు పొద్దున్నే గోపాల్రావ్ యింటి పరిసరాల్లో మళ్ళీ కల్లోలం బయలు దేరింది కానీ యిది రహస్య కల్లోలం! యింకా బయటికి రావటం లేదు

పంకజం అంతకు ముందురోజు రాత్రి రిక్షాలోంచి దిగి గోపాల్రావ్ యింట్లోకి వెళ్తుంటే చూశానని భర్త పక్కనే వున్నాడని భర్తంటే గోపాల్రావ్ అని అతని యింటికి దగ్గర్లో వున్నావిడ గుప్పుమనిపించింది అంతే! ఆ వార్త దావానలంలా వ్యాపించి పోయింది కానీ ఎవరికీ నమ్మశక్యం కావటం లేదు

పరాయి మగాడితో సంబంధం వుందని అనుమానం వస్తేనే భార్యని క్షణం తన యింట్లో వుండనివ్వడే యీ దేశంలో మగాడు! అటువంటిది ఒకసారి లేచిపోయి పరాయి మగాడితో రెండు సంవత్సరాల పాటు కాపురం చేసి వచ్చిన ఆడదాన్ని తిరిగి భర్త తన గడప తొక్కనీయటమా?! ప్రేమతో ఆదరించటమా! అసంభవం! యిది కలలో కథల్లో కూడా వూహించటానికి వీలు లేనిది అటు సూర్యుడు యిటు వుదయించినా వుదయించ వచ్చును కాని



గోపాల్రావ్ తిరిగి పంకజాన్ని తన యింటికి తీసుకురావటం అనేది జరిగే విషయం కాదు

అదే కనుక జరిగితే అది పంకజం లేచిపోయిందన్న వార్తకన్న ఆశ్చర్యకరమైనది ఘోరమైనది కూడాను!

అందరూ సందిగ్ధావస్థలో కొట్టుమిట్టాడుతున్నారు ఆడవాళ్ళు తమ మగవాళ్ళని ఏదో పని మిషమీద గోపాల్రావ్ యింటికి వెళ్ళి పంకజం వుందో లేదో చూసి రమ్మంటున్నారు పంకజం కనుక కనుపించకపోతే మరి ఆమె వచ్చింది నిజమా అబద్ధమా అని తేల్చుకునేందుకు చిట్కాలు చెబుతున్నారు అవి వీధి గదిలో వుండే చెప్పుల జతల సంఖ్య అందులో ఆడవాళ్ళ చెప్పులు వున్నాయా అనేది ఒకటి లంగాలు చీరలు జాకెట్లు ఆఖరికి బాడీలు కాని ఏవైనా ఆ యింట్లో ఎక్కడైనా పడివున్నాయా అన్న విషయం పరిశీలనగా చూసి రమ్మన్నారు

అయినా దీనికింత బయం చిట్కాలు రహస్యాలు ఎందుకు డైరెక్టుగా గోపాల్రావ్‌నే అడిగేస్తే పోదూ అని కాస్త ధైర్యం తెగింపు నిర్మొహమాట తత్వం ఎదుటి వాళ్ళని తమ మాటలు కించపరిచినా బాధపెట్టినా ఫర్వాలేదు అనుకునే తత్వం వున్న ఆడవాళ్ళు తమ మగవాళ్ళ కిస్తున్న సలహాలు యివి

మగవాళ్ళకి విషయం ఏవిటో తెలుసుకోవాలనీ ఖంగారుగానూ ఆత్రంగానూ వుందికానీ గోపాల్రావ్ ఏమైనా అనుకుంటాడేమోనని లోపల్లోపల బయంగా వుంది ఎందుకంటే అతనితో సన్నిహితంగా తిరిగిన వాళ్ళు కనుక అతని మంచితనం సున్నితత్వం తెలిసినవాళ్ళు కనుక ఆడవాళ్ళ సలహాల మేరకు ప్రవర్తించటానికి కాస్త జంకుతున్నారు

ఆడవాళ్ళు వాళ్ళని విసుక్కుంటున్నారు

యింతలో నే ఒక సంఘటన జరిగింది

గోపాల్రావ్‌కి ముఖ్య స్నేహితుడు ప్రాణస్నేహితుడు అయిన చిదంబరం ఏదో పని వుండి కామేశ్వర్రావ్ యింటికి వచ్చాడు ఆఫీసుకి

# తిరిగి రాలేని వసంతం

వెళ్ళేముందే ఆ పని తెముల్చుకుని వెళ్దామని అతని వుద్దేశ్యం! కామేశ్వర్రావ్‌ది గోపాల్రావ్ పక్క యిల్లే చిదంబరం యింకో పేటలో వుంటాడు

తమ యింటివైపే వస్తున్న చిదంబరాన్ని లోపల్నుంచి చూసిన కామేశ్వర్రావ్ గబగబా వీధి గుమ్మం దగ్గఱకి వచ్చి నిలబడ్డాడు అతనికి నాలుక మహా దురదగా వుంది చిదంబరం గుమ్మం దగ్గఱకి రావటంతోనే ఈ వార్త విన్నారా మీరు? గోపాల్రావ్ పంకజాన్ని మళ్ళీ తెచ్చుకుని యింట్లో పెట్టుకున్నాట్ట! అంటూ వూదేశాడు చిదంబరం చెవుల్లో అందుకు ఆశ్చర్యంగా నోరు వెళ్ళబెడతాడనుకున్నాడు కామేశ్వర్రావ్

చిదంబరం అందుకు విరుద్ధంగా చిరునవ్వు నవ్వాడు

కామేశ్వర్రావ్ స్టన్ అయ్యాడు

చిదంబరం లోపలికి వచ్చి కూర్చుంటూ తను వచ్చిన పని చెప్పాడు

కామేశ్వర్రావ్ ముందీ విషయం చెప్పండి! గోపాల్రావ్ లేచిపోయిన బార్యని మళ్ళీ తీసుకొచ్చాట్ట! మీ మొహం చూస్తే మీకు ముందే తెలుసున్నట్టుగా వుంది ఈ విషయం!

అవును! గోపాలం నాకు పది రోజులక్రితమే చెప్పాడు బార్యని తీసుకొస్తానని!

ఆవిడగారి ప్రియుడేమయ్యాడండీ అన్నగారూ? కామేశ్వర్రావ్ బార్య లోపల్నుంచి వచ్చింది ఆవిడ అడిగిన తీరు చిదంబరానికి అసహ్యం కల్గించింది

ఏమవుతాడమ్మా! పెళ్ళయిన ఆడదాన్ని లేవదీసుకుపోయేవాడు మంచివాడవుతాడా!

అటువంటి దగుల్బాజీ వెధవ వలలో పడటం ఈ అమ్మాయి దురదృష్టం అమాయకత్వమూను!

దురదృష్టమా! దొబ్బిడాయా! బరితెగించింది! అయినా ఒకసారి లేచిపోయిన ఆడదాన్ని మళ్ళీ తెచ్చుకోవటం ఏవిటండీ చోద్యం కాకపోతేనూ!

ఏం చేస్తాడమ్మా! వాడికి ఆవిడమీద వున్న ప్రేమానురాగాలు అలాంటివి! ఆ మనిషి తన ఎదురుగా తిరుగుతూ సుఖంగా బ్రతికితే చాలు అనుకుని తృప్తిపడే అమాయకుడు!

యింకో క్షణం అక్కడ నిల్చుంటే ఆవిడ నోట్నుంచి ఏం మాటలు వినవలసి వస్తుందో అన్నట్టుగా ఆవిడకా అవకాశం యివ్వకుండా కామేశ్వర్రావ్‌తో తను వచ్చిన పని తేల్చుకుని గబగబా వెళ్ళిపోయాడు చిదంబరం

కామేశ్వర్రావ్ బార్యవైపు తిరిగి నిజంగా గోపాల్రావ్ దేవుడే! లేకపోతే

అతని మాట పూర్తి కానేలేదు దేవుడా! దెయ్యమా! ఈయనగారి కెన్ని తిరుగుళ్ళున్నాయో! అలాంటివాడు కాకపోతే సిగ్గు అబిమానం పౌరుషం లేకుండా లేచిపోయిన పెళ్ళాన్ని మళ్ళీ తిరిగి తెచ్చుకుంటాడా? మళ్ళీ పెళ్ళి చేసుకోలేదూ అంటే మంచివాడు అనుకున్నాం నానా తిరుగుళ్ళు వుండగా యికపెళ్ళాం ఎందుకు పెళ్ళెందుకు?

కామేశ్వర్రావ్ బార్య ఆలోచనకి విస్తుపోయాడు కానీ అయిదు నిముషాల తర్వాత అతనికీ బార్య మాట నిజమే అన్పించింది లేకపోతే పంకజం లాటి బార్యని తిరిగి గుమ్మం తొక్కనీయటం ఏవిటి? కామేశ్వర్రావ్ దంపతులు ఏకాబిప్రాయానికి వచ్చేశారు

మరో అయిదు నిముషాల్లో పంకజం రాక నిర్ధారణ ఆ చుట్టు పక్కల అందరికీ అందజేయబడింది

ఔరౌరా! ఎంత విడ్డూరం! నమ్మలేక పోతున్నాం సుమా!

అందరికీ ఒకటే ఆరాటం!

యింతకీ గోపాల్రావ్ దేవుడా దెయ్యమా అని! పంకజం రానంతవరకు శ్రీరామచంద్రుడే అయ్యాడు!

ఆఖరికి చాలసేపు తర్జన బర్జనలు వాదోపవాదాలు అయ్యాక గోపాల్రావ్ కూడా ఒక తిరుగుబోతే అయ్యుండాలి అన్న నిర్ణయం జరిగింది మెజారిటీ అబిప్రాయం అలా వుంది

మైనారిటీ అబిప్రాయం సందిగ్ధంలో వుంది

మైనారిటీ గ్రూప్ వాళ్ళు మెజారిటీ గ్రూప్‌తో కొంత సేపట్లో ఎలాగూ కలవక తప్పదని వాళ్ళ నమ్మకం!

కుళ్ళిపోయిన ఈ సంఘంలో ఓ మనిషి ఈ సంఘంలో సభ్యుడు అంత మంచిగా ఔదార్యంగా క్షమాహృదయంతో విశాలమైన మనస్సుతో ప్రవర్తించటానికి ఎటువంటి పరిస్థితుల్లోనూ వీలు లేదు ఒకవేళ అలా ప్రవర్తించాడూ అంటే దాని వెనకాల ఏదో చెడువుండి తీరాలి! అంతే! అది ఈ సంఘనీతి! సిద్ధాంతం!

పంకజం రాక నిర్ధారణ కాగానే వాళ్ళ యింటికి వెళ్ళి పంకజాన్ని చూసి శల్యపరీక్ష చేసి రావాలన్న తహతహ నిల్చున్న చోట నిలవ నీయటం లేదు ఆ చుట్టుపక్కల ఆడవాళ్ళని ఎప్పుడు మొగళ్ళు ఆఫీసులోకి పోతారా పిల్లలు స్కూళ్ళకి పోతారా పంకజం మీద దండయాత్ర చెయ్యాలని వుంది



# తిరిగి రాలేని వసంతం

వాళ్ళకి మొగుళ్ళు ఎల్లలు వెళ్ళకుండానే వెళ్ళొచ్చుగాని చాల సేపు కూర్చునేందుకు వుండదు పంకజాన్ని క్రాస్ ఎగ్జామ్ చెయ్యటం హడావుడి అయిపోతుంది వచ్చింతర్వాత ఆమె వయ్యారాల్ని నంగనాచితనాన్ని మూకవుమ్మడిగా కూర్చుని తిట్టుకునేందుకు తీరిక వుండదు పంకజాన్ని చూసి వచ్చిం తర్వాత ఆ బావావేశాన్ని అణచి పెట్టాలంటే! అమ్మో! అది జరిగే పనా! అది వాళ్ళ బాధ!

అందర్నీ స్కూళ్ళకి ఆఫసులకి పంపి అయిదారుగురు ఆడవాళ్ళు కలసి పంకజం యింటికి బయలుదేరారు వాళ్ళకి బరించలేనంత ఎక్సైటింగ్‌గా వుంది ఏదో అద్భుత విషయం జరగబో తోందన్నట్టు వాళ్ళ గుండెలు దడదడ కొట్టుకుంటున్నాయ్ బి ఎ వున్న వాళ్ళకి అది పెరిగిపోతోంది!

తలుపు దగ్గరకి వెళ్ళాక నువ్వంటే నువ్వనుకుని ఎలాగో ఒకరు తలుపు మిద టక టక శబ్దం చేశారు

అయిదు నిముషాలకి తలుపులు తెరుచుకున్నాయ్!

పంకజం గుమ్మంలో వున్న వాళ్ళని చూసి అశ్చర్యపోలేదు తను చేసిన నిక్రుష్టపు పనికి యిటువంటి పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుందని ఆమెకి ముందే తెలుసు

కానీ లోపలికి రండి అని చెప్పే శక్తి కూడా లేకపోయింది ఆమెలో వీళ్ళకి పట్టరానంత అశ్చర్యంగా వుంది పచ్చగా మిసమిసలాడుతూ వుండే పంకజం చిక్కి శల్యమైపోయి వుంది కళ్ళు జీవం లేనట్టుగా వున్నాయ్ వాళ్ళ చూపులు సూదుల్లా గుచ్చుకుంటున్నాయ్ ఆమెని

ఎలాగో శక్తి అంతా కూడదీసుకుని లోపలికి రండి! అంది బిలబిల మంటూ లోపలికి వెళ్ళి కూర్చున్నారు ఎవరికీ సంబాషణ ఎలా ప్రారంబించాలో అర్థం కాలేదు ఆఖరికి ఎలాగో ఒక లావు పాటావిడ అడిగింది ఎప్పుడొచ్చావ్? ఆ అడిగిన తీరులో విపరీతమైన వ్యంగ్యం అసహ్యాబావం నిండి వున్నాయ్

పంకజానికి గొంతు పెగిలి మాట రావటం లేదు ఆమెకి తను ఎంత ఘోరమైన నీచాతి నీచమైన తప్పు చేసిందో యిప్పుడు తెలుస్తోంది సిగ్గుతో ఆమె మనస్సు చచ్చిపోతోంది పశ్చాత్తాపంతో ఆమె కృంగిపోతోంది అందుకు తోడు గోపాల్రావ్ మంచితనం మునుపటి లాగానే అతను చూపించే ప్రేమానురాగాలు ఆమెకి చచ్చిపోవాలనే కోరికని కలుగజేస్తున్నాయ్ అంతకన్న అతను తనని వాంసేస్తేనే బావుండుననిపిస్తోందా మెకి

యిన్నాళ్ళూ ఎక్కడున్నావ్? యింకో గొంతు ప్రశ్నించింది

ఆ ! ఈ ప్రశ్నతో తడబాటుగా కళ్ళెత్తి చూసింది పంకజం ఆ కళ్ళలో తప్పు చేశానన్న న్యూనతా బావం కీకారణ్యంలో చుట్టూ పులుల మధ్య చిక్కుకున్న ఆడవల్లె కళ్ళలో కనబడే హృదయ విదారకమైన బీతి ఒకదానితో ఒకటి పోటి పడుతున్నాయ్ ఆమె జవాబు చెప్పలేకపోయింది

మరుక్షణంలో చేతుల్లో మొహం దాచుకుని పెల్లుబికి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోవటానికి ప్రయత్నం చేయసాగింది యిటువంటి పరిస్థితుల్లో తను ఎడ్చినా అది ఎదుటి వాళ్ళకి నంగనాచితనం గానూ వంకరగానూ అన్పిస్తుందని ఆమెకి తెలుసు

చేసిందంతా చేసి యిప్పుడేడిస్తే ప్రయోజనం ఎం వుంది? ఆడదానికి హద్దు జంకు అనేవి వుండాలి! అతని పరువు మంటగలిపావ్! యింత జరిగినా మళ్ళీ తిరిగి తెచ్చుకున్నాడూ అంటే మేం నమ్మలేక పోయాం!

నీ బర్తకి ఎం తక్కువని పరాయి మగాడితో లేచిపోయావ్?

మా అందరికీ తలవంపులు తెచ్చావ్! ఆడజాతికి ప్రాతినిద్యం వహిస్తూ అందొ కావిడ

పరామర్శ అలాంటి మాటలతో సాగిపోయింది చక్రవర్తి వివరాలు అడిగారు పంకజం ఏం సమాదానం చెప్పలేదు వంచిన తల ఎత్తలేదు అదే పరిస్థితి యించుమించుగా రెండు రోజుల కోసారి పంకజం ఎదుర్కోవలసి వచ్చింది ఓ నెల రోజుల పాటు పంకజం అంటే ఆ చుట్టుప్రక్కల వాళ్ళకి జూ లోకి తెచ్చిన కొత్త వింత జంతువయి పోయింది నెల రోజులయ్యేసరికి కాస్త పాతబడింది పంకజం చుట్టుపక్కల జనానికి చాల లోకువయి పోయింది

గోపాల్రావ్ సాయంత్రం ఆపీస్ నుంచి రాగానే అతన్ని పట్టుకుని నన్ను ఎందుకు తీసుకొచ్చారు? మీ మంచితనాన్ని నేను బరించలేను! అంటూ ఎడ్వటం చేసేది

గోపాల్రావ్ మంచిమాటలతో ఓదార్చేవాడు

నువ్వెలాంటి దానివయినా నాకు నువ్వు కావాలి నాకు తెలిసిందల్లా అదొక్కటే! అంతే! అనేవాడు

(పంకజానికి యిప్పుడు రెండు కొత్తపేర్లు వచ్చాయ్ లేచి పోయింది చెడిపోయింది )

కానీ నెలరోజుల తర్వాత పంకజం వేసిన అదే ప్రశ్నకి గోపాల్రావ్ సమాధానంలో కాస్త మార్పు వచ్చింది నేను తీసుకు రాకపోతే ఎక్కడికి వెళ్తావ్? ఆ చక్రవర్తి గాడు కొట్టి కొట్టి నీప్రాణాలు తీసుండేవాడు నీ సవతి తల్లి నిన్ను వాళ్ళ గుమ్మం తొక్కనిస్తుందా?

అతను పంకజాన్ని తీసుకు వచ్చేటప్పుడు ఆమె తనక్కావాలని తీసుకు తెచ్చుకున్నాడు ఎవరూ తీసుకు వెళ్ళటల్లేదు కనుక అనే ఆలోచనే రాలేదప్పటికి అప్పుడు ఎవరు ఎచ్చి మేం తీసుకు వెళ్తాం అన్నా ఒప్పుకునే వాడేకాదు యిప్పుడు ఆ ఆలోచన అప్పుడప్పుడు ఒక్క క్షణం మారుతూ వుంటుంది

అందుక్కారణం వుంది ఎవరైనా మంచిపని చేస్తే వాళ్ళ మీద వున్న గౌరవం పెరుగుతుంది అందుకు విరుద్ధంగానూ విచిత్రంగానూ యిప్పుడు గోపాల్రావ్ అంటే ఆపీస్‌లోనూ చుట్టు పక్కలా కూడా తేలిక బావం ఏర్పడిపోయింది

ఈ నెలరోజుల్లోనూ అతని హృదయాన్ని క్షోబపెట్టే సంఘటనలు చాలానే జరిగాయ్ ఒకసారి ఆఫీస్‌లో ఒకతనకి మరో చోట పెద్ద వుద్యోగం రావటంతో పెద్ద హోటల్లో పార్టీ యిచ్చాడు పార్టీలో మందు కూడా వుంది పార్టీ మంచి రసపట్టులో వుండగా ఒక పక్కగా కూల్‌డ్రింక్ సీసా ఎదురుగా పెట్టుకుని ఏదో ఆలోచిస్తున్న గోపాల్రావ్ దగ్గఱకి కామేశ్వర్రావ్ తూలుతూ వచ్చాడు ఏవిఁటోయ్ గోపాలం అంత డల్‌గా వున్నావ్? నీకు హుషారెక్కించే మంచి ఎట్టలు ఈ హోటల్లో ఎవైలబుల్! ఏర్పాటు చెయ్యమంటావేమిటి? అతని మాటలు ముద్దుగా వస్తున్నాయ్ కామేశ్వర్రావ్‌ని యిటు వంటి స్థితిలో చూడటం గోపాల్రావ్‌కేం కొత్త కాదు ఎవరు ఏ పార్టీ యిచ్చినా అందులో మందు లేకపోతే ఒప్పుకోడు వాళ్ళచేత బలవంతంగా ఏర్పాటు చేయిస్తాడు వూరికే దొరికింది కదా అని బాగా ఎక్కిస్తాడు కాని గోపాల్రావ్‌తో యిలా మాట్లాడటం యిదే మొదటిసారి అతను విస్తుపోయి చూస్తున్నాడు కామేశ్వర్రావ్ అలా అడగ్గలిగాడూ అంటే అందుక్కారణం కూడా అతనికి అర్థం అయింది అతని మనస్సెలాగో అయిపోయింది

యింకా చాటిందుగ్గురూ! మీ పంకజం లేచిపోయినా అంత లైట్‌గా తీసుకున్నావంటే నువ్వూ గ్రంధసాంగుడివి రసకుడివి అయ్యుంటావులే కమాన్! జాయినట్! విస్కీ గ్లాస్ తెచ్చి గోపాల్రావ్ నోటికందించాడు అతనికి గుండె ఆగినట్టుగా అయింది అతనికో కొత్త విషయం అర్థమవుతోంది అంటే తన చుట్టు పక్కల వాళ్ళ అబిప్రాయం యిదా! యింతలో ముకుందరావ్ వచ్చాడక్కడికి హలో గురూ! మీ పంకజం రంబలా వుంటుందిట కదా! ఒక్క నైటు నాకు ఛాన్సివ్వు గురూ! నువ్వూ మాఫ్రెండ్‌వని ఈ మద్యే తెలిసిందిలే! అయినా ఎంగిలి కూడేగా! వాడు తాగుబోతు తిరుగుబోతూను గోపాల్రావ్ ఆవేశంతో చెయ్యెత్తాడు


వాళ్ళిదివరకు గోపాల్రావ్ ఛాయల కూడా వచ్చేవాళ్ళు కాదు

పక్కనున్న ఎవరో ఆ చెయ్యి పట్టుకుని రబస జరుక్కుండా ఆపారు యిక ఒక్కక్షణం కూడా అక్కడ నిలవలేనట్టుగా యింటికి బయలు దేరాడు పార్టీ యిస్తున్న శంకరం గోపాల్రావ్‌ని ఆపటానికి ప్రయత్నిస్తూ అన్నాడు వాళ్ళన్నారని మనం కోపగించుకుంటే ఎలా? లోకం తీరే అంత! నీబార్యని మళ్ళ నువ్వు తీసుకు రావటం తప్పు యిది నలుగుర్ధూ అనుకుంటున్న మాటే!

ఆరోజు నుంచి గోపాల్రావ్ హృదయంలో తుపాను చెలరేగింది తను చేసిన పని తనమిదనే యిలా దెబ్బ తీస్తుందని వూహించలేక పోయాడు అతనిలో రేగిన తుపాను వుధృతం రోజు రోజుకి పెరిగిందే తప్ప తగ్గలేదు పువ్వు లాంటి సుకుమారమైన మనసున్న అతను ఆ తుపాను దాటికి తట్టుకోలేక పోయాడు అతనిలోని మనస్సనే పువ్వు ఎప్పుడో రాలిపోయి మటి తో కలిసిపోతోంది

# కాలోహి దురతిక్రమః

## ధర్మపథం




ముందు జరగబోయేది ఎలాగూ జరుగుతుంది. దానిని ఆటంక పరచడం సాధ్యం కాదు. విధి నిర్ణయం ఎలాటిదో ఇది కూడా అట్టిదే అని తెలుసుకోవాలి. కాల శబ్దానికి యముడని అర్థం చెప్పుకుంటే మృత్యువును దాటడం కూడా అసాధ్యమనే విషయాన్ని గ్రహించవచ్చును. ఈ సంగతి తోచిన యెడల ధైర్యం లేని వారికి దిగులు కలగడం స్వభావం. దిగులువల్ల మనస్సు చెడిపోవడమే కాకుండా శరీరానికి అనారోగ్యం కలుగుతుంది. అది క్రమ క్రమంగా రోగానికి కారణమవుతుంది.

"జరగవలసినది ఎలాగూ జరగక తప్పదు. దానికోసం శ్రమ పడి ప్రయత్నం చెయ్యడం వ్యర్థం" అనే అభిప్రాయంతో కొందరు ఏ విషయాన్నీ పట్టించుకోకుండా ఉంటారు. వివాహాది విషయాల్లో కూడా "ఎక్కడ ఘటన ఉంటే అక్కడే జరుగుతుంది" అని ఉపేక్షాభావం కలవారూ లేకపోలేదు. అలాగని ప్రయత్నం మానుకొని గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోలేము గదా! కాలాన్ని మనం ఎదిరించలేకపోయినా ధైర్యంతో ప్రయత్నిస్తే నడమ అవాంఛనీయ సంఘటనలు సంభవించకుండా చేసుకోవచ్చు. మన ప్రయత్నంవల్ల ఒకప్పుడు వ్యతిరేకంగా ఉన్న కాలం అనుకూలంగా మారవచ్చును. ఎప్పుడు తల్లి గర్భం నుంచి నేలపై పడ్డామో, ఎప్పుడో ఒకప్పుడు నేలలో కలిసిపోక తప్పదని అప్పుడే తెలుసుకుంటాం. కాని ఆ విషయాన్ని ఎప్పుడూ అనుకుంటూ ఉండం. అల్ప కాలంలోనే మరణం సంభవిస్తుందని అనుకుంటే - ఏ కార్యకలాపాలూ జరగనే జరగవు. జీవితం శాశ్వతమనే దృష్టితోనే నిత్యకృత్యాలతో పాటు అభివృద్ధి సాధనకు అన్ని విధాలా కృషి చెయ్యవలసి ఉన్నది. ఎట్టి క్లిష్ట పరిస్థితులనైనా ధైర్యంతో ఎదుర్కొనడానికి గట్టి ప్రయత్నం చెయ్యాలి. అధైర్యపడక ధైర్యంతోనూ, పట్టుదలతోనూ ఉంటే అనుకున్న పనులు నెరవేరగలవు. "కాలం దాటరానిది" అని అను కుంటూనే ఉంటే మనిషి క్రుంగిపోవడం తప్ప మరే ప్రయోజనమూ కనబడదు.

–బులుసు వేంకట రమణయ్య

---

అతనికి తెలిసిందల్లా ఒక్కటే. అది అతనికి పంకజం మీద వున్న ఈ సంఘం వూహించలేని , అర్థం చేసుకోలేని పిచ్చి ప్రేమ. ఆ ప్రేమతోనే ముందు ముందు తాను ఎదుర్కోబోయే అవమానాల గురించి వూహించకుండా తీసుకొచ్చాడు తన యింటికి అమె చేసిన చెడు అతని మనస్సుని క్షోభపెట్టినా అమెమీద అసహ్యాన్ని కల్గించలేదు. చక్రవర్తి ఆమెను హింసిస్తుంటే చూడలేక పోయాడు.

అమాయకమైన నిష్కల్మషమైన అతని మనస్సుకి ప్రేమించటం ఒక్కటే తెలుసు.

కానీ సంఘం వూరుకోలేదు. గోపాల్రావ్ తమకి దూరంగా వున్నత శిఖరం మీద వుంటే దానికి కన్నెర్ర అయింది. అతన్నీ నానా విధాలా అవమానించి, రెచ్చగొట్టి క్షోభపెట్టింది. క్రిందకి జారిపోయేలా చేసింది.

అప్పుడే ప్రారంభించాడు అతను మనశ్శాంతి కోసం మందుకొట్టడం.

సంఘం అతని చేత తాగించింది.

కానీ పంకజాన్ని పువ్వుల్లో పెట్టి చూసుకునేవాడు.

అందుకు సంఘం ఈర్ష్యతో భగ్గుమంది!

* * *


కాల గర్భంలో నాలుగు సంవత్సరాలు గడచిపోయాయ్. యిప్పుడు గోపాల్రావ్ యిరవై నాలుగ్గంటలూ తాగుతూనే వుంటాడు. పంకజాన్ని కొడుతూ వుంటాడు. తను పెద్ద త్యాగం చేశానని విరుచుకు పడుతూ వుంటాడు భార్యమీద. మత్తు దిగిపోయాక అప్పుడు పశ్చాత్తాపపడినా అది మళ్ళీ మత్తులోకి వెళ్ళే వరకే.

పంకజం ఆ యింట్లోంచి ఏదో ఒకరోజు నెట్టివేయబడు తుందేమోనన్న అనుమానం సంఘానికి వచ్చింది.

చివరిగా ఒక్కమాట! యిదికేవలం కల్పిత కధకాదు. ఈ సంఘంలో గోపాల్రావ్‌లాంటి మంచివాళ్ళు వున్నారు. కానీ వాళ్ళకి మనోధైర్యం, ఆత్మబలం తక్కువై చివరికి చేసిన మంచికి ఫలితం లేకుండా చేస్తున్నారు. గోపాల్రావ్ మంచితనానికి తోడు సంఘాన్ని పూచిక పుల్లలా తీసి పారేయగల మనస్ధయిర్యం వుండి వుంటే బంగారంలాంటి అతని మంచితనానికి పరిమళం కూడా వచ్చి అతని జీవితం నందనవనం అయ్యేది. అతను తన జీవితంలోకి మళ్ళీ వసంతం తెచ్చుకోవాలనుకున్నా సంఘం దాన్ని రానివ్వలేదు. □

# స్కేలింగ్! స్కేలింగ్!!

డా॥ కె ఎల్ వి ప్రసాద్




అనుపమకి అన్నీ అనుమానాలే! తనకు తెలీదు ఎవరైనా చెబితే ఓ పట్టాన నమ్మదు చివరికి సమస్య తీవ్రతరమయ్యే వరకు ఎదుటివారి సలహాకు విలువ యివ్వదు ఎ విషయంలోనైనా యిది సాద్యం కావచ్చును గాని ఆరోగ్యం విషయంలో మాత్రం తీవ్ర పరిణామాలను తెచ్చిపెడ్తాయి అనుపమ విషయంలో యిలా జరగకూడనిదే జరిగింది

ఆమె రోజుకు మూడుసార్లు ముంగిట్లో అద్దం ముందు కూర్చొని అదే పనిగా పళ్ళు తోముకుంటూంటుంది చూచేవాళ్ళకు ఆమె దంత సంరక్షణ విషయంలో చాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లుగ కన్పిస్తుంది గాని ఆమెది శాస్త్రయపరమైన దంతదావనం కాదని పైగా అదే పనిగ గంటలకొద్ది బ్రష్ చేయడం వల్ల పళ్ళకు లాబం కంటే హాని ఎక్కువ కలుగుతుందని కొద్దిమందికి మాత్రమే తెలుసు

శాస్త్రయ పద్ధతిలో పళ్ళు తోముకోని పరిస్థితిలో ఎన్నిసార్లు పళ్ళు తోముకున్నా ఎన్ని గంటలు పళ్ళు తోముకున్నా జరగకూడని పని ఒకటి జరుగుతూంటుంది దీన్నే గార పట్టడం అంటారు వాడుక పదంలో దీన్ని టార్టార్ అంటారు గానీ అసలు పేరు కాల్క్యులస్ కాల్క్యులస్ అనేది గట్టిపడిపోయిన పంటి మీది పాచి ఇది అనేక లవణాల లాలాజల పదార్థాల మిశ్రమం నోటిలోని బాక్టీరియా కుటుంబాలకు మంచి ఆశ్రయం కాల్క్యులస్ ఎర్పడడం అనేది ఒక్క రోజులో జరిగేది కాదు పలుచని పొరలు ఒక దానిపై ఒకటి యేర్పడి కొన్ని సంవత్సరాలకు గట్టిపడిపోయి పంటికిగట్టిగా పట్టి ఉంటుంది

కాల్క్యులస్ అనేది కేవలం పంటి మీదనైనా వుండవచ్చు లేదా చిగురు క్రింద కూడ ఉండవచ్చు అయితే యిది పంటికి ఎలాంటి నష్టాన్ని కల్గిస్తుందన్నది తెలుసుకుందాం

గారలో నివాసం యేర్పరచుకున్న బాక్టీరియాల చర్యలు వుధృతమయి ఎప్ప పన్ను వ్యాది యేర్పడవచ్చు ఇలా కాకుండా కాల్క్యులస్ చిగురు మీద ఆధిపత్యాన్ని వహించడం వల్ల ఆ ప్రాంతంలోని చిగురుతో పాటు దౌడ ఎముక కూడ కరిగిపోయే ప్రమాదముంది ఈ పరిస్థితిని చాలమంది చివరి క్షణాల వరకు కూడ పట్టించుకోరు గార వల్ల చిగురు అరిగిపోయినట్లయితే పంటి మూలం బయటపడి చల్లదనాన్ని వేడిమిని పులుపును బరించలేకుండా చేస్తుంది ఇలాంటి పళ్ళకు డెర్మోసల్ సెన్సోపాం వంటి పేస్టులు కొంత వరకు ఉపశమనాన్ని కలిగించినప్పటికి అవి కేవలం తాత్కాలికం మాత్రమే!

తరువాత గార వల్ల గారలోని బాక్టరియాల వల్ల వ్యాది చిగురుకు పెరియో డాంటల్ పొరకు సోకితే పెరియోడాంటల్ పొర కరిగిపోయి పంటి కుదురులోన పంటికి పటుత్వం తగ్గిపోతుంది అలాంటి పరిస్థితుల్లో పళ్ళు కదలడంగాని ఒక చోట నుంచి మరో చోటికి స్థానభ్రంశం చెందడంగాని జరగవచ్చు ఇలా పళ్ళు ఉన్న స్థలం నుంచి మరో చోటికి జరిగిపోవడాన్ని పెథోలాజికల్ మైగ్రేషన్ ఆప్ టీత్ అని అంటారు కొన్నిసార్లు పళ్ళు కదిలి వూడిపోవచ్చు కూడ!

వీటన్నింటిని మించి పళ్ల పొర గార పేరుకొని పోయి ఉండడం వల్ల నోటి నుంచి బరించలేని దుర్వాసన వెలువడుతుంది నోటి దుర్వాసన అనేది ఎంతటి ప్రియమైనవారి మధ్యనైనా కూడ అసహ్యాన్ని కలిగిస్తుంది దీన్ని పోగొట్టుకోవడం కోసం చాలమంది రకరకాల మందులు వాడేస్తుంటారు వీటివల్ల తాత్కాలికంగా నోటి దుర్వాసన పోతుందే కాని పదే పదే పునరావృతమవుతుంటుంది

కనుక మందులు వాడే ముందు పంటిపై జమ అయివున్న గారను తీయించేసుకోవాలి గార పరిస్థితిని ఎర్పి దానిని తీసివేయడానికి రెండుమూడు దపాలుగా దంత వైద్యులను దర్శించాల్సి వుంటుంది ఇలా గారను తొలగించి శుభ్రం చేయడాన్ని పళ్ళు కడగడం అనిగాని స్కేలింగ్ అనిగాని అంటారు

స్కేలింగ్ చేయించుకొంటే పళ్ళు కదిలిపోతాయని నొప్పులు విపరీతంగా పుడ్తాయని ముఖం వాచి ఆంజనేయుడి మూతిలా తయారవుతుందని వూహించి బయపడుతుంటారు ఇది కేవలం అపోహ మాత్రమే అయితే కొన్ని సందర్భాలలో స్కేలింగ్ చేయించుకొన్న తరువాత అవసరమయిన మందులు వాడాల్సి వచ్చినప్పుడ అశ్రద్ధ చేస్తే పై లక్షణాలు కన్పించవచ్చు కాని పళ్ళు కదలవు

మరి అప్పటికి వ్యాది ముదిరి కేవలం పళ్ళు గార పట్టుతోనే దౌడయి నిలబడివుంటే ఆ గారను తొలగించగానే ఎళ్ళల్లో కదలిక కన్పించడం సహజమే! కొంతమందిలో యిలా కదిలే పళ్లకు వైరింగ్ చేయించుకోవడం వల్ల కొద్దిగా పళ్ళు గట్టిపడవచ్చు కాని ఎక్కువగా కదులుతున్న పళ్లను తీయించేసుకుని పళ్ళు కట్టించుకోవటమే ఉత్తమం ఒకటి రెండు పళ్లకు సైతం కట్టుడు పళ్ళను అమర్చుకొనే సదుపాయం లేకపోలేదు

గారవల్ల చిగురు చివరికంటే అరిగిపోయిన సందర్భాలలో స్కేలింగ్ చేయించుకొన్నప్పటికి ఆ చిగురు తిరిగి పెరగదు కాని ఆ స్థానంలో జింజయివల్ గ్రాప్టింగ్ చేయించుకోవచ్చు అయితే యీ సదుపాయం చాల తక్కువ చోట్ల లబ్యమవుతుంది

నోటి దుర్వాసన అనేది కేవలం పళ్లపై గార ఎర్పడడం వల్లనే వస్తున్నట్లయితే స్కేలింగ్ చేయించుకొన్న వెంటనే చాలమట్టుకు ఆ లక్షణం తగ్గిపోతుంది ఆ తర్వాత క్లోరోహెక్సిడిన్ అనే పుక్కిలించే మందును గ్లాసు గోరు వెచ్చని నీటిలో పది పన్నెండు చుక్కలను తీసుకొని కొద్ది కొద్దిగా పుక్కిలించడం వల్ల కొద్ది రోజులలోనే నోట దుర్వాసన మాయమవుతుంది మరి నోటి దుర్వాసన ఎందుకు ఫస్తున్నదో ముందు దంత వైద్యులచే నిర్ణయించబడిన తరువాత చికిత్స త్వరితగతిని జరిగిపోతుంది

ఈ స్కేలింగ్ అనేది మంచి పలువరుస వున్న వారిలో కనీసం సంవత్సరాని కొకమారు చేయించుకొన్నా పలువరుస అస్తవ్యస్తంగా వున్నవారు మాత్రం తప్పనిసరిగా ఆరునెలల కొకమారు చేయించుకోవడం ఆరోగ్యకరం

స్కేలింగ్ చేయించుకోవడం వల్ల పళ్ళు పటుత్వాన్ని తిరిగి పొందుతాయి ఇది చేయించుకోవడం వల్ల పళ్ళు కదులుతాయనిగాని పంటి నొప్పులు ఎక్కువవుతాయని గాని వూహించడం మూర్ఖత్వమే అవుతుంది

తెలిసి తెలియని విషయాల వల్ల మనం విపరీతంగా భయపడ్డమే గాకుండా యితరులను కూడ బయపెట్టడం అనేది మంచి పని అనిపించుకోదు □

# ప్రశ్నావళి



-కె.రామలక్ష్మి

## ఎన్ వి పి తెనాలి

★ రామలక్ష్మిగారూ నేను నాల్గు సంవత్సరాల నుండి ఏమియు చేయక సోమరిగా తిని తిరుగుతున్నా తలితండ్రులను బాధపెడుతున్నాను నాకు మీరిచ్చే సలహా?

● వయసు వచ్చేక తిని తిరిగి తల్లితండ్రులను బాధపెడుతున్నానని తెలిసాక మీకు యింకొకరి సలహా దేనికి? ఆ పని చేయడం మానాలిగాని పుత్రులకి దేశం పుణ్యభూమి కనుక మీకు యిన్నాళ్ళు సుఖంగా సాగింది ఇదే ఏ అమెరికాలో నో అయితే వూహించలేరు తల్లితండ్రులపై భారం కాకుండా వుంటే చాలు సహాయం చేయకపోయినా పరవాలేదు ఏదో ఒక పని కూలీ నాలీ అయినాసరే దొరికింది చేసి స్వంతంగా తినాలన్న నిర్ణయం చేసుకోండి ముందు బాధపెడుతున్నానన్న జాలి కాదు పౌరుషం కావాలి

★ నేను 10వ తరగతి నాలుగు సంవత్సరాలుగా తప్పిన తరువాత చదువు జోలికి పోలేదు

● అందరికి చదువే రావాలని రూలు లేదు ఏదో పని చేయడానికి తర్ఫీదు పొందడం తప్పుకాదు ఏ మెకానిజమేనా యిష్టమైతే దాల్లోనే చేరి ఉపాది దారి చూడాలి ఎన్ని రకాల పాలిటిక్నిక్ స్కూళ్ళు లేవు కావలసింది పట్టుదల ఇప్పటికీ మించిపోయింది లేదు

## ఎన్ వి వి పి కపిలేశ్వరపురం

★ పురుషుడు మోసగించిన స్త్రీకి కనీసం సానుభూతి చూపిస్తారు కాని స్త్రీ ఒక పురుషుణ్ణి మోసం చేస్తే అందరూ హీనంగా చూస్తారతణ్ణి ఎందుకనో?

● ఎంతో బలవత్తరమైన కారణం లేకుండా ఓ స్త్రీ అలా మోసం చేయలేదన్న నమ్మకం

## ఎల్ ఎస్ ఎన్ కోటబొమ్మాళి

★ వరకట్నం తీసుకోవడంపై మీ అభిప్రాయం?

● పెళ్లాన్ని పోషించలేని వాళ్ళు పెళ్లి మాట తలపెట్టకూడదు డబ్బు పుచ్చుకుని పెళ్లి చేసుకోడం మగాడికి పరువు తక్కువ ఆడదానికి అవమానం

★ ప్రేమకు అంతం ఎమిటి?

● పెళ్లి!

## వి ఎల్ తిరుపతి

★ అక్కయ్యగారికి మీ జవాబులు చదువుతూ వుంటే ఎరికి వారికి కూడా ఎంతో ధైర్యంగా వుంటుంది డబ్బు ముఖ్యమని చేయరాని పనులు చేస్తూ అప్పుల బాదలు విచారించక ప్రాణాలు తీసే వారిని ఏమి చెయ్యాలి స్వీయ లోపాలు తప్పులు చూసుకోక ఎదుటివారిలో తప్పులు ఎత్తి చూపి మంచివారు కాదనేవారి నేమనాలి

● కలియుగంలో రాక్షస జాతి యిది అంచేత వీరికి దూరంగా వుండడం మినహా ఏమి చెయ్యలేము

## ఎన్ ఎస్ ఎస్ ఎమ్ పిఠాపురం

★ స్త్రీకి మనస్సూ ప్రేమా లేదని నా అభిప్రాయం మీరేమంటారు?

● మగవారు మీ ఈగో దెబ్బతియ్యడం నా కిష్టంలేదు మీ అభిప్రాయమే రైటన్న మీ నమ్మకం అలాగే వుంచుకోండి ఎ అమాయకురాలేనా రక్షింపబడుతుందేమో □

నీ పెండ్రుకలు నాకిస్తే రోజూ రెండు పూటలు అన్నం పెడతాను!



సీరియల్

# వసంతగీతం

దేవినేని ఉష

(గత సంచిక తరువాయి)

అతని మనసు బాగోలేదు మనసులో బాధ ఎవరికైనా చెప్పుకోవాలనిపించింది అందుకు అను తప్ప వేరే ఆప్తులు లేరనిపించింది సాయంత్రం అను హాస్టల్‌కు వచ్చాడు ఇద్దరూ పబ్లిక్ గార్డెన్స్‌కు వచ్చారు కృష్ణ మనసులో వ్యథ అంతా అనుకు చెప్పాడు

వింటున్న అను మొహం పాలిపోయింది మాలతి అంటే కృష్ణకు ఎంత ప్రేమో, ఆమెతో వివాహానికి ఎంత ఉవ్విళ్ళూరుతున్నాడో అనుకు తెలుసు

చీకటిలో మగ్గిపోవాల్సిన తన జీవితానికి వెలుగుబాట చూపిన తన దేవుడికి తన గురించి అపకారం జరగడం అను భరించలేకపోయింది

'నేను పాపిష్టిదాన్ని కృష్ణగారూ! నా నీడ సోకినందుకు మీ జీవితం బూడిద అవుతోంది అంటూ మొహం కప్పుకుని ఏడవసాగింది

కృష్ణ ఎంతో వారించాడు 'అనూ! నువ్విలా బాధపడతావంటే నేనసలు నీకు చెప్పేవాడిని కాదు నా గుండెలో బరువు ఉంచుకోలేక నీకు చెప్పాను అంటూ ఆమెకు ఎంతో నచ్చజెప్పాడు

మాలతి ఎడ్రెస్ ఇవ్వండి నేను లెటర్ వ్రాస్తాను అంది కృష్ణ అను బలవంతంమీద మాలతి ఎడ్రెస్ ఇచ్చాడు

భారమయిన హృదయాలతో ఇద్దరు చెరో బస్ ఎక్కారు

మరో నాలుగు రోజులు కృష్ణకి అతి భారంగా నడిచాయి పెళ్ళి సంబంధం మాట అటుంచి అనవసరంగా అపనిందలపాలు అయ్యానే అన్న భావం అతన్ని క్రుంగదీస్తుంది ఒకప్పుడు అను ఈ బాధతోనే జీవితాన్ని ఇలా చేసుకుంది అని గుర్తు వస్తోంది

మాలతి నుండి లెటర్ వచ్చింది.

'కృష్ణగార్కి, మీ లెటర్ చదివాను మీ మంచి మనస్సు అర్థం చేసుకున్నాను నా భర్త కేవలం మొదటగా నాకే ప్రాదాన్యత ఇవ్వాలి మీకు ఆమెతో ఎటువంటి కళంకం లేకపోయినా మీ గురించి చెడుగా అందరికీ తెలిసిపోయింది వారందరి మనసుల్లోని అనుమానాలు నేనెలా తొలగించను?ఆమెకు జాలితో అంత సాయం చేసారు ఆమెను వివాహం చేసుకుని మీ రెందుకు ఉద్ధరించకూడదు? మనసులు విరిగాక ఇక మనవులు సంతోషంగా ఎలా ఉంటాయి? కాబట్టి జరిగిందానికి క్షమాపణలతో

మాలతి

కృష్ణకి మతి పోయింది 'డామిట్ చదువుకుంది అర్థం చేసుకుంటుందని ఆశించాను కసిగా లెటర్ చింపి ముక్కలు చేసాడు

ఆ రాత్రి అతనికి శివరాత్రి అయింది తెల్లారేసరికి జ్వరం వచ్చేసింది ఇంటావిడ వచ్చి చూసి హడావుడి చేసింది డాక్టర్‌ను పిలిపించింది కృష్ణకు స్పృహ లేదు

ఆరోజు, మర్నాడు కూడా కృష్ణ జ్వరంతోనే తెలివి లేకుండా ఉన్నాడు ఇంటాయన లీవ్ లెటర్ వ్రాసి బ్యాంక్‌లో పర్మిషన్ తెచ్చాడు

ఆ సాయంత్రం ఆపీసు స్టాప్ అంతా వచ్చి చూసారు వాళ్ళలో ఎవరో రామనాథంగారికి కృష్ణ, అనుల గురించి చెప్పి ఉండొచ్చు అలా అని వారికి కృష్ణతో విరోధం లేదు జెలసీతోనూ, సరదాతోనూ చెప్పి ఉండొచ్చు

చివరగా అను వచ్చింధి ఆమెను చూసి అందరూ కళ్ళ సైగలు చేసుకున్నారు

అను మద్యాహ్నం కృష్ణ ఆఫీస్‌కు పోన్ చేసింది మేనేజర్ కృష్ణకు జ్వరం సంగతి చెప్పాడు

పబ్లిక్ గార్డెన్స్ నుండి వచ్చేసాకా అను మాలతికి లెటర్ వ్రాసింది త్వరలోనే ఆమె నుండి క్షమాపణలతో లెటర్ వచ్చింది కృష్ణను కలిస్తే అతనికే ప్రమాదం అనుకుని కృష్ణను కలువలేదు కానీ ఇవాళ ఏదో ఉండబట్టలేక కంపెనీనుండి కృష్ణకు ఫోన్ చేసింది జ్వరం అని విన్నాకా ఇక ఉండలేకపోయింది వచ్చేసింది

డాక్టర్ వచ్చాడు అందరూ పక్కగా నిలబడ్డారు కృష్ణ కళ్ళు విప్పి చూడటంలేదు టైపాయిడ్‌లో దిగింది చాలా జాగ్రత్తగా చూడాలని, లేకపోతే హాస్పటల్‌లో చేర్చమని డాక్టర్ చెప్పాడు

అమ్మో టైఫాయిడే! ఇక్కడ ఎవరు చూస్తారు? హాస్పటల్‌లో జేరుద్దాం వాళ్ళ ఇంటికి టెలిగ్రాం ఇద్దాం' అన్నారు ఇంటివాళ్ళు

ఆయన్ని నేను చూసుకుంటాను ఇక్కడే ఉంచుదాం అను నిశ్చలంగా అంది అందరూ తలలు తిప్పారు

ఇంటివారికి అను పరిచయమే కృష్ణ అనుని పెళ్ళి చేసుకుంటాడు కాబోలని అంతా అనుకునేవారు దాంతో వాళ్ళకు బెంగ తీరిపోయింది కృష్ణను అనుకు అప్పగించేసారు

★ ★ ★ ★ ★ ★ ★ ★

వారం రోజులు గడచిపోయాయి కృష్ణకు జ్వరం తగ్గు ముఖం పట్టింది ఈ వారం రోజులూ అను కంపెనీకి సెలవుపెట్టి కృష్ణను కంటికి రెప్పలా చూసుకుంది

కృష్ణకు మగత విడిపోయింది మొదట అనుని చూసి ఆశ్చర్యపోయాడు అను చేసిన సేవల గురించి ఇంటామె చెప్పింది కృతజ్ఞతగా చూసాడు

ప్రస్తుతం జ్వరం తగ్గిపోయింది అను ఆ రోజు కృష్ణకు చారుతో పథ్యం పెట్టింది అది తినటానికి కూడా అతనికి ఓపిక లేకపోయింది అను బలవంతంమీద కొద్దిగా తిన్నాడు

"కృష్ణగారూ! మీ నాన్నగారికి లెటర్ వ్రాయనా? అడిగింది

వద్దు అను! వాళ్ళు కంగారు పడతారు కాస్త ఓపిక వచ్చాకా నేనే వెళతాను ఇప్పటికే నీకు చాలా శ్రమ కలిగింది నువ్వు హాస్టల్‌కు వెళ్ళిపో బలహీన స్వరంతో అన్నాడు

మిమ్మల్ని ఈ స్థితిలో వదలి ఎలా వెళతాను మీరు ఆరోగ్యవంతులు అయ్యాకా వెళతాను ఇప్పటికే నావల్ల మీకు పెద్ద అన్యాయం జరిగి పోయింది ఇక ఆరోగ్యం కూడా పాడు చేసుకుంటారా?' అను కళ్ళలో నీళ్ళు తిరిగాయి

నాకేం అన్యాయం జరిగింది! పేలవంగా నవ్వాడు

మీరు మాలతికి వ్రాసిన లెటర్‌కు జవాబు వచ్చిందా?"

'వచ్చింది" నిర్లిప్తంగా అన్నాడు

ఆమె నిరాకరించి ఉంటుంది అందుకే మీ మనసు బాగా గాయపడింది దాంతో ఇలా జ్వరం తెచ్చుకున్నారు అవునా?"

జరిగిన కథ–6 మాలతిని చూడటానికి పెళ్ళి చూపులకై మద్రాసు వెళ్ళుతాడు కృష్ణ కృష్ణ మాలతి ఒకరినొకరు నచ్చారు హైదరాబాదుకి తిరుగు ప్రయాణంలో అను పరిచయమైంది కృష్ణకి రాంబాబు చేతిలో నుండి తప్పించుకొని వచ్చి కృష్ణ ఆశ్రయం కోరింది అను ఆమెను ఒక వర్కింగ్ ఉమెన్ హాస్టల్లో చేర్పించి ఆమెకు గవర్నమెంట్ జాబ్ ఇప్పిస్తాడు కృష్ణ కృష్ణ పెళ్ళి మాలతితో నిశ్చయమైంది అను తన జీతంలో జరిగిన చేదు సంఘటనలను కృష్ణకి చెప్పసాగింది అనుతో సినిమా హాలులో మాలతి తండ్రి కంట పడ్డాడు కృష్ణ మాలతి వాళ్ళు కృష్ణ సంబందం వదులు కుంటున్నట్లు మద్రాసు నుంచి ఉత్తరం వచ్చినట్లు సుబ్బారావుగారి నుండి కృష్ణకు ఉత్తరం వచ్చింది అను కథ అంతా ఉత్తరంలో రాసి మాలతికి పోస్ట్ చేసాడు కృష్ణ

బలహీనంగా నవ్వాడు 'బాగుంది నేను రమ్మంటే జ్వరం వస్తుందా?

'ప్లీజ్ మీరు లేచి తిరిగేవరకూ నన్ను ఇక్కడ ఉండనివ్వండి ప్రాధేయపడింది

వచ్చిన పేరు ఎలానూ వచ్చింది తనకు లేచి నిలబడే శక్తి లేదు ఈ పరిస్థితుల్లో అనును ఇక్కడ ఉండనివ్వటం తనకే మంచిది అనిపించింది

"అలాగే అంటూ తలూపాడు

* * * * * * *

పదిహేను రోజులు ముందుకు జరిగాయి కృష్ణకు బాగా తగ్గిపోయింది అను ఇంకా ఇక్కడే ఉంది ఒక ఆడా, మగ ఒక ఇంట్లో ఉంటే నిగ్రహం కోల్పోతారన్న నిజం అబద్ధం చేసారు కృష్ణకు ఎంతసేపు మాలతి ఎందుకిలా చేసిందా అన్నబాధే అను గురించి అతడు ఆలోచించడు

ఆరోజు ఉదయం టిఫెన్ చేయాలని అను అవతలి గదిలో గోధుమపిండి కలుపుతోంది కృష్ణపేపర్ చూస్తూ పడుకున్నాడు దగ్గరగా వేసి ఉన్న తలుపు తోసారు ఎవరో తలఎత్తి చూసి సంభ్రమంగా నిలబడ్డాడు

సుబ్బారావుగారు చేతిలో బ్యాగ్‌తో నిలబడి ఉన్నారు

జ్వరం అటగా? ఏ కనీసం మాకు తెలియపర్చాలని తోచలేదా? అంతలో మేం విరోధులం అయ్యామా? వస్తూనే ఆయన నిష్టూరాలు ఆడసాగాడు

ముంటు గదిలో మగగొంతు విని అను ఇవతలకు రాలేదు ఎవరైనా మగవాళ్ళు వస్తే కృష్ణ పిలిస్తేనే వెళుతుంది లేదా ఈ గదిలోనే ఉండిపోతుంది

కృష్ణ ఒక పావుగంటకు సుబ్బారావుగార్ని శాంతపర్చాడు కృష్ణకు జ్వరం అని కాంపౌండ్‌లోకి అడుగుపెట్టగానే ఆయనకు ఇంటివాళ్ళు చెప్పారు

చాలా నీరసం అయిపోయావురా! పదిరోజులు శలవుపెట్టి నాతో వచ్చేయి' శాంతపడిన ఆయన అన్నాడు

'అలాగే వస్తాను" ఒప్పుకున్నాడు

అవును! నీకిదేం పని? తెచ్చి కొంపలో పెట్టావట?' మళ్ళీ ఏదో గుర్తురాగా అడిగాడు, 'నాన్నా మీరు ఒకటి విని ఒకటి అనొద్దు" అంటు అనూ"! పిలిచాడు

అతని పిలుపుకు ఈ గదిలోకి వచ్చిన అను సుబ్బారావుగార్ని చూస్తూనే కొయ్యబారిపోయింది ఆయనా ఆమెను చూడగానే అగ్గిమీద గుగ్గిలం అయ్యాడు

భ్రష్టురాలా! నువ్వా అక్కడ అంత వెలిగించి చివరకు ఇక్కడకు వచ్చి నాకొడుకు జీవితాన్ని నాశనం చేస్తావా? నీ మూలంగానే వాడు మనసుపడిన సంబంధం చెడిపోయింది, ఇంకా ఎన్ని కొంపలు కూలుస్తావు? అరుస్తున్నాడు

అను వణికిపోయింది ' వద్దు నన్ను అలా అనకు ఇందులో నా తప్పేంలేదు అంటూ వెక్కి వెక్కి ఏడవసాగింది

కృష్ణ ఆమె దుఃఖం చూడలేకపోయాడు జాలిగా అతని హృదయం కరిగిపోయింది

"నాన్నా నేను చెప్పింది విని అప్పుడు అరువు' అంటూ సుబ్బారావుగారి అరుపులు ఆపించి అను కథ అంతా చెప్పాడు అందులో సుధాకర్ పాత్ర ఎంత ఉందో వివరించాడు

అంతా అడ్డు రాకుండా విన్నాడు సుబ్బారావుగారు,"ఇదంతా నిజమేనరా!' అనుమానంగా చూసాడు అను వచ్చి ఆయన కాళ్ళకు అల్లుకుపోయింది మామయ్యా! నమ్ము ఆయన చెప్పినదంతా నిజమే మా అమ్మమీద ప్రమాణంచేసి చెప్తున్నాను అంది

మామయ్యా!" కృష్ణ ఆశ్చర్యపోయాడు

నాన్నా! అను మీకు తెలుసా! ఇందాక కూడా అక్కడేదో చేసిందని అంటున్నారు?" అడిగాడు ఆశ్చర్యంగా

ఈ పిల్ల నా చెల్లెలు కూతురు బాబు!' ఆయన కంఠం వణికింది

కృష్ణ ఆశ్చర్యపోయాడు,' అంటే అనూ నీ కథలో మీ మేనమామను గురించి చెప్పావు ఆయనేనా మా నాన్న'? అడిగాడు

అవును కానీ మామయ్యే మీ నాన్న అని నాకు తెలీదుగా! వెక్కిళ్ల మధ్య చెప్పింది

సుబ్బారావుగారు దుష్టుడు, దుర్మార్గుడు కాదు రామనాధంగారు పరుషంగా వ్రాసిన లెటర్ మూలంగా కృష్ణను అనాల్సి వచ్చింది కాని ఆయనకు



# వసంతగీతం

కుత్సితం తెలీదు. మనసు నవనీతం కృష్ణ చెప్పిన కథ, అను దుఃఖం ఆయన మనసులో అనుమానాలను పూర్తిగా కడిగివేసాయి.

"ఊరుకోమ్మా!" అంటూ అనుని భుజాలు పట్టిలేపారు. చెల్లెలి కూతురు మీద ఆయనకు వాత్సల్యం పెల్లుబికింది.

"నన్ను నమ్ము మామయ్యా!" దీనంగా అంది.

"అలాగేనమ్మా! నమ్ముతాను" మనస్ఫూర్తిగా చెప్పారు. అను కళ్ళు తుడుచుకుని టిఫెన్ చేయసాగింది.

ఆ సాయంత్రం వరకు అను అక్కడే ఉంది. మేనమామకు కమ్మగా వండిపెట్టింది. మామయ్య కొడుకు అని తెలిసాక కృష్ణతో మాట్లాడాలంటే సిగ్గుగా ఉంది కృష్ణ అను ఫీలింగ్‌లు గ్రహించలేదు తండ్రితో మాట్లాడుతూ ఉండిపోయాడు.

ఇంటివాళ్ళు వచ్చి కృష్ణ జ్వరంమాట, అతనికి అను చేసిన సేవా గొప్పగా చెప్పారు అను మౌనంగా ఉండిపోయింది. ఆమె చేసే జాబ్ గురించి కృష్ణ తండ్రితో చెప్పాడు.

ఆ సాయంత్రం త్వరగా వారిద్దరికి వంటచేసి అక్కడ పెట్టింది

"కృష్ణగారూ! నేను ఈ పూట హాస్టల్‌కు వెళ్ళిపోతాను" కృష్ణతో చెప్పింది.

"అలాగే వెళ్ళు అనూ! ఇన్నాళ్ళు ఇక్కడ ఉండిపోయినందుకు సుమిత్రాదేవి ఏమైనా అంటారేమో నేను వచ్చి చెప్పనా?" అన్నాడు.

"అఖరలేదు. ఆవిడ దగ్గర మొదటే పర్మిషన్ తీసుకున్నాను అంతేకాదు మీకు జ్వరం తీవ్రతలో ఆవిడ వచ్చి మిమ్మల్ని చూసి పర్మిషన్ ఇచ్చారు "

"కృష్ణా ఒకపని చేయరా!" సుబ్బారావుగారు ముసిముసిగా నవ్వుకుంటూ అన్నారు.

"ఏమిటి?" అడిగాడు

"ఎటూ మాలతి సంబంధం చెడిందిగా' అను నీకు వరసైన పిల్ల దాన్ని పెళ్లాడేయి."

కృష్ణ మొహం వెలవెలా పోయింది. అను వదనంలో తళుక్కుమని ఒక మెరుపు మెరిసి మాయం అయింది.

"నాన్నా! మాకు ఇప్పటివరకు ఆ అభిప్రాయం లేదు' కంగారుగా వారించాడు.

"ఇప్పుడు తెచ్చుకోండిరా' అభిప్రాయందేముంది ? అంత ఎగబడి, రామనాథం వాళ్ళు క్షణంలో వాళ్ల అభిప్రాయం మార్చుకోలేదా? ఇదీ అంతే "

అనూ ఏదో పని ఉన్నట్లానిలా లేచి బైటకు. వెళ్ళిపోయింది. కృష్ణ ఆలోచనలో పడ్డాడు

తను మాలతిని ప్రేమించిన మాట నిజమే కానీ ఆమె తనని దారుణంగా గాయపర్చింది అదే మనసులోపెట్టుకుంటే జీవితం సాగదు. తన వంటరితనానికి ఒకతోడు కావాలి. ఆ తోడు మాలతి కానప్పుడు మరొకరైనా, అనూ ఐనా ఒకటే అపనిందలతో అల్లాడుతున్న అనుకు పెళ్లి కావడం కష్టం, అటువంటి ఆమె జీవితానికి ఒక ఆలంబన ఇవ్వటం తప్పులేదు. అను అంటే తనకు అభిమానం ఉంది. దాన్ని ప్రేమగా మార్చుకుంటే సరే అనుకున్నాడు

"ఏరా మాట్లాడవు?" సుబ్బారావుగారు పిలిచారు. 'నా సంగతి సరే, అనూ సంగతి కనుక్కోవాలిగా?" చిన్నగా నవ్వాడు.

"ఆపిల్ల కాదంటుందా? అనూ!" అని పిలిచారు బైట నిలబడ్డ అను లోపలకు వచ్చింది.

"అను మా అబ్బాయిని చేసుకుంటావా?" సూటిగా అడిగారు

అను చాలా సేపు మాట్లాడలేదు.

"చెప్పమ్మా?" తిరిగి అడిగారు.

"మామయ్యా! నాకవరిపైనా ప్రేమ, దోమా లేదు. మీ అబ్బాయి మాలతిని మనసులో పెట్టుకోకుండా నన్ను ప్రేమిస్తే నాకు ఇష్టమే" సూటిగా చెప్పింది

కృష్ణ నవ్వాడు. "ఇంకేం మాలతి? వాడు మనసులో అదే పెట్టుకుని కూర్చుంటాడా?" సుబ్బారావుగారు కూడా నవ్వారు.

"మతీ మా వాళ్ళంతా ఒప్పుకుంటారా? ఆ వూరు వెళ్తే ఎవరో ఒకరు మీ మనసు మారుస్తారేమో?" సందేహంగా అంది

"అంతా తెలిసాక నేనిక చెప్పుడు మాటలు ఎలా నమ్ముతాను? నేను అంతా సవ్యంగా జరిపించి ఈ నెలలో మీ వివాహం జరిపిస్తాను భయపడకు." అనుకు మాట ఇచ్చారు. అను తృప్తిగా తల వూపింది

"హాస్టల్‌కు రేపు వెళుదువుగానిలే రేపు నేనూ వెళ్ళిపోతాను ఇప్పుడు చీకటి పడిపోతోంది." అంటూ ఆయన అనుకు చెప్పారు. అను అక్కడే ఉండిపోయింది.

కాసేపటికి ఆయన లేచి "నేనలా కాసేపు తిరిగి వస్తాను" అంటూ బైటకు వెళ్ళిపోయాడు.

గదిలో కృష్ణ, అను మాత్రమే మిగిలిపోయారు అతనితో మాట్లాడాలన్నా, అతని వేపు చూడాలన్నా ఎన్నడూ లేని సంకోచంగా ఉంది.

"ఏంటి అనూ! అలా మౌనంగా అయిపోయావు?" పిలిచాడు

"ఏమీ లేదు" కంగారుగా అంది.

"నాతో పెళ్ళి నిజంగా ఇష్టమేనా?"

అను సిగ్గుపడిపోయింది తల వంచేసింది.

కృష్ణ దగ్గరగా వచ్చాడు " చెప్పు అనూ" ఆమె గడ్డం సున్నితంగా పైకెత్తుతూ మృదువుగా అడిగాడు.

ఏదో తెలీని భావనతో అను శరీరం వణికిపోయింది.

"నాకు పెళ్ళి చేసుకోవాలనే ఉంది. అది మీరే అయితే నాకు మరి ఇష్టం" కళ్ళు మూసుకుని అంటున్న అను ఆగిపోయింది

"ఆగిపోయావేం చెప్పు?" రెట్టించాడు

"మీరు మాలతిని మనసులో పెట్టుకుని నన్ను సరిగా ప్రేమించగలరో, లేదో అని నా భయం."

" ఫలించని ప్రేమ మనసులో పెట్టుకుని కుమిలిపోవటానికి నేనేం దేవదాసును కాను. నాపేరు కృష్ణ" నవ్వుతూ అన్నాడు

"అలా అయితే నాకు పూర్తిగా సమ్మతమే"

"అనూ, దైవ లీల చూశావా? మనిద్దరికి రాసి పెట్టి ఉంది. ఇక మాలతితో ఎలా జరుగుతుంది? అందుకే ఆ దేవుడు కథ మార్చాడు" అన్నాడు.

"అవునండీ" అంది అను ఆమె. మనసు శరీరం ఊహా లోకాల్లోకి తేలిపోతోంది. ఆమె తలను వంచి పల్చని, ఎర్రని పెదవులు చాలా మృదువుగా ముద్దాడాడు కృష్ణ. అను ఒళ్ళు ఝల్లుమంది అన్నీ మర్చిపోయి ఆ హాయిని అనుభవిస్తూ ప్రశాంతంగా కళ్ళు మూసుకుంది తన జీవితానికి ఇది "వసంత గీతం" అనుకుంది

(అయిపోయింది)

## శివోక్తం

(ప్రఖ్యాత కన్నడ కవి సర్వజ్ఞ వచనాలు ఆధారంగా)

చిలువ కోరల యందున గలదు విషము
కత్తివాదర యందునే గలదు విషము
కరుణ లేనట్టి నరునుడి గలదు విషము
ఖలుని సర్వాంగముల యందు గలదు విషము

రాజ రక్షణ లేనట్టి రాజ్యసీమ
పట్టె మంచము లేనట్టి పడుక నిదుర
ప్రాణనాధుడు లేనట్టి పడతి బ్రతుకు
జలముపై వ్రాసినట్టి యక్షరసమమ్ము

చేత కాసులు లేనట్టి జీవనమ్ము
పాప లొకరైన లేనట్టి కాపురమ్ము
ముద్దు ముచ్చట లేనట్టి పుట్టినిల్లు
కనగ నిమూడునుం దుఃఖ కారణములు.

– కనమలూరు వెంకట శివయ్య

# అంతర్యం

బెహరా వెంకట సుబ్బారావు

రాత్రి బోజనం అయాక మంచంమిద పడుకొనివున్న తల్లిని పలకరించాడు రాంబాబు

నిద్ర పోతున్నావా? అమ్మా!

చివాల్న లేచి కూర్చుంది తల్లి

లేదు బాబూ! నీ బోజనం అయిందా? ఆప్యాయంగా అడిగింది

తల్లి పక్కనే మంచంమిద కూర్చున్నాడు రాంబాబు వెనుక గదిలో అర్ధాంగి లలిత వంట గిన్నెలు సర్దుకొంటోంది ఎన్నాళ్లనుంచో ఆ విషయం తల్లిని అడగాలనుకొంటున్నాడు రాంబాబు లలిత దగ్గర లేనప్పుడు అడగాలి ఆ పూట ధైర్యం చేసి తల్లిని అడగాలనుకొన్నాడు కాని అడగడానికి ధైర్యం చాలడం లేదు

ఇప్పుడే చేసేనమ్మా! నీ పలహారం అయిందా? అడిగాడు

ఆఁ ఉప్పు పిండి చేసింది నీ పెళ్లాం! తల్లి మాటల ఉచ్చారణలో ఈసడింపూ చికాకూ ధ్వనించాయ్ తల్లి మాటల తీరుకే తా నడగాల్సిన విషయానికి చాలా దగ్గర సంబందం వుంది సందర్భం కుదిరింది లలిత దగ్గర లేకపోవడంతో సమయం కూడా బావుంది

అమ్మా! నే నొకటి అడుగుతా! కోపం తెచ్చుకోవు కదా! నానుస్తూ అని అడిగాడు

అడుగుబాబూ! కోపం ఎందుకు? అని తల్లి లాలనగా అనడంతో ధైర్యం వచ్చింది రాంబాబుకి

లలిత నీ మాట కెప్పుడూ ఎదురు సమాదానం చెప్పదు! నవు చెప్పనట్టు నడచుకొంటుంది కదమ్మా! నెమ్మదిగా అన్నాడు

అవున్రా! ఇప్పుడు కాదన్నవాళ్లెవ్వరు? అంది తల్లి అనుమానంగా చూస్తూ

అదేనమ్మా! ఎవరూ కాదనరు! మరి అలాంటప్పుడు దానిని ఏవో ఎత్తిపొడుపు మాటల్తో సాదిస్తా వెందుకమ్మా! అదెంతో బాద పడోతుంది అనేసి తల్లి మొహంలోకి బయంగా చూశాడు రాంబాబు

తల్లి మొహంలో మందహాసం కన్పించింది

ఓరి పిచ్చి సన్నాసి! పెళ్లాంమిద నీ కెంతబిమానంరా! అది వుండాలిలే! లలిత నీకు పెళ్లాం అయితే నాకు కోడలు! ఈ యింటికి పెద్దదాన్ని! నే నిక్కడ వున్నంతకాలవూఁ నా అబీష్టానుసారం ఈ యింట్లో పనులు జరగాలి!

మద్యలో నే అందుకొన్నాడు రాంబాబు.

అదేనమ్మా లలిత నీ ఆజ్ఞను జవదాటదుకదా! నూతిలో దూకమన్నా దూకుతుంది ఆమద్య నీకు జ్వరం వచ్చినప్పుడు ఆ మూడు రోజులూ అదెంత కొట్టుకుపోయిందో నీకు తెలీదు! ఆ మూడు రోజులూ నీ దగ్గరే పడుకుంది!

నేను మాత్రం ఎలా కాదనగలనురా! నేనంటే దానికి వల్లమాలిన అబిమానం!

అవునుకదా! అయినా దానిని ఏదో దానికి సాదిస్తూనే వుంటావ్! నీ అంతర్యం అవగాహన కావడం లేదు! అన్నాడు మరోసారి ధైర్యం చేసి

ఏ మూడో యేట మా అత్తగారు పోయారు! మీ మామ్మని నువ్వెరగవు! మా అత్తగారికి యింతకు ఎదిరెట్లు సేవ చేసేదాన్ని! అయినా ఆమె నన్నెంతగానో సాదించేది! నిల్చుంటే తప్పు! కూర్చుంటే తప్పు అవునంటే అపరాధం! కాదంటే కోపం! ఆమె చూస్తుండగా మీ నాన్నగారి కెదురుగా నిలబడ్డానికే బయం వేసేది! మా అత్తగారి దగ్గర నే నెన్ని ఆరళ్లు పడ్డానో ఆ బగవంతునికి తప్ప ఎవరికీ తెలీదు నువ్వంటున్న నా సాదింపు అందులో వెయ్యోవంతు కూడా వుండదు!

తల్లి మాటలకి నివ్వెరపోయాడు రాంబాబు వెంటనే మ ట్లాడలేకపోయాడు కొంత తేరుకొన్నాక అన్నాడు

ఆ నాడు కోడలుగా ఎన్నో బాదలు పడ్డాక

బాద కాదురా! క్షిత్ర క్షోబ అనుబవించా! మీ నాన్నగారికి తెల్సినా తల్లి దగ్గర నోరు కదిపేవారు కాదు! నాది అతి చాదస్తం! మడీ ఆచారం అంటాను! ఈకాలం పిల్లలకి అది నచ్చదు! నేనేదో అంటే నీ పెళ్లాం మనసు కష్ట పెట్టుకొంటోంది కాబోలు! నాకేవిరా! ఇంకా ముగ్గురు కొడుకులున్నారు! చిన్నవాడివి కదా అన్న మమకారంకొద్దీ నీ దగ్గరుండాలనిపిస్తుంది! నీ అన్నలూ వదినలూ నన్ను పువ్వుల్లో పెట్టి పూజించుకొంటారు! నీ పెళ్లానికి కడుపు పోయి సుస్తీ చేసిందని ఓసారి రమ్మని నువ్వు ఉత్తరం రాస్తే మనసుండబట్టక వచ్చాను

తల్లి అపార్థం చేసుకొందనీ కోపం తెచ్చుకొందనీ గ్రహించిన రాంబాబు తడబడ్డాడు బయపడ్డాడు తల్లిని ప్రసన్నరాలునిగా చేసుకోవాలనే తాపత్రయంలో పడ్డాడు


అవునమ్మా! నువ్వొచ్చావు కాబట్టే అది తేరుకొంది! ఆ మాటే నీ కోడలు కూడా అంటుంది నేనిలా అడిగానని మరోలా అనుకోకమ్మా! ఈ విషయం లలితతో అనకు!

నీ పెళ్లాం చాలా నీర్సంగా వుందిరా! ఒక్కర్తీ చేసుకోవడం కష్టం! మీ ఆపీసరుగార్ని బతిమాలుకొని మన అనకాపల్లికి బదిలీ చేయించుకో! ఈ విశాఖపట్నంలో మూడొందలు యింటద్దె పోసి ఎలా బతుకుతావురా! అక్కడ సొంతిల్లు వుంది కదా! అందరవూ కల్సి వుండొచ్చు!

సంవత్సరంనుంచి మా ఆపీసరుగార్ని అడుగుతూనే వున్నానమ్మా! ఈమారు గట్టిగా ప్రయత్నం చేస్తా! అంటూ లేచాడు రాంబాబు

★ ★ ★ ★ ★ ★

రాంబాబు ఎనిమిది సంవత్సరాల క్రితం మొట్ట మొదటి సారిగా హైదరాబాద్‌లో వుద్యోగంలో చేరాడు అక్కడ ఆరేళ్లు పని చేశాడు ఉద్యోగంలో చేరిన మర్నాటినుంచి విశాఖపట్నం రిజిన్‌కి ట్రాన్స్‌పర్ కోసం ప్రయత్నం మొదలు పెట్టాడు ఆరేళ్లు గడిచాయ్ బదిలీ కాలేదు తన దూరపు బంధువైన ఎమ్మెల్లేగారి ద్వారా మంత్రిగార్ని కల్సుకొన్నాడు భూమ్యాకాశాల్ని ఏకం చేసనంత పని



చేసాడు ఎలాగైతేనేం విశాఖపట్నం రీజిన్‌కి ట్రాన్స్‌ఫర్ అయింది అయితే విశాఖపట్నం రీజినల్ ఆఫీసులో వేసారు తాను కోరుకొన్న అనకాపల్లి దొరకలేదు అన్న చింత విశాఖపట్నం వచ్చిన సంతోషంలో కొట్టుకుపోయింది హైదరాబాదు నుంచి విశాఖపట్నం ట్రాన్స్‌ఫర్‌చేసే అధికారం హైదరాబాదు డైరెక్టరుగారికే వుంది అయితే యిప్పుడు విశాఖపట్నం నుంచి అనకాపల్లి బదిలీ చేసే శక్తి నిత్యం తాను కలిసి కొలిచే బాస్‌కే వుంది నెలకోసారైనా తన అభ్యర్థనను బాస్‌కి జ్ఞప్తికి తెస్తూ భజన చేస్తూనే వుంటున్నాడు అయినా ప్రసన్నుడు కావడం లేదు! 'చేస్తాను అని అనకపోతే పోయాడు! కనీసం పరాకుగానైనా 'చూస్తాను' అని కూడా అనడు! అతని ఆంతర్యం అర్థం కాని రాంబాబుకి చీకాకు వేసినా చిరునవ్వుతో శలవు తీసుకొని చాంబర్సు నుండి బయట పడ్తాడు

ఈమారు గట్టిగా ప్రయత్నం చేయాలని నిశ్చయించుకొన్నాడు రాంబాబు

మర్నాడు లంచ్‌టైంలో బాస్‌ని కల్సాడు ప్రత్యేకంగా అతి వినయం ఒలకపోసాడు తన విజ్ఞాపనని మరోసారి విన్నవించుకొన్నాడు చిన్న కథ అల్లాడు

మా అమ్మగారు బాగా వయసు మళ్లిన మనిషిసార్! డెబ్భై దాటాయి! కళ్ళు సరిగా కన్పించవ్! ఇంతవరకు అనకాపల్లిలో మా పెద్దన్నయ్యా ఒదినా వుండేవారు! అతనికి, రాజమండ్రి బదిలీ అయి వెళ్లిపోయారు! ఇప్పుడక్కడ ఆమె ఒక్కర్తీ వుంటోంది! నా దగ్గరకి రమ్మంటే రానంటుంది తన భర్త కట్టిన యిల్లు వదిలి రానంటుంది ఆ యింట్లోనే ప్రాణం వదుల్తానంటుంది నిన్న రాత్రి వెళ్లి చూసి వచ్చా!ఆమె ఆరోగ్యం కూడా బావులేదు! ఎలాగైనా దయచేసి నాకు అనకాపల్లి బదిలీ యిప్పించండి సార్! అక్కడ రిటైర్మెంటు వేకెన్సీ వుండనే వుంది! తమరు కరుణించాలి! ఆఖరి దశలో అమ్మకి సేవ చేసే భాగ్యం కల్పించండ్సార్!"

దీన వదనంతో ప్రాధేయపడ్డాడు

అతని జాలి గాథని ప్రశాంతంగా విని నిదానంగా అడిగారు బాస్.

'మిష్టర్ రామారావ్! నీ సర్వీసెంత?'

'ఎనిమిది సంవత్సరాలు సార్!"

నా సర్వీసెంతో తెలుసా?'

తెలీదు సార్! పాతిక సంవత్సరాలు పైనే వుండొచ్చు!'

'ముప్పైయ్యేళ్ళు!"

'అవున్సార్! మీరు ఉద్యోగంలో చేరేసరికి నేను పుట్టనే లేదు!' అన్నాడు అతి వినయంగా

"మాది అమలాపురం!"

"అవున్సార్! ఎటెన్షివ్‌గా వున్నాడు రాంబాబు

పందొమ్మిది వందల అరవై తొమ్మిదిలో నాకు ప్రమోషనిచ్చి పఠాన్‌కోటలో వేసారు అక్కడ ఆర్నెల్లు పని చేసాక డిబ్రూగర్ పొమ్మన్నారు పోయాను

అక్కడనుంచి అగర్తలా, సిమ్లా, షిల్లాంగ్ ఆ తర్వాత గౌహతి, చండీఘర్, హిమాలయా లెక్కాను అస్సాం అడవుల్లో తిరిగాను పాకిస్తాన్ మనమీద వార్ డిక్లేర్ చేసినప్పుడు డభ్భైఒకటిలో గుజరాత్ గాంధినగర్‌లో వున్నా! పన్నెండు సంవత్సరాలబాటు ఫుట్‌బాల్ ఆటలో బంతిలా ఎన్నో కిక్కులు తిన్నా! ఎన్నో అవస్థలు పడ్డా! ఈ పన్నెండేళ్ళూ నా పెళ్లాం పిల్లల్నీ రాజమండ్రిలో వదిలేసా! శలవులకి నా దగ్గర కొచ్చేవారు! అప్పుడప్పుడు నేనూ పోతూ వుండేవాణ్ని! తలమ్ముకొన్నాక మనల్ని ఎక్కడ పని చెయ్యమంటే అక్కడ చేయాలి! ఈ విషయంలో మీరు చాలా అదృష్టవంతులు! మీ అనకాపల్లి ప్రయాణానికి అంగంటకన్నా ఎక్కువ పట్టదు! బజారు కెళ్లి వచ్చి నట్టుంటుంది! ఏమంటారు?" అని ఆగారు ఆఫీసరుగారు

ఏవీ అనలేదు రాంబాబు! ఏవీ అనలేకపోయాడు మౌనంగా వుండిపోయాడు

ఒక్క నిమిషం నిశ్శబ్దంగా గడిచింది.

"ఆఁ! ఎకౌంటెంటుని ఓసారి రమ్మని చెప్పండి!" అని ఆయన అనడంతో తనను వెళ్లమన్నట్టుగా అర్థమైంది రాంబాబుకి.

చేసేదిలేక ఛాంబర్ నుండి బయట పడ్డాడు రాంబాబు. □




# హైదరాబాద్ నోట్‌బుక్

## అభినందన :-

మహిళలే ప్రధానంగా నిర్వహిస్తున్న జంట నగరాల సాహిత్య సాంస్కృతిక సంస్థలలో అభినందన అనే సంస్థకు ప్రత్యేకత ఉంది. ఎందుకంటే, ఇది పుట్టి ఐదేళ్లు అయినా ఎంతో ప్రగతి సాధించింది. ఇది పుట్టింది 1981 జనవరిలో. అప్పటి నుంచి సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు చాల నిర్వహించింది. మొట్ట మొదట సంగీతపరంగా అఖిల భారత స్థాయిలో పాటల పోటీలు నిర్వహించింది. ఈ పోటీలో రాష్ట్రంలోని నాలు గంచుల నుంచి గాయనీ గాయకులు పాల్గొని పొందారు. పుస్తక ప్రచురణ, సంవత్సరానికి నాల్గు ప్రధాన కార్యక్రమాలు, నెల నెలా ఒక కార్యక్రమం, మహిళల కోసం గ్రంథాలయం, పిల్లల కోసం కార్యక్రమం నిర్వహించడం ఈ సంస్థ లక్ష్యం. ఏటా ఏప్రెల్ చివరగాని, మే మొదటి వారంలో గాని సభ్యులందరికి విందు చేస్తారు. ఈ విందు పూర్తిగా తెలుగు వంటకాలు బొబ్బట్లు మున్నగు వాటితో హాయిగా వుంటుంది. ప్రముఖ రచయిత్రులను, రచయితలను, నటులను, గాయనీ గాయకులను సన్మానించడమూ దీని కార్యక్రమాలలో ఒకటి. శ్రీమతి మాదిరెడ్డి సులోచన అవార్డును ప్రముఖ రచయిత్రి ఎద్దనపూడి సులోచనారాణికి బహూకరించారు. ఇదిగాక పది అవార్డులు నాగయ్య, కాంచనమాల, కృష్ణరాయ, గూడవల్లి రామబ్రహ్మం, ఘుట్టూరి కృష్ణరావు, ఘంటసాల, బి. ఎన్. రెడ్డి, పెండ్యాల, రాజబాబు, రావూరి వెంకట సత్యనారాయణ– గార్ల పేరుతో ఉన్నాయి. వీటిని వరసగా, పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, డాక్టర్ శౌకార్ జానకి, కళాబంధు టి. సుబ్బరామిరెడ్డి, నాగిరెడ్డి, నీలంరాజు వెంకట శేషయ్య, బాల సరస్వతి, కమలాకర కామేశ్వరరావు, డాక్టర్ ఎస్. రాజేశ్వరరావు, అల్లు రామలింగయ్య, ఆచార్య దివాకర్ల వెంకటావధాని గార్లకు బహూకరించింది ఈ సంస్థ. ఈ సంస్థ సభ్యురాండ్రలో శ్రీమతి కె. ఉషారాణి వంటి స్నాతకోత్తర విద్యావతులు రచయిత్రులు, కుమారి ఎం. పద్మ వంటి గాయనీమణులు ఉన్నారు. ఈ సంస్థ నిర్వహించే గ్రంథాలయంలో 600 నవీనాంధ్ర గ్రంథాలున్నాయి. ఈ సంస్థ సభ్యురాండ్రు అన్ని కళలలోను ప్రవేశం కలిగి వివిధ మహిళా మండలులు జిల్లా స్థాయిలో జరిపిన పోటీలలో పాల్గొని బహుమతులు పొందారు. పిల్లల కోసం ఏటా బాలల ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్నది. ఈ ఉత్సవాలలో బాలకవి సమ్మేళనాలు, బహుమతి ప్రదానాలు ఉంటాయి. ప్రముఖ రచయిత్రుల కథలతో కొత్త కథ అనే కథా సంపుటాన్ని, ఇందిరా గాంధి జయంతి సందర్భంగా ప్రముఖ కవి కవయిత్రుల కవితలతో "అమరేందిరా" అనే కవితా సంకలనం ప్రచురించింది. ఇందిరా గాంధి జయంతిని మహిళా దినంగా పాటించి ఒక సంఘ సేవికను సన్మానిస్తున్నది. సంఘసేవా కార్యక్రమంలో మురికి పేటలకు వెళ్లి ఆరోగ్య శిబిరాలు నిర్వహించింది. మునిసిపల్ కార్పొరేషన్ సహకారంతో 1985 ఆగస్టు 15న నేత్రచికిత్సా శిబిరం నిర్వహించి వంద మందికి సులోచనలు (కళ్ల జోళ్లు) అంద జేసింది. ఏటా పది మంది ఆయారంగాల ప్రముఖులకు అవార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ సంస్థ నృత్య సంగీత కక్ష్యలను నిర్వహిస్తుంది. నృత్య విభాగంలో 40 మంది, సంగీతం– వీణా విభాగంలో 40 మంది విద్యార్థినులు ఉన్నారు. నృత్య విభాగానికి కుమారి సునీల నిర్వాహకురాలు. ఈమె నెల్లూరులో ప్రముఖ నృత్యాచార్యులు శ్రీ రామయ్య వద్ద భరత నాట్యంలో శిక్షణ పొంది ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమి పక్షాన ఢిల్లీలోని కొరియోగ్రఫీ సంస్థలో మూడు సంవత్సరాలు శిక్షణ పొందారు. ముఖ్యంగా నృత్య నాటికలలో ప్రత్యేక కృషి చేశారు. ఇంతవరకు శివాజీ, శాకుంతలం, రాధాకృష్ణ (ఎద్దనపూడి సులోచనరాణి నవల), సావేరి (వాసిరెడ్డి సీతాదేవి నవల), శూర్పణఖ, గోకుల బాల (సి. నారాయణ రెడ్డి రచన), అశోక్, బృందావనం (కోడూరు కౌసల్యాదేవి నవల) ఆధారంగా తొమ్మిది నృత్య నాటికలు సిద్ధపరచి ప్రదర్శించారు. ఆధునిక నవలలు ఆధారంగా వున్న సాంఘిక నృత్య నాటికలు జనాన్ని చాల ఆకర్షించాయని కుమారి సునీల అన్నారు. ఈమె అన్ని నృత్య రీతులలోను విదుషి గనుక, తమ నృత్య విభాగంలో ప్రధానంగా భరత నాట్యాన్ని, ఆ సందర్భాలు, ఇతివృత్తం మొదలైన వాటిని బట్టి కూచిపూడి, కథక్, ఒడిస్సి, మణిపురి మున్నగు వాటిని నేర్పుతారు. సంగీత విభాగంలో ప్రస్తుతం కర్నాటక సంగీత సంప్రదాయంలో వీణ నేర్పుతున్నారు. చిత్ర కళా విభాగాన్ని ప్రారంభించ దలచామని ఆమె అన్నారు. "నేను కొరియోగ్రఫీలో ప్రత్యేక శిక్షణ పొందాను గనుక, ఇక్కడ కూడా కొరియోగ్రఫీ విభాగం ప్రారంభించాలని ఉంది. అది మా నృత్య నాటికలకు చాల తోడ్పడు తుంది"– అన్నారు సునీల. ఈ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి జయశ్రీ సారథి. చెయిర్మన్ శ్రీ వంశీ రామరాజు, కార్యదర్శిని శ్రీమతి ఇ. భవాని శరత్. సంయుక్త కార్యదర్శిని కుమారి సునీల. శ్రీమతి భవాని శరత్ ఉత్సాహం పొంగి పొర్లుతున్న సేవాభిలాషిణి. కుమారి సునీల మితభాషిణి అయిన నృత్యవిదుషి. వీరి, తక్కిన ఈ సంస్థ సభ్యురాండ్ర శ్రద్ధాసక్తులతో ఈ సంస్థ గొప్పగా మూడు పూవులు 600 కాయలుగ అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాను.

అభినందన సంస్థ నృత్య విభాగం ప్రదర్శించిన శివాజీ నృత్య నాటికలో ఒక దృశ్యం.



## ఎక్బాల్ కవిస్మారకం:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఏప్రిల్ 18వ తేదీన ఎక్బాల్ అకాడెమి ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ఎక్బాల్ సదస్సును ప్రారంభిస్తూ, నగరంలో ఎక్బాల్ స్మారకం స్థాపిస్తామన్నారు. ఎక్బాల్ వంటి భారత సుపుత్రునికి అలాటి స్మారక చిహ్నం అర్హమైనదని అన్నారు. శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారి ఏదేశ మేగినా, ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని– అనే సందేశం, ఎక్బాల్ సందేశానికి సదృశమైనదని ఆయన అన్నారు. ఎక్బాల్ స్మారకార్థం తంతి తపాలాశాఖ వారు ప్రత్యేకంగా ముద్రించిన రెండు తపాలా బిళ్లలను ముఖ్యమంత్రి విడుదల చేశారు. ముఖ్యమంత్రి తెలుగులోను, ఉరుదూలోను ప్రసంగించినందుకు అధ్యక్షత వహించిన కేంద్ర మంత్రి శ్రీ శివశంకర్ ప్రశంసించారు. ఎక్బాల్ కవితలు భారతీయులను ఉత్తేజ పరచిందని, ఆయన జాతీయ గీతాలను



## ఎం. డి. సౌజన్యకి 'సాహితీమిత్ర' బిరుదు

వివిధ సాహిత్య ప్రక్రియల్లో గత రెండు దశాబ్దాలుగా నాటక రచయితగా, కథా, నవలా రచయితగా, బాలసాహిత్యంలో కృషి చేస్తున్న శ్రీ ఎం. డి. సౌజన్య (మహమ్మద్ నఫీజుద్దీన్) సాహితీ కృషికి గుర్తింపుగా ఇటీవల తెనాలిలో జరిగిన లయన్ డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్సులో ఆయనని 'సాహితీమిత్ర' బిరుదుతో సత్కరించారు.

## అవీ–ఇవీ–అన్నీ

## బాపట్ల లలిత కళా కేంద్రం చిత్రకళ పోటీ

బాపట్ల లలిత్ కళా కేంద్రం ఆధ్వర్యంలో 1986వ సంవత్సరానికి 15వ వార్షిక రాష్ట్ర స్థాయి చిత్రకళ, శిల్పకళ పోటీ, ప్రదర్శన జరుగుతాయి. ఈ పోటీకి సంప్రదాయ, ఆధునిక శైలిలోని చిత్రాలు, శిల్పాలతో బాటు బాతిక్, గ్రాఫిక్‌చిత్రాలను కూడ పంపవచ్చు.

ప్రతి సంవత్సరం లాగే మొదటి బహుమతి పాబ్లో పికాసో అవార్డు, రెండవ బహుమతి రాయ్ చౌధురి, అవార్డు, మూడవ బహుమతి దామెర్ల రామారావు! అవార్డులతో బాటు మరో మూడు ప్రత్యేక బహుమతులు, ఇంకా యోగ్యతా పత్రాలు కూడ ఉంటాయి.

ఈ పోటీ వివరాలు, నిబంధనలు మే నెలాఖరు లోగా కార్యదర్శి, లలిత్ కళాకేంద్రం, బాపట్ల, 522101 చిరునామాకు రాసి పొందవచ్చు.

## క్యాన్సర్ వ్యాధిని కనిపెట్టే సాధనం!

రకరకాల క్యాన్సర్ వ్యాధుల్ని ప్రాథమిక దశల లోనే కనిపెట్ట డానికి వీలుగా పరికరాలను 1985 ఆర్థిక సంవత్సరంలో రూపొందించే కార్యక్రమాన్ని జపాన్ అంతర్జాతీయ వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ ప్రారంభించనున్నది. పరీక్షకు కావలసినది కొంచం రోగి రక్తం, ఒక సాధనమూను. ముప్ఫై నిమిషాలలో సమాచారం అంతా తెలుస్తుంది. ఆ యంత్ర సాధనం అన్ని రకాల పరీక్షలు జరపుతుంది.

300 మిలియన్‌ల ఎన్‌లు (రు. 1.55 కోట్లు) యీ ప్రాజెక్టుపై ఖర్చు పెట్టబడుతుంది. ఒక ప్రైవేటు సంస్థ నాలుగు సంవత్సరాలపాటు యీ విషయంపై కృషి జరుపుతుంది. ప్రస్తుతం కాన్సర్ వ్యాధిని కనిపెట్టడానికి యింతవరకూ రేడియో యాక్టివ్ ఐసోటోప్‌లను వినియోగిస్తున్నారు. □

పిల్లలందరూ కంఠస్థం చేయాలని, మహాత్మా గాంధి కూడ ఆ గీతాలను ప్రశంసించారని, శ్రీ శివశంకర్ అన్నారు.

హర్యాణ గవర్నర్ శ్రీ ఎస్. ఎం. హెచ్. బర్నే ప్రసంగిస్తూ, 1910 లోను, 1929 లోను ఎక్బాల్ హైదరాబాద్‌కు రావడం ప్రస్తావించి, ఆయన హైదరాబాద్‌లో స్థిరపడుదా మనుకున్నాడని, కాని, ఆ కోరిక నెరవేర లేదని అన్నారు. ప్రజలు సుఖశాంతులలో నివసించే వ్యవస్థను ఎక్బాల్ కోరారని, ప్రస్తుత దేశ పరిస్థితిలో ఎక్బాల్ సందేశం చాల ప్రయోజన కరం, కాలాను గుణమని ఆయన అన్నారు. ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి మున్నగు ప్రముఖులు సభకు హాజరయ్యారు. సియాసత్ సంపాదకులు, ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ ఆబిద్ అలీఖాన్ స్వాగతం చెబుతూ, ఎక్బాల్ వంటి భారత పుత్రునికి తగిన స్మారకం నెలకొల్పాలని కోరారు.

### అల్ప సంఖ్యాకులకు విద్యామంత్రి హామీ:-

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ముద్దుకృష్ణమనాయుడు రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ ఏప్రిల్ 24 న ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రసంగిస్తూ అల్పసంఖ్యాకులకు ఉద్దేశించిన విద్యా కార్యక్రమాలను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధగా కృషి చేస్తుందని హామి యిచ్చారు. అల్పసంఖ్యాకుల హక్కులను, భాషా సంస్కృతులను రక్షించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక సంఖ్యాకుల భాష తెలుగు. కాని, ఉరుదూ, మరాఠీ, తమిళ, కన్నడ, గుజరాతీ భాషలు మాట్లాడే వారి సంఖ్యా తగినంత వుంది. రాష్ట్ర ప్రభుత్వం ఉరుదూను ప్రాంతీయ భాషగా గుర్తించి, అధికార పత్ర వ్యవహారాలలోను, విద్యాబోధలోను వాడడానికి అవకాశం కలిగించింది. తక్కిన భాషాల్ప సంఖ్యాకుల వారి పిల్లలకు శిక్షణ వారి మాతృభాషలోనే జరుగడానికి సౌకర్యాలు కలిగించాము. రాష్ట్రంలో 1420 ఉరుదూ పాఠశాలలున్నాయి. 17 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలోను 67 ప్రభుత్వ జూనియర్ కళాశాలలోను, 12 ఎయిడెడ్ డిగ్రీ ఓరియంటల్ కళాశాలలలోను, 11 జూనియర్ ఎయిడెడ్ కళాశాలలలోను ఉరుదూ విభాగాలున్నాయి. పెక్కు కళాశాలలలో ఉరుదూను రెండవభాషగా బోధిస్తున్నారు. ఉరుదూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఉరుదూ స్పెషల్ ఆఫీసరును నియమించాము – అని శ్రీనాయడు అన్నారు. మైనారిటీల కమిషన్ చెయిర్మన్ శ్రీ ఎం. ఎ. బేగ్ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో ఒక్క సంగతిని మనం గ్రహించాలి. మైనారిటీలకు భారత దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వున్నన్ని సౌకర్యాలు ప్రపంచంలో మరెక్కడాలేదు. ఇక్కడపుట్టిన మైనారిటీలకు రాష్ట్రభాషగాని, జాతీయ భాషగాని రానక్కరలేదు. వారి మత, సాంస్కృతిక స్వాతంత్ర్యం అపారం, అసాధారణం. అధిక సంఖ్యాకులకు కూడ అంత స్వాతంత్ర్యం లేదు. విదేశాలలో, ముఖ్యంగా మధ్య ఆసియా దేశాల్లో మైనారిటీల చావు కుక్కచావు. తిలకం ధరించి, ధోవతి కట్టుకుని బహిరంగంగా రారాదు. నారాయణ అంటే బూతు, బహిరంగంగా ఉత్సవాలు నిషిద్ధం. ఇక్కడ మన దేశంలో వున్న మత స్వేచ్ఛ అంతా ఇంతా కాదు. దానికి రాజకీయ పక్షాలు దోహదం. కనుక మైనారిటీలు నాడు నాటికి ప్రబలమై మెజారిటీల హక్కులను మింగేసినా ఆశ్చర్యంలేదు.

మధ్య ప్రాచ్య దేశాలకు డబ్బు కక్కుర్తితో పోయి, ఎలాగో ఉద్యోగపు గడువు ముగించుకొని వచ్చిన భారతీయులు చెప్పే మాటలు వింటే, అక్కడ మైనారిటీల పరిస్థితి ఎంత దారుణమో తెలుస్తుంది.

### ఉపశ్రుతి:-

మే 1 వ తేది రాత్రి బర్కత్‌పురాలో అభినందన సంస్థ విందులో వడ్డించే మహిళలు నేయి కుమ్మరిస్తున్నారు విస్తర్లలో. నా విస్తరిలో శ్రీమతి కె. ఉషారాణి నేయి వంచారు. ఇదేమిటి? ఇదేమిటి? ఇంత నెయ్యా? – అంటూ అదిరిపడ్డాను. వడ్డిస్తున్న శ్రీమతి కె. ఉషారాణి ఏమిటో అని గాభరా పడింది. పక్కన కూర్చున్న మిత్రులు శ్రీ పి. ఎస్. ఆర్. అంజనేయశాస్త్రి "పాపం! గురూగారు హోటల్‌లో భోంచేస్తూ నేయి అనే పదార్థాన్నే మరిచిపోయారు. అందుకే ఆశ్చర్యంతో మునిగిపోయారు. భయపడకండి. ప్రమాదమేమి లేదు" అని ఆమెను ఊరడించారు.

–తిరుమల రామచంద్ర

*Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna; Phones :- Business : 61247, 61248, Editorial: 75667*

# జయసుధ సమాధానాలు



## ఉత్తమ ప్రశ్న

**పి. రాము, గుంటూరు**

ఎంతో మంది నటీనటులు మనకున్నా మన వారికి అవకాశం యివ్వకుండా- పరభాషల వారిని ఎన్నుకుని చిత్రాలు ఎందుకు నిర్మిస్తున్నారు?

కళకు – భాషా బేధం.... కులం.... మతం లేవు. ప్రతిభ ఎక్కడుంటుందో.... ఎవరికి ఉంటుందో వారు పైకి రావడం తమ సమర్థతను ప్రదర్శించడం సహజం. ఇది నాటి నుంచి జరుగుతున్న సత్యం.

**జె రాజేశ్వరి, విజయవాడ**

మీరన్నా మీరు నటించిన చిత్రాలన్నా నాకెంతో యిష్టం మీరు నటించే పాత్ర స్వబావం గురించి ముందుగా అవగాహన చేసుకుంటారా? లేక దర్శకుని ఆదేశానుసారం చేస్తారా?

మీ అభిమానానికి కృతజ్ఞురాల్ని. కొన్ని పాత్రల్లో మాత్రమే - నిజ జీవితంలో అటువంటి మనుషులు వారి తత్వాలు గురించి తెల్సుకుని ఆ పాత్రలో నటించడం జరుగుతుంది ఒక్కోసారి దర్శకులు చెప్పే విధంగా చేస్తుంటాము

**టి కృష్ణమోహన్, కొయ్యలగూడెం**

స్త్రీని బానిసకన్నా నీచంగా చిత్రించిన మన పురాణాల్ని మళ్ళీ ఆ స్త్రీలే అమితంగా ప్రేమిస్తారెందుకని?

బానిసలా చిత్రించిన పురాణాలే స్త్రీని అమృతమూర్తిగానూ చిత్రించాయి అందుకే అంతగా అభిమానిస్తారు అందరూ పురాణాల్ని

**సి వి లక్ష్మి, నరశింగరావుపేట**

బారత దేశంలో నే అదిక చిత్రాల్ని నిర్మిస్తున్న తెలుగు చిత్ర పరిశ్రమ జాతియ స్థాయిలో గౌరవం పొందేటువంటి ఉత్తమ చిత్రాల్ని నిర్మించలేక పోవడానికి గల కారణం?

కారణం అంటూ ఏముంటుంది

మీ కోరిక యీ సంవత్సరం నెరవేర వచ్చేమో!

**దేశపతి గోపాలకృష్ణ, సిద్దిపేట**

ఈ నాటి చిత్రాల్లో రేప్‌సీన్లు ప్రదర్శిస్తూ చాలావరకు స్త్రీని అబలగా చిత్రిస్తున్నారు ఇలా కొనసాగుతూ వుండాల్సిందే నంటారా?

అబలగా చిత్రీకరిస్తున్న సినిమాల్లోనే స్త్రీ అబలకాదు, అవసరమైతే "ఆది పరాశక్తి"గా మారి దుష్టశిక్షణ చేస్తుంది అని కూడా చెబుతున్నారు కదా!

**గాదె లక్ష్మీ నరసమ్మ, బరంపురం**

మీ రంగుల ఫోటో కావాలని వుంది ఎలాంట ప్రశ్న రాస్తే ఉత్తమప్రశ్న అవుతుందో తెలియడం లేదు మీ దగ్గర్నించి పోటో పొందాలని వుంది ఐడియా చెప్పరూ ?

ఇంతవరకూ ఎవరూ అడగనటువంటి ఓ చక్కని ప్రశ్నను వ్రాసి ఉత్తమప్రశ్నగా నిరూపించుకుంటే కలర్ ఫోటో ను తేలిగ్గా పొందగల్గుతారు.

**యం. వి. ఆర్. చౌదరి, విశాఖపట్నం**

డైనమిక్ హీరో చిరంజీవిపై మీ అభిప్రాయం?

సదభిప్రాయమే!

**బొమ్మ గంగాధరరావు, వేగాయమ్మపేట**

అక్కా! నీవు దర్శకత్వం చేస్తానని అప్పట్లో చెప్పావు గదా.... మరి చేస్తావా?

నటించడం విరమించుకున్నాక దర్శకత్వం వహిస్తానని ఆనాడు చెప్పాను... ఈనాడూ చెబుతున్నాను.

**వై. ఉదయకుమార్, రాయదుర్గ్**

దాదాపు 10 సంవత్సరాలుగా తెలుగు చిత్రాల్లో నటిస్తూ కూడా తెలుగు బాషను మీరెందుకు చదవడం వ్రాయడం నేర్చుకోలేదు? ఎందుకని?

అయినా మీ అభిమాన నటిని అయ్యాను మీ ఆధరాభిమానాలే నన్ను ఓ చక్కని నటిని చేసాయి ఇక మీదట మీరు కోరిన విధంగా చేయటానికి ప్రయత్నం చేస్తా!

**ప్రసన్న లక్ష్మి, పెంటపాడు**

మహానటులు అక్కినేని, యన్ టి రామారావు గార్లపై మీ అబిప్రాయం?

ఇద్దరూ ఇద్దరే! మహానటులు!

నేటి తరానికి ఆదర్శనీయులు!!

**కె లలితారాణి, కాశీబుగ్గ**

మీకు నటనా జీవితం సంతృప్తి నిచ్చిందా?

ఎంతో తృప్తిని యిచ్చింది

**జి విజయకుమార్, వరంగల్**

నేడు వస్తున్న సినిమాలపై ఒక సీనియర్ నటిగా మీ అభిప్రాయం?

నేటి సినిమాలపై నాకు మంచి అభిప్రాయమే ఉంది. □

కూపన్

## ఆంధ్రసచిత్రవారపత్రిక

## జయసుధ సమాధానాలు

ప్రశ్న: ______________________

______________________

______________________

పంపినవారి పేరు:

పూర్తి చిరునామా:

# అభిమాన తారలపై అభిప్రాయం

"నటభూషణ" శోభన్‌బాబు గారంటే నాకు చెప్పలేనంత పిచ్చి అభిమానము. "జీవన తరంగాలు" చిత్రం చూసి అతనికి నేను అభిమానిగా మారాను. ఇప్పుడున్న కాలాన్ని బట్టి, మారుతున్న కాలాన్ని బట్టి శోభన్‌బాబు నటనలో




కూడా మార్పులు చెస్తూ ఇన్నేళ్ళుగా ఆంధ్రుల అందాల నటుడుగా ఇప్పటికి తెలుగు వారిచే ఆరాధింప బడుతున్నాడు. అందుకే శోభన్‌బాబు ఇప్పటివరకు 40 అవార్డులు గెలుచుకొని నటనకే భూషణం తెచ్చినాడు. మొన్నటి మనుషులు మారాలి, నిన్నటి మల్లెపూవు, నేటి దేవాలయం చిత్రాల ద్వారా ఉత్తమ నటునిగా అత్యుత్తమ అవార్డులు లభించాయి. శోభన్ సమర్పణలో శ్రీకృష్ణ భగవాన్ చిత్రం రావడం మాకెంతో ఆనందదాయకంగా వుంది. శోభన్ డైలాగ్సు చెప్పేటప్పుడు కొంచెం స్పీడు తగ్గించి మాట్లాడితే బాగుంటుంది.

–ఎం. కరుణాకర్‌రావ్, చంద్రగిరి

* * *

డేరింగ్, డాషింగ్, డైనమిక్ హీరో "చిరంజీవి" నా అభిమాన హీరో. ముఖ్యంగా చిరంజీవి ఫేమిలీ టైప్ పిక్చర్స్‌లో నటించేటప్పుడు కథాబలం, తన పాత్ర కున్న ప్రాముఖ్యత ఇవన్నీ చూసుకుని నటించాలి. లేకపోతే చిరంజీవి ఫేమిలీ టైప్ పిక్చర్స్‌కు పనికిరారని ఆయన మీద ముద్రపడే ప్రమాదముంది. ఈ విషయమై చిరంజీవి తన పాత్రల ఎన్నికలో జాగ్రత్త పడవలసి ఉంది. చిరంజీవికి బాల అభిమానులు ఎక్కువ. కాని ఇటీవల వస్తున్న చిరంజీవి చిత్రాలు బాలలు చూడదగ్గవిగా ఉండటం లేదు. ఈ విషయమై కూడా ఆయన జాగ్రత్త పడాల్సి ఉంది.





తన సొంత చిత్రాన్ని కేవలం బాల అభిమానుల కోసం నిర్మించదలచుకున్న చిరంజీవిగారి నిర్ణయం సంతోషకరం.

–పి. శ్యామ, పెందుర్తి, విశాఖపట్టణము

పెళ్ళి చూపులు చిత్రంలో చిలిపితనం కూడిన ఒక అమాయకపు పాత్రలో విజయశాంతి చూపిన అద్భుత నటనే నా అభిమానానికి కారణం.

"నేటి భారతం" చిత్రం ద్వారా విశిష్టస్థానాన్ని నేటి తరంలో విజయశాంతి ఆక్రమించిందనటంలో అతిశయోక్తి లేదు. ఏ రకపు పాత్ర నయినా అవలీలగా అర్థం చేసుకుని తగురీతిలో తన నటనా కౌశలాన్ని ప్రదర్శించి, 'కిలాడి కృష్ణ', 'దేవాలయం', 'చిరంజీవి'. 'అగ్నిపర్వతం', 'శ్రావణ సంధ్య' చిత్రం ద్వారా అశేష ఆంధ్ర ప్రజానీకాన్ని ఆకట్టుకుంది.

అభిమానిగా నే నివ్వగలిగే సలహా ఒక్కటే, అసభ్యపు సన్నివేశాలలో నటించడానికేకాదు, అటువంటి డైలాగులు చెప్పడానికి కూడా అయిష్టత




వ్యక్తపరిచి, 'వందేమాతరం', 'ప్రతిఘటన' లాటి సామాజిక స్పృహను కలగజేసే చిత్రంలోని అభ్యుదయ పాత్ర లెన్నుకుని, కుటుంబ సమేతంగా చూడగలిగే చిత్రంలో మాత్రమే నటించమని.

–సిద్దినేని వెంకటేశ్వరరావు, సంగంజాగర్లమూడి

* * *

నాట్య మయూరిగా వెలుగొందుతూ, విధివశాత్తూ కాలు పోగొట్టుకున్నా, ధైర్యాన్నీ, ఆత్మస్థైర్యాన్నీ కోల్పోక, పట్టుదలతో కృత్రిమ కాలు పెట్టుకుని




ఆ పాదంతో తెరపై కూడా నర్తించి తెలియని ఎందరికో జైపూర్ పాదం గురించి తెలియజేసిన ఆదర్శ నారి, మయూరి సుధ, నా అభిమాన తార. మయూరిలో సుధ నటించలేదు. తన పాత్రలో తానే జీవించింది. అన్ని అవయవాలు వుండి, లేనట్టు నటించటంగొప్ప విషయం కాదు. లేక పోయినా వున్నట్టు నటించటమే విచిత్రం. చిత్రం చూస్తున్నంత సేపు ఆమె పాదం పైనే దృష్టి నిలుస్తుంది. వికలాంగు లెందరికో మనో స్థైర్యాన్ని కలిగించినది మయూరి. అందుకే సుధ అంటే నాకెంతో అభిమానం, గౌరవం. ముందు ముందు నాట్య ప్రధానమైన చిత్రాలలో నే నటించాలి.

ఎమ్. బేబీ కళ్యాణి, బెండమూర్లంక

నా అభిమాన నటుడు "బొబ్బిలి బ్రహ్మన్న" అయిన కృష్ణంరాజు, "ఈ మధ్యవచ్చిన చిత్రాల్లో "బుల్లెట్," "ఉక్కుమనిషి" సరిగా నటించలేక పోవడం నాకు చాలా బాధగా ఉన్నది. ఆయన అశేష అభిమానులు మెచ్చుకొనే "బొబ్బిలి బ్రహ్మన్న"లాంటివి





చెయ్యాలని కోరుకుంటున్నాను. మా కృష్ణంరాజు డైరక్టరు చెయ్యాలని నా అభిలాష.

టి. బాబు, పాండురంగపేట, తెనాలి

* * *

సినీ తారలలో నా అభిమాన నటి సుమధుర హాసిని 'సుహాసిని'. పేరుకు తగ్గట్టు స్వచ్ఛమైన కల్మషము లేని చిరునవ్వులను ఎల్లప్పుడు చిందిస్తూ, చూపరులకు ఆనందాన్ని కలిగించే నటి సుహాసిని. మాతృ భాష తెలుగు కాకపోయినా, ఆంధ్రుల ఆడపడుచుగా లక్షలాది మంది అభిమానాన్ని పొంది 'స్వాతి'గా అందరి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకొన్న 'సహజ నటి' సుహాసిని. హిందీ చిత్రాల్లో నటించటానికి తనకు అవకాశం వచ్చినా వాటిని తిరస్కరించి తన ప్రత్యేకతను నిలబెట్టుకొన్న 'సూపర్ హీరోయిన్' సుహాసిని. మన దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషలలో నటిస్తున్న 'బహు భాషా నటి' సుహాసిని.

ఆమెకు ఇన్ని ప్లస్ పాయింట్లు ఉన్నప్పటికిని, ఒకటో రెండో మైనస్ పాయింట్లు ఉన్నాయి. ఈ మధ్య వస్తున్న చిత్రాల్లోని 'ఆమె' పాత్రలను చూస్తుంటే అభిమానులైన నాలాంటి వారికి ఎంతో బాధను కలిగిస్తుంది. ఈ చిత్రాల్లో ఆమె పాత్రలన్నీ మూస పోసిన 'టాలెంటెడ్' పాత్రలే. కేవలం 'టాలెంటెడ్' పాత్రలకే ప్రాధాన్యతను ఇవ్వకుండా ప్రేక్షకులు ఎక్కువగా ఆదరించేటువంటి 'గ్లామర్ ప్లస్ టాలెంటెడ్' పాత్రలను కూడా పోషించాలని,




తద్వారా తన 'సూపర్ హీరోయిన్' స్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలని, సుహాసిని అభిమానిగా నా కోరిక.

–పి. బాలాజీకుమార్ చౌదరి, ఎర్రముక్కపల్లి, కడప



"సిరివెన్నెల"లో సుహాసిని, బెనర్జీ

# సినిమా విశేషాలు

-జి.వి.జి.

## సిల్క్ స్మిత సమర్పణలో రెండు చిత్రాలు

డ్రీమ్ క్వీన్ సిల్క్ స్మిత సమర్పణలో రెండు చిత్రాలు తయారవుతున్నాయి

యస్సార్ ఎంటర్‌ప్రైజస్ "వీర విహారం" కౌబాయ్ చిత్రం బెంగుళూర్ దగ్గర రామ్‌నగర్ కొండల్లో, పాలెస్‌లో, శ్రావణదుర్గ అడవుల్లో పూర్తిగా ఔట్‌డోర్‌లో తయారైంది ఇందులో స్మితతో పాటు వినోద్, కోట శ్రీనివాసరావు, పద్మనాభం, పి ఎల్ నారాయణ, జయప్రకాష్ రెడ్డి, హేమసుందర్, బీమేశ్వరరావు, • రాజశేఖరరెడ్డి, సిహెచ్ కృష్ణమూర్తి, డాక్టర్ శివప్రసాద్, పూసల కిశోర్, పి ఆర్ వరలక్ష్మి, డిస్కో శాంతి, అనూరాధ, కాలియా పాల్గొన్నారు రామకృష్ణబాబు కథ, పూసల మాటలు, అప్పలాచార్య పాటలు, రాజ్-కోటి సంగీతం, కళాదర్ శిల్పం రాజు సాహసాలు, శివసుబ్రహ్మణ్యం నృత్యాలు, రామకృష్ణ ప్రొడక్షన్, గంగాదర్ సహకార దర్శకత్వం, చక్రపాణి కూర్పుతో ఎన్ వి సుబ్బరాజు, రాధాకృష్ణ నిర్మించిన ఈ చిత్రానికి గతంలో 30 మలయాళ చిత్రాలు డైరెక్ట్ చేసిన క్రాస్‌బెల్ట్ మణి స్క్రీన్‌ప్లే, చాయ దర్శకత్వ బాధ్యతలు వహించారు

యస్సార్ సినీ ఎంటర్‌ప్రైజస్ "బ్రహ్మ! నీ రాత తారుమారు వినోదాత్మక చిత్రం ఈనాటి దైనందిన జీవితానికి అడ్డు గోడలుగా ఉన్న వర్ణ బేదాలు, వర్గ బేదాలు ఎలా నిర్మూలింపబడాలో హాస్యప్రధానంగా రూపొందింపబడుతున్న చిత్రం స్మిత, చంద్రమోహన్, సత్యనారాయణ రాజేంద్రప్రసాద్ వేలు, వీరబద్రరావు, కోట శ్రీనివాసరావు, శుభలేఖ సుదాకర్, పూర్ణిమ, శ్రీలక్ష్మి వగైరా నటవర్గం పూసల కథ, మాటలు రాశారు జాలాది గీతాలు, రాజ్‌కోటి సంగీతం ఎన్ ఎస్ రాజు ఛాయ, తోట యాదు శిల్పం, ఉదయబాస్కర సహకార దర్శకత్వం, తార నృత్యాలు, వెంకటేశ్వరరావు ప్రొడక్షన్‌తో రాధాకృష్ణ నిర్మించే ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహించే త్రిపురనేని వరప్రసాద్ మహిళాలోకం మనుగడలో ముఖ్యమైన చైతన్యాన్ని తీసుకొచ్చే సరి కొత్త పాత్రలో స్మిత నటిస్తుంది జూన్‌లో షూటింగ్ ప్రారంభమై, ఆగస్ట్ 20కి పూర్తవుతుంది," అని తెలియజేశారు

## వెంకటేశ్, క్రాంతికుమార్ కాంబినేషన్‌లో యువచిత్ర కె. మురారి చిత్రం

నవంబర్ మొదటి వారం నుంచి షూటింగ్ అన్నారు కె మురారి ఈయన కొత్త చిత్రంలో వెంకటేశ్ సరసన బానుప్రియతో పాటు మరో నాయిక ఉంటుంది కె వి మహాదేవన్ స్వరకర్త క్రాంతి కుమార్ దర్శకుడు

## "పరాజిత"లో మారిన కొంప

గణపతి (వీరభద్రరావు) ఇంట్లో కొత్త సామానులు, కొత్త ఫర్నిచరు సర్దుతున్నారు హడావిడిగా. ఇంటి అవతారమే మారిపోయింది. గుడి నుంచి వచ్చిన ఆయన భార్య జానకి (యూన్సీ) తృళ్ళిపడి, "అయ్యో, నా మతి మండా! ఇది మా ఇల్లనుకొని రాబోతున్నాను," అంటూ వెను తిరిగి వెళ్ళబోయింది.

గణపతి "ఒసేవ్, మతిభ్రమ్మరాలా! ఇది నీ కొంపే, నేను నీ మొగుడ్నే, రా లోపలికి," అని అరిచాడు.

జానకి మళ్ళీ లోపలికొచ్చి, తేరిపార చూసింది. "అవునంటోయ్, మీరు మా వారే... మరి, మన పాత సామాన్లన్నీ ఏమైపోయాయండీ?"


"నీ బొంద... అవి అవతల పారేసి, ఈ కొత్తవి కొన్నాను, బాగున్నాయా?"

"చాలా బాగున్నాయండీ.. ఏవండోయ్, ఇంత ఖరీదైన వాటి ప్రక్కన మీరు నుంచుంటే, ఈ ఇంటి పనివాడిలా ఉన్నారండీ!"

"నోర్ముయ్! ఛో లోపలికి!"

ఆర్పేసిన దీపపు సిమ్మెలా అయిపోయింది జానకి ముఖం.

రసవత్తరమైన కథ, శ్రావ్యమైన సంగీతం, నేత్రపర్వమైన నృత్యాలతో అనిల్‌కుమార్, తిరుపతి రాయుడు నిర్మించిన లక్ష్మి పద్మావతి ఫిలిమ్స్ "పరాజిత" చిత్రానికి తాతినేని ప్రసాద్ దర్శకుడు.



అబ్బా! బ్రహ్మాండంగా వుందయ్యా నీ బాడీ! మా చిత్రంలో నిన్ను విలన్‌గా తీసుకుంటాను.

# సినిమా

## త్వరలో శోభన్‌బాబు "బంధం"

"తండ్రీ కొడుకులుగా శోభన్‌బాబు ద్విపాత్రాభినయం విశేషాకర్షణ," అన్నారు రాజాచంద్ర. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎ. వి. ఎం. కుమరన్, షణ్ముగం నిర్మించిన ఫై ఎ.వి.ఎం. వారి చిత్రంలో రాధ, నూతన్‌ప్రసాద్, శ్రీధర్, ప్రసాద్‌బాబు, సుదర్శన్, రమాప్రభ, కె. విజయ, అనూరాధ నటించారు. పూసల మాటలు, వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, డి. డి. ప్రసాద్ ఛాయ, నాగరాజారావు శిల్పం, తార నృత్యాలు, డి. రాజగోపాల్ కూర్పు నిర్వహించారు. మే విడుదల.

## "ఏజెంట్ విక్రమ్ 007"

"మన రాకెట్ తయారీ రహస్యాన్ని విదేశాలకు తెలియజేసే ఒక ముఠాను హీరో ఎలా ఎదుర్కొన్నాడో అనుక్షణం థ్రిల్ కలిగించే రీతిలో విదేశీ చిత్రాలకు ఏ మాత్రం తీసిపోనట్టు చిత్రీకరించబడింది. రాజస్థాన్ లోని జైపూర్ ప్రాంతాలలో ఔట్‌డోర్ షూటింగ్ ఎంతో గగుర్పాటు కలిగిస్తుంది. బ్లూ మాట్ టెక్నిక్, యానిమేషన్ టెక్నిక్‌తో కోటిన్నర రూపాయల వ్యయంతో తయారైన ఈ చిత్రం త్వరలో విడుదలవుతుంది", అన్నారు చిత్తూరు ఆనందనాయుడు. ఈయన సమర్పించే ఫై చిత్రంలో కమలహాసన్‌తో పాటు అంబిక, డింపుల్ కపాడియా, నవనటి లిజా, అంజాద్‌ఖాన్ ఆదిగా గలవారు నటించారు. రాజశేఖర్ దర్శకుడు.



మద్రాసు తెలుగు అకాడెమి నిర్వహించిన "ఉగాది వెలుగు" 86లో బహుమతి ప్రదాతలు (కుడినుంచి ఎడమకి) శ్రీయుతులు ఓబుల్ రెడ్డి, మంగళంపల్లి బాల మురళీకృష్ణ, బహుమతి గ్రహీతలు శ్రీయుతులు అల్లు రామలింగయ్య, కె. విశ్వనాథ్, శ్రీమతులు అంజలీదేవి, వాసిరెడ్డి సీతాదేవి, డా. పద్మా సుబ్రమణ్యం, శ్రీయుతులు కమలాకర కామేశ్వరరావు, చంద్రమోహన్, శ్రీమతి ఎస్. జానకిలను ఈ చిత్రంలో చూడవచ్చు.

## మదరాసు తెలుగు అకాడెమీ "ఉగాది వెలుగు"

అక్షయ ఉగాది సందర్భంగా "ఉగాది వెలుగు" కార్యక్రమం మదరాసులో ఏప్రిల్ 13న "మద్రాసు తెలుగు అకాడెమీ" ఆధ్వర్యంలో జరిగింది.

అకాడెమి ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎస్. జానకి జ్యోతిని వెలిగించారు. అకాడెమి అధ్యక్షులు శ్రీ మంగళంపల్లి బాల మురళీ కృష్ణ, నిర్వాహక అధ్యక్షులు శ్రీ ప్రతాప్. సి. రెడ్డి సభను ప్రారంభించారు. శ్రీ నరాల రామారెడ్డి అష్టావధానం చేసారు. శ్రీయుతులు ఆరుద్ర, ఆత్రేయ, బొమ్మకంటి, చినకృష్ణయ్య, కోట సత్య రంగయ్యశాస్త్రి, కె. వి. రమణమ్మ, డా. పప్పు వేణు, గోపాలరావు, పార్థసారధి పృచ్ఛకులుగా వ్యవహరించారు.

అకాడెమి అధ్యక్షులు శ్రీ మంగళంపల్లి బాల మురళీకృష్ణ అధ్యక్షోపన్యాసం చేసారు.

శ్రీ ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వివిధ కళాకారుల్ని సత్కరించడానికి ముందు కొచ్చిన విశిష్ట వ్యక్తులు శ్రీయుతులు పి. ఓబుల్‌రెడ్డి, ప్రతాప్. సి. రెడ్డిగార్లు అన్నారు. ఆర్థిక సహకారం అంద జేసిన అమృతాంజన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శివలెంక నాగేశ్వరరావు, ఇ.టి.సి. మద్రాసుశాఖ మేనేజరు శ్రీ బోస్, మహలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ అధినేత శ్రీ డి. ఎల్. ఎన్. రెడ్డి, ఉమ్మిడి జ్యూయలరీస్ అధినేత శ్రీ ఉమ్మిడి శ్రీ హరి గార్లకి అకాడెమి సర్వదా కృతజ్ఞతలు తెల్పుతుంది అన్నారు.

అకాడెమి ఛైర్మెన్ శ్రీ ఓబుల్‌రెడ్డి మెమెంటో బహూకరించగా, అధ్యక్షులు శ్రీ బాల మురళీకృష్ణ పట్టు శాలువతో సత్కరిస్తే, ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎస్. జానకి పుష్పమాలాలంకృతుల్ని చేసారు.

అవార్డులు స్వీకరించిన వారిలో – శ్రీయుతులు "ఆచార్య ఆత్రేయ", అల్లు రామలింగయ్య, శ్రీమతులు అనసూయాదేవి, జి. కె. పట్టమ్మాళ్, శ్రీ జి. కె. రెడ్డి, శ్రీమతి లీలావతి రాఘవయ్య, శ్రీ జి. ఎన్. భూషణ్, శ్రీ జె. వి. సోమయాజులు తరపున శ్రీ ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం, శ్రీ పరాశరన్ తరపున ఆయన కుమారుడు డా. కె. ఎస్. రామలింగం. శ్రీ సత్యనారాయణ, శ్రీ కె. విశ్వనాథ్, శ్రీయుతులు మాధవపెద్ది– పిఠాపురం, డా. మరుపూరి కోదండ రామిరెడ్డి, శ్రీమతి వాసిరెడ్డి సీతాదేవి. శ్రీ పి. సంగీతరావు, డా. పద్మా సుబ్రహ్మణ్యం, శ్రీ సదాశివశాస్త్రి, వాణీ జయరాం, శ్రీకాంత్ తరపున ఆయన సతీమణి ఉన్నారు.

శ్రీ కామిసెట్టి శ్రీనివాసులు వ్యాఖ్యానం చేస్తూండగా అవార్డ్ ప్రదాతల చేతుల మీదుగా శ్రీ "బి. ఎన్. రెడ్డి అవార్డు"ను శ్రీ కమలాకర కామేశ్వరరావుకు, డా. "గాలి బాలసుందరావు అవార్డు"ను శ్రీమతి నిర్మలకు, "డా. గరికపాటి రాజారావు అవార్డు"ను శ్రీ జవ్వాది రామారావుకు, "ద్వారం వెంకటస్వామి నాయుడు అవార్డు"ను శ్రీ జి. గోపాలకృష్ణకు అందచేశారు.

ఈ కార్యక్రమాల్లో భాగంగా "భారత్ కల్చరల్ ఇంటిగ్రేషన్ కమిటి" వారు సంగీత, సాహిత్యాల ద్వారా జాతీయ సమైక్యతకు విశేష కృషి సల్పుతున్న శ్రీయుతులు మంగళంపల్లి బాల మురళీకృష్ణకు, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యంకు అవార్డులు ఇచ్చారు.

కన్వీనర్ శ్రీ టి. వి. కె. శాస్త్రి కృతజ్ఞతలు తెలిపారు. కార్యదర్శి శ్రీ రావి కొండలరావు కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీ పార్థసారధి వందన సమర్పణ చేసారు.



## "భలే మొగుడు"

"విచిత్రమైన పరిస్థితుల్లో ఓ యువతికి ఓ యువకుడు మొగుడవడంతో వాళ్ళ జీవితాల్లో సంభవించిన వింత మలుపులకు అపురూపమైన రూపకల్పన. సెంటిమెంట్‌తో పాటు యాక్షన్ కూడా పుష్కలంగా ఉంటుంది," అన్నారు పద్మజ పిక్చర్స్ సి. హెచ్. నరసింహారావు. ఈయన నిర్మించే పై చిత్రంలో భాను చందర్, రజని, బ్రేక్ డాన్సర్ మోహన్‌కుమార్, కరాటే వీరులు శేఖర్, రాజ్‌కుమార్, దేవి పాత్రధారులు. సత్యానంద్ మాటలు, రాజ్‌కోటి సంగీతం, దివాకర్ ఛాయ, బండారు సూర్యకుమార్ శిల్పం, శివసుబ్రహ్మణ్యం నృత్యాలు, తరణిరావు సంయుక్త దర్శకత్వం, ఎన్. ఆర్.రాజా ప్రొడక్షన్, వెల్లస్వామి – బాలు కూర్పుతో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేసే ఎం. నందకుమార్ "మూడు షెడ్యూల్స్‌గా జూలైకి షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు.

## "శ్రీ తాతావతారం" త్వరలో

"ఆద్యంతం హాయిగా నవ్విస్తుంది," అన్నారు వేజెళ్ళ సత్యనారాయణ. గతంలో సమస్యాత్మక, ప్రబోధాత్మక చిత్రాలతో ప్రేక్షకులను ఆలోచింపజేసిన ఈయన ఇప్పుడు సాహిత్యా మూవీస్ వారి పై చిత్రం ద్వారా మరింత ఆహ్లాదపరుస్తారు. నరేష్, సాగరిక, కోట శ్రీనివాసరావు, వేలు, రావి కొండలరావు, రఘునాథ్, సుబ్బరాయశర్మ, నవనాథ్, చంద్రిక, అన్నపూర్ణతో పాటు జంట నగరాల్లోని కళాకారులు పాల్గొన్నారు. ఆదివిష్ణు కథ, మాటలు రాశారు. కోపల్లె శివరాం, ఓలేటి పార్వతీశం గీతాలను కన్నబాబు స్వరపరచారు. హరనాథ్ ఛాయ, లక్ష్మీనారాయణ- ఆంజనేయులు ప్రొడక్షన్, శశిధర్- ఎర్రయ్య సహకార దర్శకత్వం, మురళీరామయ్య- ఆర్. ఎన్. రాజు- ముత్యాలు కూర్పు : టి. వి. సుబ్బారావు నిర్వహణతో వెంకురెడ్డి, నవనాథ్ నిర్మాతలు □





వివిధ భంగిమల్లో అలరించే అందాలు!
'గాంధిటెక్స్' కాటన్ చీరెలే వరాలు!
ఆధునిక మహిళ అభిరుచికి అద్దం!
మా లేటెస్ట్ వెరైటీలు
999, 888, 777, 666, ఆర్గండి డోరియా
పల్లవి డోరియా
గాంధిటెక్స్ ©
కాటన్ శారీస్
గాంధి శారీస్ (ప్రై) లిమిటెడ్, బొంబాయి వారి తయారీ


# DIVYA BUILDERS

37, SBI Officers' Colony, Near Benz circle,
Ranganagar, VIJAYAWADA - 520 010
Phone . 76572

**A THIRTEEN APARTMENT COMPLEX**
MACHAVARAM, VIJAYAWADA




**A TYPICAL APARTMENT IN**

# APURUPA


TOPO-PLAN


---

A Twentytwo - 2 Bed Room Apartment complex
Bhavanipuram, Vijayawada
Covered Two wheeler parking is provided
Loans can be availed for the purchase of Flats,
cost Rs 85000, Rs 85000, Rs 80000

**A TYPICAL APARTMENT IN**

# AMRUTA




Architect
**G. VIVEKANANDA SWAMY**
G D Arch, A I I A; M C A; F I I R A
Vijayawada Phone 72165

Promoters
**N.T.R. GUPTA.**
**B. SIVARAMA KRISHNAIAH.**
**G. RAMACHANDRA RAO.**
**G. VIVEKANANDA SWAMY**

**AMULYA** NEAR GURUNANAK NAGAR
**AAKASH** AT MARUTI NAGAR
**ANAND** NEAR LAYOLA COLLEGE

Other Projects Of **DIVYA**

Business catalysers

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA
23-29, MAY, '86

